అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

గురువారం 16-11-2023

సంపుటి : 9 | సంచిక : 315 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు + టాబ్లాయిడ్ 12 పేజీలు | వెల : 6.50



ఫైనల్లో భారత్

- ఉత్కంఠ సెమీస్‌లో కివీస్‌పై గెలుపు
- 50వ సెంచరీతో సచిన్‌ను మించిన కోహ్లి
- శ్రేయస్ సెంచరీ.. షమి జోరు
- భారత్ 397/4, న్యూజిలాండ్ 327/10

వివరాలు ఆటలులో..



ప్రజాపక్షం ఎర్రజెండా



ఉద్యమాలే మా ఎజెండా

- దేశానికి మోడీ పీడ
- వదిలించుకొనేందుకు ప్రజలు సిద్ధం కావాలి
- బీజేపీకి గులాంగిరీ చేసే వారిని ఓడించాలి : సీపీఐ(ఎం) ప్రజారక్షణ భేరి బహిరంగసభలో వక్తలు
- బెజవాడలో ఎర్ర కవాతు
- వేలాది మందితో భారీ ర్యాలీ

అమరావతి: దేశానికి, రాష్ట్రానికి పట్టిన బీజేపీ, మోడీ పీడను వదిలించుకునేందుకు ప్రజలు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) పిలుపునిచ్చింది. ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా ద్రోహం చేసిన బీజేపీకి ఎవరు మద్దతిచ్చినా వారిని ఎన్నికల్లో ఓడించాలని ఉద్ఘోధించింది. ప్రజలెదుర్కొంటున్న సమస్యలపై ప్రజా ప్రణాళిక రూపొందించామని, దానిపై ప్రజల్లో చైతన్యం కలిగిస్తామని, అమలు కోసం కలిసొచ్చే అందరినీ కలుపుకొని బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని ప్రకటించింది. 'అసమానతలు లేని అభివృద్ధి కోసం' అన్న నినాదంతో 'ప్రజారక్షణ భేరి' పేరిట నెల రోజులుగా సీపీఐ(ఎం) ఏపీలోని అన్ని ప్రాంతాలనూ కలుపుతూ మూడు బస్సు జాతాలను విజయవంతంగా పూర్తి చేసింది. జాతాల ముగింపు అనంతరం విజయవాడలో బుధవారం ...9లో

తెలంగాణా ఎన్నికల ప్రచారానికి సీపీఐ(ఎం) జాతీయ నాయకులు

- 25 నుంచి 27 వరకు ఏచూరి, 24 నుంచి 26 వరకు మాణిక్ సర్కార్
- 25 నుంచి 28 వరకు బృందాకరత్
- 24న సుభాషిణీఅలీ, 20న విజయరాఘవన్, 19న రాఘవులు

వివరాలు 6లో..

అన్యాయం చేసిన వాళ్లకి అవకాశమిద్దామా..?

కాంగ్రెస్ వస్తే ధరణి బంగాళాఖాతంలోకి..

- రైతులు అరేబియా సముద్రంలోకే
- ప్రజలను డివైడ్ చేయడమే బీజేపీ పాలసీ
- దళారుల రాజ్యం కావాలో.. సంక్షేమ రాజ్యం రావాలో ఆలోచించండి
- పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అనూహ్యమైన అభివృద్ధి : ప్రజాఆశీర్వాద సభల్లో కాంగ్రెస్‌పై సీఎం కేసీఆర్ ఆగ్రహం



నవతెలంగాణ-బోధన్/కంఠేశ్వర్/లింగంపేట్/ మెదక్

'ఉన్న తెలంగాణను ఊడగొట్టిందే కాంగ్రెస్.. ఆ పార్టీ అనాలోచిత నిర్ణయం వల్లే 58 ఏండ్లు గోస పడ్డామని, తెలంగాణకు తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇద్దామా... ఇచ్చి మళ్లీ దళారుల రాజ్యం తీసుకొద్దామా.. అని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఎట్లుండే.. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎలా మారిందో ప్రజలే ఆలోచించాలని ...6లో

భారీగా నామినేషన్ల ఉపసంహరణ

- అత్యధికంగా గజ్వేల్‌లో 72 నామినేషన్లు వాపస్
- మేడ్చల్‌లో తప్పుకున్న 47 మంది అభ్యర్థులు
- హైదరాబాద్ జిల్లా బరిలో 332 మంది
- బుజ్జగింపుల్లో కాంగ్రెస్ సక్సెస్



వివరాలు 6లో..

రేపు రాహుల్‌గాంధీ పర్యటన

- ఒకే రోజు ఐదు నియోజక వర్గాల్లో ప్రచారం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ శుక్రవారం రాష్ట్రానికి రానున్నారు. రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌లు, పాదయాత్రలు చేయనున్నారు. ఒకే రోజు పినపాక, నర్సంపేట, వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, రాజేంద్రనగర్ ...6లో

బీజేపీకి రాములమ్మ గుడ్‌బై

- త్వరలో కాంగ్రెస్‌లో చేరిక !
- ఒక్కొక్కరుగా వీడుతున్న సీనియర్లు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఎన్నికల వేళ బీజేపీలో మరో బిగ్ వికెట్ పడింది. సినీతార విజయశాంతి ఆ పార్టీకి గుడ్‌బై చెప్పేసింది. త్వరలో ఆమె కాంగ్రెస్ పార్టీలో ...9లో



కాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- 36మంది బస్సు ప్రయాణికుల మృతి

జమ్మూ : జమ్ము కాశ్మీర్ చినాబ్ లోయలోని దొడా జిల్లాలో బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 36మంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. మరో 19మంది తీవ్రంగా గాయపడ్డారు. 300 అడుగుల లోతైన ...6లో

ప్రమాదంలో ప్రజాస్వామ్యం

రాష్ట్రంలో మార్పు కావాలి ..హస్తం రావాలి

- ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో కేసీఆర్ రూ.లక్ష కోట్లు దోచుకుండు
- ఆదివాసీ, లంబాడాలు కాంగ్రెస్‌కు రెండు కండ్లు : విజయభేరి సభల్లో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి/జనగామ

రాష్ట్రంలో పాలనలో మార్పులు రావాలంటే.. హస్తం గుర్తుకే ఓటు వేసి అధికారంలోకి తీసుకురావాలని, దొరల పాలన పోయి ఇందిరమ్మ రాజ్యం రావాల్సిన ఆవశ్యకత ఉందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఒక వైపు ఉంటే కాంగ్రెస్, సీపీఐ, కోదండరాం మరో వైపు ఉన్నాయని గుర్తుచేశారు. సీఎం కేసీఆర్ ప్రాజెక్టుల రీడిజైన్ పేరుతో రూ.లక్ష కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. బుధవారం నిర్మల్ జిల్లా బోథ్, నిర్మల్ నియోజకవర్గాల విజయభేరీ సభల్లో పాల్గొన్న రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ వైఖరిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అంతకుముందు బోథ్, నిర్మల్ కాంగ్రెస్ అభ్యర్థులు ఆడె గజేందర్, శ్రీహరిరావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, దాన్ని కాపాడుకోవడానికి జెండాలు.. ఎజెండాలు.. పక్కనపెట్టి ...11లో

అమ్ముడుపోయే వారికి ఓట్లు వేయొద్దు



భద్రాచలంలో సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్య


పోడు సాగుదారులు, రైతులకు కొండంత అండ ఎర్రజెండా : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

- వైరా మండలంలో భూక్యా వీరభద్రం ప్రచారం



నవతెలంగాణ-వైరా టౌన్/ఖమ్మం/మధిర/చర్ల

నాటి నుంచి నేటి వరకు పోడు సాగుదారులు, రైతులకు అండగా ఎర్రజెండా ఉన్నదని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. అవకాశవాద రాజకీయాలు చేస్తూ పార్టీలు మారే అభ్యర్థులను ఓడించి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించాలని కోరారు. బుధవారం వైరా మండల పరిధిలోని జింకలగూడెం, రెబ్బవరం, ఖానాపురం, గొల్లపూడి, పాలడుగు, వల్లాపురం, అష్టగుర్తి, గొల్లెనపాడు గ్రామాల్లో వైరా సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్య వీరభద్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ...11లో



చట్టాల ముసాయిదా ఓ తప్పుల తడక

- క్రిమినల్ బిల్లులపై ప్రతిపక్ష ఎంపీల అసమ్మతి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

మూడు కొత్త క్రిమినల్ బిల్లులను పరిశీలించేందుకు నియమించిన హెూం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి ఎనిమిది ...6లో

కమ్యూనిస్టు యోధుడు ఎన్.శంకరయ్య కన్నుమూత

నేడు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు



ఫైల్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కమ్యూనిస్టు యోధుడు, సీపీఐ(ఎం) సీనియర్ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు ఎన్.శంకరయ్య ఇకలేరు. సీపీఐ(ఎం) వ్యవస్థాపక నాయకుల్లో ఒకరైన ఆయన ...3లో

మారణహోమం వెనుక..!

గాజా, వెస్ట్‌బ్యాంక్‌లోని గ్యాస్, చమురు నిక్షేపాలపై కన్ను

- అందుకే కయ్యానికి కాలుదువ్విన ఇజ్రాయిల్



గాజా స్ట్రిప్ : గాజాలోనూ, వెస్ట్‌బ్యాంక్‌లోనూ అపారమైన గ్యాస్, చమురు నిక్షేపాలు ఉన్నాయి. వీటి పైన కన్నేసిన ఇజ్రాయిల్ ఆ ప్రాంతాలపై భీకర దాడులు జరుపుతోంది. తూర్పు మధ్యధరా ప్రాంతంలో... ముఖ్యంగా ఇజ్రాయిల్‌కు చెందిన జోర్డ్ బేసిన్ సమీపంలో 3.4 ట్రిలియన్(లక్ష కోట్లు) క్యూబిక్ మీటర్ల (టీసీఎం) గ్యాస్ ఉన్నదని 2010లోనే అమెరికా భూగర్భ విభాగం ఓ సర్వేలో తెలిపింది. పాలస్తీనా అథారిటీ అభ్యర్థన మేరకు బ్రిటీష్ గ్యాస్ కంపెనీ 2000వ సంవత్సరంలో అన్వేషణ జరిపింది. అక్కడ 20 బిలియన్ (వందకోట్లు) క్యూబిక్ మీటర్ల (బీసీఎం) గ్యాస్ నిల్వలు ఉన్నాయని గుర్తించింది. ఆ ప్రాంతంలో 45 బీసీఎంల గ్యాస్ నిల్వలు ఉన్నాయని అమెరికా



ఇంధన సమాచార విభాగం అంచనా వేసింది. గాజా తీరంలో సుమారు 30-45 బీసీఎంల గ్యాస్ నిల్వలు ఉన్నాయి.

ఇక చమురుకు సంబంధించి వాణిజ్యం, అభివృద్ధిపై ఐరాస సదస్సు చాలా విలువైన సమాచారాన్ని అందజేసింది. ఈ సదస్సు నివేదిక ప్రకారం ఆక్రమిత పాలస్తీనా ప్రాంతంలో 1,525 బిలియన్ బ్యారల్స్ చమురు నిల్వలు ...11లో



35 మందితో ఎన్సీఈఆర్టీ కమిటీ

- 6 నుంచి 12 తరగతులకు సిలబస్ రూపకల్పన

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

6-12 తరగతులకు సామాజిక శాస్త్రాల సిలబస్‌ను రూపకల్పన చేయడానికి 35 మంది సభ్యుల నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ...11లో

రికార్డ్ స్థాయికి వాణిజ్యలోటు

• అక్టోబర్‌లో 31.46 బిలియన్లకు చేరిక • ఎగిసిన దిగుమతులు



బిజినెస్

న్యూఢిల్లీ : భారత ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువగా ఉండటంతో వాణిజ్య లోటు రికార్డ్ స్థాయిలో ఎగిసిపడింది. ప్రస్తుత ఏడాది అక్టోబర్‌లో 65.03 బిలియన్ డాలర్ల వాణిజ్య దిగుమతులు చోటు చేసుకున్నాయి. ఇదే సమయంలో సరుకుల ఎగుమతులు 33.57 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయని కేంద్ర వాణిజ్య శాఖ గణంకాలు వెల్లడించాయి. దిగుమతులు అధికంగా ఉండటం, ఎగుమతులు తక్కువగా ఉండటంతో రికార్డ్ స్థాయిలో 31.46 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు చోటు చేసుకుంది. ఇది ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెంచడంతో పాటు అనేక ఉత్పత్తుల ధరలు పెరగడానికి ఆజ్యం పోసే ప్రమాదం ఉంది. గడిచిన నెలలో 20.50 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు చోటు చేసుకోవచ్చని రాయిటర్స్ పోల్‌లో నిపుణులు అంచనా వేయగా ..ఇది అమాంతం పెరగడం గమనార్హం. 2022 ఇదే అక్టోబర్‌లో 26.31 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు చోటు చేసుకుంది. అదే సమయంలో 57.91 బిలియన్ల దిగుమతులు, 31.60 బిలియన్ల ఎగుమతులు జరిగాయి. 2023 సెప్టెంబర్‌లో 34.47 బిలియన్ల ఎగుమతులు, 53.84 బిలియన్ల దిగుమతులు నమోదయ్యాయి. ముఖ్యంగా పశ్చిమ దేశాల అభివద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో ప్రపంచ వృద్ధి మందగించడం వల్ల భారత ఎగుమతులు ప్రభావితమయ్యాయి. ఈ దేశాలు కూడా ద్రవ్యోల్బణం కారణంగా వడ్డీ రేట్లను కఠినతరం చేయడాన్ని చూస్తున్నాయి. ఇది వ్యాపారం, వాణిజ్యంలో మందగమనానికి దారి తీస్తుంది.

"గడిచిన అక్టోబర్‌లో వార్షిక ప్రాతిపదికన బంగారం దిగుమతులు 95 శాతం పెరిగాయి, ఇది వాణిజ్య లోటును పెంచడానికి దారితీసింది. నవంబర్‌లో దీపావళి పండుగ కారణంగా అక్టోబర్‌లో బంగారం దిగుమతులు భారీగా పెరిగాయి. గత ఏడాది అక్టోబర్‌లో దీపావళి జరుపుకున్నాము. 2023లో బంగారం దిగుమతులు భారీగా పెరిగాయి." అని వాణిజ్య శాఖ కార్యదర్శి సునీల్ బర్త్వాల్ విలేకరులతో పేర్కొన్నారు.

"వాణిజ్య లోటు పెరగడంతో రూపాయిపై ఒత్తిడి పెరుగుతుంది. గత రెండేళ్లుగా తగ్గుతున్న మూలధన ప్రవాహాలు, అధిక వడ్డీ రేట్ల కారణంగా రూపాయి విలువ పుంజు కోవడానికి కూడా సమయం పట్టవచ్చు. వాణిజ్య లోటును పెంచుతూ ఉంటే, రుణాలు తీసుకునే నిబంధనలు కఠినంగా మారతాయి. దీంతో మన తయారీ రంగాలను మనం ఎలా నిర్వహిస్తాం. ప్రస్తుతం అధిక ఎగుమతులకు డిమాండ్‌ను కనుగొనలేని ఉత్పాదక రంగాల అసమర్థత ఆందోళనకరం. ఎగుమతులను మెరుగుపరచడానికి కొత్త మార్గాలను కనుగొనవలసి ఉంటుంది." అని జెఎన్‌యు ప్రొఫెసర్ బిశ్వజిత్ ధర్ పేర్కొన్నారు. ప్రపంచ దేశాల ఉత్పత్తు లతో పోటీ పడలేకపోవడం, గ్లోబల్ డిమాండ్ లోనూ స్తబ్దత నేపథ్యంలో భారత ఎగుమతులు తగ్గిపోతున్నాయని పరిశ్రమ నిపుణులు పేర్కొంటున్నారు.

ఓఎన్‌జిసి లక్ష కోట్ల పెట్టుబడులు

రెండు పెట్రో కెమికల్ ప్లాంట్ల ఏర్పాటు

న్యూఢిల్లీ : దిగ్గజ చమురు రంగ కంపెనీ ఓఎన్‌జిసి రెండు పెట్రో కెమికల్ ప్లాంట్లను నెలకొల్పనున్నట్లు పేర్కొంది. ఇవి ముడి చమురు నుంచి ప్రత్యక్షంగా అధిక విలువ కలిగిన రసాయనాల ఉత్పత్తులు తయారు కానున్నాయని ఆయిల్ అండ్ న్యాచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ) డైరెక్టర్ (ఫైనాన్స్) పొమిల జాస్పల్ తెలిపారు. ఈ ఆయిల్ టు కెమికల్ (ఓ2సీ) ప్లాంట్లలో పెట్రోల్, డీజిల్, జెట్ ఫ్యూయల్ ఉత్పత్తి కానుందన్నారు. అదే విధంగా డిటర్జెంట్లు, పాలిస్టర్, నైలాన్, అక్రిలిక్ తదితర ఉత్పత్తులకు కావాల్సిన రసాయనాలు ప్రాసెస్ కానున్నాయని ఆమె తెలిపారు. అయితే ఈ యూనిట్‌లను ఎక్కడ నెలకొల్పేది ఆమె వెల్లడించారు.

సహారా వ్యవస్థాపకుడు సుబ్రతా రాయ్ కన్నుమూత



న్యూఢిల్లీ : సహారా గ్రూపు అధినేత, వ్యవస్థాపకుడు సుబ్రతా రాయ్ (75) మంగళవారం రాత్రి మరణించారు. ముంబయిలోని ఓ ప్రయివేటు హాస్పిటల్‌లో తుదిశ్వాస విడిచారు. బీహార్‌లోని ఆరారియాలో 1948 జూన్ 10న జన్మించిన రాయ్.. గోరఖ్‌పూర్‌లోని ప్రభుత్వ టెక్నికల్ ఇన్స్టిట్యూట్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ చదివారు. 1976లో నష్టాల్లోని ఒక చిన్న చిట్‌ఫండ్ సంస్థను కొనుగోలు చేసి.. అనంతరం సహారా పరివార్‌గా మార్చి వ్యాపారంలోకి వచ్చారు. ఈ తర్వాత ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, మీడియా, ఆతిథ్య రంగాల్లోకి ప్రవేశించారు.కాగా.. 2011 సమయంలో రెండు సహారా రియల్ ఎస్టేట్ కంపెనీలు నిబంధనలకు విరుద్ధంగా ప్రజల వద్ద నుంచి వేల కోట్లు సమీకరించాయి. దీనిపై సెబీ విచారణ జరపడం.. కేసు సుప్రీంకోర్టుకు చేరడం.. రాయ్ జైలు కావడంతో సహారా ప్రతిష్ట చాలా వరకు మసకబారింది. మదుపర్ల నుంచి సమీకరించిన కోట్ల కొద్దీ నగదును రిఫండ్ చేయాల్సిందిగా సెబీ కోరగా ఆయన విస్మరించారు. ఈ కేసులో సుప్రీంకోర్టు తిహార్ జైలుకు పంపింది. ప్రస్తుతం పెరోల్‌పై బయట ఉన్నారు.

సెబీ వద్ద రూ.25వేల ఫండ్స్..

సుబ్రతా రాయ్ చనిపోయినప్పటికీ ఇన్వెస్టర్లకు ఇవ్వాల్సిన రూ. 25,000 కోట్ల నిధులు తమ వద్ద ఉన్నా యని కాపిటల్ మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబీ వెల్లడించింది. సహారా ఇండియా రియల్ ఎస్టేట్ కార్పొరేషన్, సహారా హౌసింగ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్లు 2011లో నిబంధనలకు విరుద్ధంగా 3 కోట్ల మంది ఇన్వెస్టర్ల నుంచి వేల కోట్లు సమీకరించింది. సుప్రీం ఆదేశాలతో 15 శాతం వడ్డీతో కలిపి దాదాపు రూ.24వేల కోట్ల మొత్తాన్ని మదుపర్లకు చెల్లించాల్సి ఉంది. 2023 మార్చి 31 నాటికి వివిధ జాతీయ బ్యాంకుల్లో దాదాపు రూ.25,163 కోట్ల డిపాజిట్లు ఉన్నాయని సెబీ పేర్కొంది. వీటి చెల్లింపుల కోసం కేంద్రం సెంట్రల్ రిజిస్టర్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసింది. గడిచిన ఆగస్ట్ నుంచి తొమ్మిది మాసాల్లో చెల్లింపులు చేయాలని నిర్దేశించుకుంది.

ఇవి ఛార్జింగ్‌లోకి సర్వోటెక్ పవర్



హైదరాబాద్ : సర్వోటెక్ పవర్ సిస్టమ్స్ కొత్తగా ఇవి ఛార్జింగ్ వ్యాపారంలోకి ప్రవేశించినట్లు ప్రకటించింది. తమ సబ్సీడరీ సంస్థ సర్వోటెక్ ఇవి ఇన్‌ఫ్రా విద్యుత్ వాహనాల చార్జ్ పాయింట్ ఆపరేటర్ (సీపీఓ) వ్యాపారాన్ని నిర్వహించనుందని వెల్లడించింది. వచ్చే కొన్నేళ్లలో దేశ వ్యాప్తంగా 5,000 చార్జింగ్ స్టేషన్లను నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొంది. సర్వోటెక్ పలు చమురు మార్కెటింగ్ కంపెనీలకు ఇవి ఛార్జర్స్‌ను అందిస్తుంది. వచ్చే కొన్నేళ్లలో ఇవి చార్జింగ్ స్టేషన్లకు డిమాండ్ పెరగనున్న నేపథ్యంలో సొంతగా ఈ వ్యాపారంలోకి దిగినట్లయ్యింది.

సంకీర్ణాలతో అభివృద్ధి కుంటుపడే అవకాశం

ముస్లింల జోలికెళ్లే గుండాలపై బుల్డోజర్లు దింపుతాం : జి కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

దేశంలో సంకీర్ణ ప్రభుత్వాలతో అభివృద్ధి కుంటుపడే అవకాశముంటుందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అన్నారు. పాతబస్తీలో కొందరు ముస్లింల స్థలాలను లాక్కుంటున్నారనీ, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద ముస్లింల జోలికెళ్లే గుండాలపై బుల్డోజర్లు దింపుతామని హెచ్చరించారు. బుధవారం హైదరాబాద్‌లోని హోటల్ కత్రియాలో మీడియాతో ఆయన మాట్లాడారు. తమ పార్టీ 111, జనసేన 8 స్థానాల్లో పోటీ చేస్తున్నదని తెలిపారు. తమ పార్టీ నుంచి రెబల్‌గా నామినేషన్లు వేసిన వారు దాదాపు ఉపసంహరించుకున్నారని చెప్పారు. కొందరు దొంగ కంపెనీల పేరిట సర్వేలు చేస్తున్నారనీ, ఇంట్లో కూర్చోని ప్రకటిస్తున్నారని విమర్శించారు. బీజేపీ నుంచి 36 మంది, జనసేన నుంచి ముగ్గురు బీసీ అభ్యర్థులున్నారని చెప్పారు. కాంగ్రెస్ 22, బీఆర్ఎస్ 23 సీట్లనే ఇచ్చాయని విమర్శించారు. రెండు జనరల్ స్థానాలను దళితులకిచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ మహిళలకు 8 సీట్లు మాత్రమే కేటాయిస్తే తాము 14 మందికి ఇచ్చామన్నారు.

రెండు సీట్లలోనూ బీజేపీ అభ్యర్థులు ఈటల, వెంకటరమణారెడ్డి చేతుల్లో ఓడిపో తాననే భయం కేసీఆర్‌కు పట్టుకున్నదని విమర్శించారు. అందుకే కామా రెడ్డి, గజ్వేల్‌లో స్వతంత్ర అభ్యర్థులను బీఆర్ఎస్ వారు బెదిరించి నామినేషన్ ఉపసంహరణ చేయిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరునెలలకో సీఎం మారుతారని విమర్శిస్తున్న కేసీఆర్... కేంద్రంలో సంకీర్ణమేర్పడితే మూడు నెలలకో ప్రధాని మారుతారనే సోయి లేదా? అని ప్రశ్నించారు. 17న అమిత్‌షా వస్తారనీ, 18న నాలుగు జిల్లాల సభల్లో పాల్గొన్న తర్వాత అసెంబ్లీల వారీగా బీసీ సంఘాలతో సదస్సు నిర్వహిస్తారని చెప్పారు. తాము అధికారంలోకొస్తే మతపర రిజర్వేషన్లను రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచుతామన్నారు. ఆరునెలల్లో ఖాళీలు భర్తీచేసి నియామక పత్రాలను అందజేస్తామన్నారు. తెలంగాణలో పవన్‌కళ్యాణ్ ప్రచారం చేస్తారన్నారు. ఎన్నికల తర్వాత టెక్స్ టైల్ పార్క్' సైన్స్ సిటీ, కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు.

ఇంగితం లేని రేవంత్ రెడ్డి కండ్లు తెరిచి చూడు

ప్రజల చెవిలో పువ్వులెందుకు పెడతావు? :దాసోజు శ్రవణ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంగితం లేని రేవంత్ రెడ్డి కండ్లు తెరిచి చూడాలనీ, ప్రజల చెవుల్లో పువ్వులు పెట్టే ప్రయత్నం మానుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు దాసోజు శ్రవణ్ సూచించారు. బుదవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 2014 నాటికి విద్యుదుత్పత్తి సామర్థ్యం 7,778 మెగావాట్లు కాగా, నేడు 18,453 మెగావాట్లకు సోలార్ పవర్ ఉత్పత్తి 74 మెగావాట్ల నుంచి 5,741 మెగావాట్లకు పెరిగిందని తెలిపారు.

అమరావతిలా ఇక్కడా 50 వేల ఎకరాలు ల్యాండ్ పూలింగ్ చేస్తామని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ దందా చేయాలని ప్రయత్ని స్తున్నారని విమర్శించారు. తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నంతగా కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో చేస్తున్నారా? అని ప్రశ్నించారు.

బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు గులాబీ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో మంత్రి హరీశ్ రావు సమక్షంలో బుధవారం వారు కారు పార్టీకి జై కొట్టారు. ఈ సందర్భంగా గులాబీ పార్టీ కండువాలు కప్పి మంత్రి హరీశ్ రావు వారిని పార్టీలోకి ఆహ్వానించారు.

దొందూ దొందే

ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ, కాంగ్రెస్‌పై ఆదివాసీల వ్యతిరేకత



- తమ సమస్యలను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆగ్రహం
- బలమైన ప్రత్యామ్నాయం కోసం ఎదురు చూపులు



రాయ్‌పూర్ : పదిహేను సంవత్సరాల బీజేపీ పాలనతో విసిగి వేసారిన ఛత్తీస్‌గఢ్ ప్రజలు 2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పట్టం కట్టారు. స్వచ్ఛంద సంస్థలు, ఇతర సంఘాలు సైతం కాంగ్రెస్‌కే మద్దతు తెలిపాయి. ఆ పార్టీకే ఓటేసేలా ఆదివాసీలకు నచ్చచెప్పాయి. కాంగ్రెస్ పార్టీ అయినా తమ కష్టాలను కడతేరుస్తుందన్న కొండంత ఆశతో ఆదివాసీలు దాని వైపు మొగ్గు చూపారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం స్థానిక సంస్థలను బలోపేతం చేస్తానని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. పౌర సమాజం మద్దతుతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ మంచి విజయాలు సాధించింది. నరేంద్ర మోడీ పాలనలో కాంగ్రెస్ ఘన విజయాలు సొంతం చేసుకున్నది ఈ రాష్ట్రంలోనే. ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్ ఉత్తర ప్రాంతంలో వనరుల లభ్యత అధికంగా ఉన్న సుర్‌గుజా డివిజన్‌లో కాంగ్రెస్‌కు ఎదురే లేకుండా పోయింది. ఐదు ఆదివాసీ జిల్లాలతో కూడిన ఆ డివిజన్‌లోని మొత్తం 14 స్థానాలనూ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఐదు సంవత్సరాలు గడిచిపో యాయి.

కానీ ఆదివాసీల జీవితాలలో ఇంకా వెలుగులు కన్పించడం లేదు. కాంగ్రెస్ పార్టీ తమకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అక్కడి ప్రజలు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఏ సమస్యల పైన బీజేపీతో పోరాడి కాంగ్రెస్‌ను గెలిపించామో ఇప్పుడూ అవే సమస్యలు కళ్లెదుట కన్పిస్తున్నాయని గిరిజనులు వాపోతున్నారు. ఈ నెల 17న ఈ ప్రాంతంలో పోలింగ్ జరుగుతుంది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మినహా మరో బలమైన ప్రత్యామ్నాయం లేకపో వడంతో ప్రజలు తలలు పట్టుకుంటున్నారు.

ఉనికి, ఉపాధి కోల్పోయి...

భూమి పైన, అడవుల పైన నియంత్రణను కోల్పోతున్నామన్నది ఆదివాసీల ఆందోళన. ఎందుకంటే వారిలో అనేక మంది వాటి పైనే ఆధారపడి జీవితాలు నెట్టుకొస్తున్నారు. ఆ ప్రాంతంలో బొగ్గు, బాక్సైట్ వనరులకు కొదువ లేకపోవడంతో పలు పరిశ్రమలకు వాటిపై కన్ను పడింది. అవి ఆ ప్రాంతంలో తమ సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడంతో ఆదివాసీలు ఉనికిని, ఉపాధిని కోల్పోయి ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నారు. బలరామ్‌పూర్‌లోని సమ్రి ప్రాంతంలో 1990 ప్రాంతంలో బాక్సైజ్ నిక్షేపాలను కనుగొన్నారు. అప్పటి నుండి అక్కడ మైనింగ్ కార్యకలాపాలు జోరుగా సాగుతున్నాయి. అక్కడి గ్రామాల్లో కనీస వసతులు కూడా లేవు. కుదక్ గ్రామంలో ఇప్పటికీ అనేక ఇళ్లకు విద్యుత్ సౌకర్యం లేదు.

అటూ ఇటూ ఊగిసలాట

ఖనిజాల తవ్వకాలకు వ్యతిరేకంగా గత దశాబ్ద కాలంగా ఆ ప్రాంతంలో అనేక నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. ప్రకృతి సంపదతో అలరారే హస్‌దియో అరండ్ అటవీ ప్రాంతంలో అదానీ గ్రూపు మైనింగ్ చేపట్టినప్పుడు బీజేపీ అధికారంలో ఉంది. మైనింగ్ కార్యకలాపాలకు వ్యతిరేకంగా ప్రజలు చేపట్టిన ఆందోళనకు అప్పట్లో ప్రతిపక్ష కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత అటవీ ప్రాంతంలో మరిన్ని మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు పచ్చజెండా ఊపింది.

ప్రజల నుండి పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చింది. అడవుల్లో కేటా యించిన బొగ్గు గనులను రద్దు చేయాలని కేంద్రాన్ని కోరింది. హస్‌దియో అరండ్ ప్రాంతంలో తాజా మైనింగ్ కార్యకలాపాలకు తాను వ్యతిరేకమని సుప్రీంకోర్టుకు తెలిపింది.

అయితే ఇదంతా కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనమని ప్రజలు మండిపడుతున్నారు. ఇటు ప్రజలను, అటు మైనింగ్ సంస్థలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రభుత్వం నాటకాలు ఆడుతోందని విమర్శించారు.



బుద్ధి చెబుతాం

తవ్వకాల కారణంగా భూమి కంపిస్తోందని గిరిజనులు ఫిర్యాదు చేస్తున్నారు. పేలుళ్లు జరుగుతుంటే ప్రాణాలు పోతాయేమోనన్న భయం వెంటాడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో కూడా కార్పొరేట్ శక్తులకు కాంగ్రెస్ ప్రభుత్వం కొమ్ము కాస్తోంది. సీతాపూర్ నియోజకవర్గంలోని భటౌలీలో ప్రతిపాదిత అల్యూమినియం రిఫైనరీకి వ్యతిరేకంగా 2020 నుండి మహిళలు ఆందోళన సాగిస్తూనే ఉన్నారు. 'మా నీరు, భూమి, అడవుల్ని కాపాడతామని హామీ ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కానీ ఇప్పుడు వాటిని బడా పరిశ్రమలకు ధారాదత్తం చేయాలని అనుకుంటోంది' అని వారు ఆరోపించారు. ఇది పేదల ప్రభుత్వమని చెబుతుంటారని, కానీ దానికి భిన్నంగా పనిచేస్తుంటారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో వారికి బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

చట్టాలను నీరుకారుస్తూ...

పంచాయతీలను షెడ్యూల్డ్ ప్రాంతాల చట్టం పరిధిలోకి తెచ్చేందుకు ఉద్దేశించిన బిల్లుకు 1996లోనే పార్లమెంట్ ఆమోదం తెలిపినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం దాని అమలుపై తగిన దృష్టి సారించడం లేదు. ఆదివాసీ గ్రామ కౌనిల్స్‌కు విశేషాధికారాలు కట్టబెడతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, చివరికి వాటికి సంప్రదింపులకు సంబంధించిన అధికారాలు మాత్రమే కల్పించింది. గిరిజన హక్కుల పరిరక్షణకు ఉద్దేశించిన చట్టాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నీరుకారుస్తోంది.

ఆదివాసీలను కేంద్రంగా చేసుకొని అనేక పార్టీలు ఈ ఎన్నికల్లో అభ్యర్థులను నిలిపినప్పటికీ వారి ప్రభావం అంతంత మాత్రమేనని చెప్పాలి. అసలు అభ్యర్థులు ఎవరో కూడా ఓటర్లకు తెలియడం లేదు. ఏదేమైనా కాంగ్రెస్, బీజేపీలకు ప్రత్యామ్నాయంగా బలమైన పార్టీ ఆవిర్భవించాల్సిన అవసరం ఉన్నదని మాత్రం అందరూ అంగీకరిస్తున్నారు.

కాంగ్రెస్ సీఎం అయినా హిందూత్వ వాదే

- బఘేల్ హయాంలో క్రైస్తవులపై పెరిగిన వేధింపులు



రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్ కాంగ్రెస్ నేతే అయినప్పటికీ బీజేపీ తరహాలోనే హిందూత్వ వాదాన్ని, మతతత్వ పోకడల్ని తలకెక్కించుకున్నారు. బ్రాహ్మణులకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణపై కన్న తండ్రి నందకుమార్ బఘేల్‌ను 2021 సెప్టెంబర్‌లో జైలుకు పంపారు. తద్వారా తాను నిష్పాక్షిక పాలకుడినని చెప్పుకునే ప్రయత్నం చేశారు. అయితే ఆయనపై హిందూత్వ భావాలున్న పాలకుడన్న ముద్ర పడింది. 2018లో ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత క్రైస్తవులపై వేధింపులు పెరిగాయి. వారికి వ్యతిరేకంగా ఐదు వందలకు పైగా ఘటనలు చోటుచేసుకున్నాయి. అంటే ఏడాదికి వందకు పైగా కేసులన్న మాట. ఆదివాసీల ప్రాబల్యం అధికంగా ఉన్న దక్షిణ జిల్లాల్లో ఎక్కువ సంఘటనలు జరిగాయి. ముఖ్యంగా క్రైస్తవ మతం పుచ్చుకున్న ఆదివాసీలపై వేధింపులు మితిమీరాయి. వారిని దాదాపు బహిష్కరించినంత పని చేశారు. వారి ఆస్తులు దోపిడీకి గురయ్యాయి. 2021లో రాష్ట్రంలోని క్రైస్తవులపై లెక్కలేనన్ని దాడులు జరిగాయి. క్రైస్తవ మతమార్పిడులను అడ్డుకుంటానని బఘేల్ కూడా బహిరంగంగానే ప్రకటించారు. ఈ ఏడాది ఇప్పటికే క్రైస్తవులకు వ్యతిరేకంగా 141 ఘటనలు జరిగాయి. ఈ దాడుల్లో కొందరు క్రైస్తవులు ప్రాణాలు కోల్పోయారు కూడా. క్రైస్తవ మతం తీసుకున్న వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఘర్ వాపసీ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా క్రైస్తవులను ఆయుధాలతో వెంటాడి తరిమికొట్టారు. దీంతో వేలాది మంది క్రైస్తవులకు నిలువ నీడ లేకుండా పోయింది.

'బీజేపీ పాలనలో మేము కనీసం కేసులు పెట్టగలిగాం. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. మా పైనే తిరిగి కేసులు బనాయిస్తున్నారు. పోలీసులు, అధికారులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారు. బలవంతంగా మత మార్పిడులు చేస్తున్నామంటూ తప్పుడు కేసులు పెడుతున్నారు' అని వారు వాపోయారు.

రేపు రెండు రాష్ట్రాల్లో పోలింగ్

- ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లో ముగిసిన ప్రచారం

భోపాల్, రాయ్‌పూర్ : ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోరు రెండో దశకు చేరుకుంది. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌ల్లో శుక్రవారం పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఈ రెండో రాష్ట్రాల్లో బుధవారం సాయంత్రంతో ఎన్నికల ప్రచారం గడువు ముగిసింది. చివరి రోజున అన్ని పార్టీలు ముమ్మరంగా ప్రచారం చేశాయి. 230 అసెంబ్లీ స్థానాలున్న మధ్యప్రదేశ్‌లో 17న ఒకేరోజులో పోలింగ్ జరగనుంది. ఛత్తీస్‌గఢ్‌లో 70 అసెంబ్లీ స్థానాల్లో శుక్రవారం ఓటింగ్ జరగనుంది. తొలి దశ ఇప్పటికే పూర్తయింది. శుక్రవారం పోలింగ్ జరిగే రెండు రాష్ట్రాల్లోనూ బీజేపీ, కాంగ్రెస్ మధ్యే ప్రధానంగా పోటీ ఉంది.

కమ్యూనిస్టు యోధుడు ఎన్.శంకరయ్య కన్నుమూత

(మొదటిపేజీ తరువాయి)

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. 102 ఏండ్ల శంకరయ్య జ్వరం, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతూ మూడు రోజుల క్రితం చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో బుధవారం ఉదయం 9:30 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. గురువారం ఉదయం 10 గంటలకు ప్రభుత్వ లాంఛనాలతో చెన్నైలోని బసంత్ నగర్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఆయన మరణానికి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా తదితరులు సంతాపం తెలిపారు.

ప్రజలు, కమ్యూనిస్టు కార్యకర్తలు, శ్రేయోభిలాషులు నివాళులర్పించేందుకు వీలుగా ఆయన భౌతికకాయాన్ని చెన్నైలోని క్రోంపేట్ న్యూకాలనీలోని శంకరయ్య నివాసం వద్ద, సీపీఐ(ఎం) తమిళనాడు రాష్ట్ర కమిటీ కార్యాలయం, టి.నగర్‌లోని పి.రామమూర్తి స్మారక చిహ్నం వద్ద ఉంచారు. రాజకీయ, సామాజిక, సాంస్కృతిక రంగ ప్రముఖులు వచ్చి నివాళులర్పించారు. సీపీఐ(ఎం) తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి కె.బాలకృష్ణన్, సీనియర్ నాయకుడు టికె రంగరాజన్, కేంద్ర కమిటీ సభ్యులు ఎ.కె.పద్మనాభన్, పి.షణ్ముఖం, యు.వాసుకి తదితరులు ప్రియతమ నేతకు నివాళులర్పించారు.

తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, మంత్రులు దురై మురుగన్, కె పొన్ముడి, ఉదయనిధి స్టాలిన్, డీఎంకే ఎంపీలు టిఆర్ బాలు, ఎ.రాజా, సీపీఐ సీనియర్ నాయకుడు ఆర్ నల్లకణ్ణు, ఎండిఎంకె నేత వైగో, వీసీకే ఎంపీ తిరుమవలవలన్, సీనియర్ జర్నలిస్టు ఎన్.రామ్, వివిధ పార్టీల నాయకులు, పలువురు ప్రముఖులు శంకరయ్యకు నివాళులర్పించారు.

ఆయన జీవితం సోషలిజం కోసం అంకితం: సీతారాం ఏచూరి

"ఎన్ శంకరయ్యకు లాల్ సలాం. ఎన్ శంకరయ్య, భారత కమ్యూనిస్టు ఉద్యమ స్థాపకుల్లో ఒకరు. మార్క్సిస్ట్-లెనినిస్ట్‌గా, ఆయన తన జీవితాన్ని దేశ సోషలిస్ట్ పరివర్తనకు అంకితం చేశాడు. ఆయన కుటుంబ సభ్యులకు, సహచరులకు ప్రగాఢ సానుభూతి" అని సీతారాం ఏచూరి పేర్కొన్నారు.

కమ్యూనిస్టు ఉద్యమం మార్గదర్శిని కోల్పోయింది: డి.రాజా

"ఎన్ శంకరయ్య మరణంతో కమ్యూనిస్టు ఉద్యమం సమర్థుడైన మార్గదర్శిని కోల్పోయింది" అని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి రాజా అన్నారు.

శంకరయ్య జీవితం

శంకరయ్య 1922లో జులై 15న ట్యూటికోరిన్‌లోని కోవిల్‌పట్టిలో జన్మించారు. ఆయన భార్య నవమణి. శంకరయ్యకు ఇద్దరు కుమారులు చంద్రశేఖర్, నరసింహన్ (సీపీఐ(ఎం) దక్షిణ చెన్నై జిల్లా కమిటీ సభ్యుడు), కుమార్తె చిత్ర ఉన్నారు. శంకరయ్య జూలై 2021లో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు.

మెట్రిక్యులేషన్ తరువాత శంకరయ్య 1937లో మదురైలోని అమెరికన్ కాలేజీలో చరిత్రను అభ్యసించారు. మద్రాసు స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులలో ఒకరు. మదురై స్టూడెంట్స్ యూనియన్ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సమయంలో ఆయన దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడం ప్రారంభించారు. మదురైలోని అమెరికన్ కాలేజీలో హిస్టరీ స్టూడెంట్‌గా ఉన్న శంకరయ్య తన చివరి పరీక్షలకు ముందు 1941లో మొదటిసారి అరెస్టయ్యారు. దీంతో ఆయన డిగ్రీ పొందలేకపోయారు. 1947 ఆగస్టులో దేశానికి స్వాతంత్ర్యం లభించే ముందు రోజు విడుదలైన అనేక మంది కమ్యూనిస్టులలో శంకరయ్య ఒకరు. మొదటి సార్వత్రిక ఎన్నికలలో కమ్యూనిస్ట్ అభ్యర్థుల కోసం ప్రచారం చేశారు. శంకరయ్య రాజకీయ జీవితం ఏడు దశాబ్దాల పాటు కొనసాగింది. దాదాపు ఎనిమిదేండ్ల జైలు పాటు శిక్ష అనుభవించారు. ఆయన బ్రిటిష్ పాలనలో ఎకె గోపాలన్, కామరాజ్ వంటి సీనియర్ నాయకులతో పాటు అనేక సార్లు జైలు శిక్ష అనుభవించారు. కయ్యూరు సహచరులను ఉరితీసే సమయంలో శంకరయ్య కూడా కన్నూరు జైలులో ఖైదీగా ఉన్నారు. 2018 ఏప్రిల్‌లో సీపీఐ(ఎం) హైదరాబాద్ పార్టీ అఖిల భారత మహాసభ ఎర్ర జెండాను పట్టుకుని పోరాట, రాజకీయ జీవితాన్ని నడిపించిన విఎస్ అచ్యుతానంద్, శంకరయ్యలను ఘనంగా సన్మానించింది.

1964 ఏప్రిల్ 11న జరిగిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా నేషనల్ కౌన్సిల్ సమావేశంలో పార్టీ ఛైర్మన్ ఎస్ఎ డాంగే, ఆయన అనుచరుల తీరును నిరసిస్తూ, "ఐక్యతకు వ్యతిరేక, కమ్యూనిస్ట్ వ్యతిరేక విధానాలు" అనుసరిస్తున్నారని పేర్కొంటూ వాకౌట్ చేసిన 32 మంది జాతీయ కౌన్సిల్ సభ్యులలో శంకరయ్య ఒకరు.

తరువాత ఆయన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) వ్యవస్థాపక సభ్యులలో ఒకరు . సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడుగా, ఎఐకెఎస్ నాయకత్వ బాధ్యతలు నిర్వహించారు.

1995 నుంచి 2002 వరకు సీపీఐ(ఎం) తమిళనాడు రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు.







(ఫైల్)



మూడు సార్లు ఎమ్మెల్యే

శంకరయ్య 1967లో మదురై పశ్చిమ నియోజకవర్గం నుండి, 1977, 1980ల్లో మధురై తూర్పు నియోజకవర్గం నుంచి తమిళనాడు శాసనసభకు ఎన్నికయ్యారు. ఆయన 1977, 1980లో అసెంబ్లీలో సీపీఐ(ఎం) పక్ష నాయకుడిగా ఉన్నారు.

నిబద్ధత కలిగిన మార్క్సిస్ట్

కామ్రేడ్ శంకరయ్య మృతికి పొలిట్‌బ్యూరో సంతాపం

న్యూఢిల్లీ : ప్రముఖ సీపీఐ(ఎం) నేత, పాత తరానికి చెందిన కమ్యూనిస్టు నేతల్లో ఒకరైన కామ్రేడ్ ఎన్.శంకరయ్య మృతి పట్ల పార్టీ పొలిట్‌బ్యూరో తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసింది. కమ్యూనిస్టు రాజకీయాలను, విధానాలను ప్రజలకు సమర్థవంతంగా వివరించే మంచి వాగ్ధాటి గల వక్త శంకరయ్య అని పొలిట్‌బ్యూరో పేర్కొంది. అంకిత భావం, నిబద్ధత కలిగిన మార్క్సిస్ట్ అని వ్యాఖ్యానించింది.

పార్టీకి పూర్తిగా అంకితమైన ఆయన ప్రజా జీవనంలో సమగ్రత, నిరాడంబరతలకు సంబంధించి ఉన్నత ప్రమాణాలను నెలకొల్పారని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఆయన మృతితో కమ్యూనిస్టు ఉద్యమం అద్భుతమైన చరిత్ర కలిగిన నేతను కోల్పోయిందని పేర్కొంది.

ఆయన లేకపోయినా ఆయన వారసత్వం నిలిచివుంటుందని వ్యాఖ్యానించింది. శంకరయ్యకు ఘనంగా నివాళి అర్పించిన పొలిట్‌బ్యూరో వారిద్దరి కుమారులకు, ఇతర కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియచేసింది.

మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు: ఎంకె స్టాలిన్

"కామ్రేడ్ శంకరయ్య చాలా చిన్న వయస్సులో ప్రజా జీవితంలో దిగి, 102 సంవత్సరాల వయసు వరకు భారతదేశం, కార్మిక వర్గం, తమిళుల భూమి కోసం జీవించారు. ఆయన త్యాగం తమిళనాడు చరిత్రలో నిలిచిపోతుంది. "తన జీవితాన్ని ప్రజా సేవలోనే గడిపారు. మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడిన, స్వాతంత్ర్య సమరయోధుడు. శంకరయ్యకు నివాళి. తమిళనాడుకు ఆయన చేసిన కృషికి గుర్తింపుగా రాష్ట్ర గౌరవాలతో ఆయనకు వీడ్కోలు పలుకుతాం" అని ఎంకె స్టాలిన్ తెలిపారు.

కార్మిక-కర్షక ఉద్యమానికి తీరని లోటు: పినరయి విజయన్

"ఎన్. శంకరయ్య మరణం దేశంలోని కార్మిక-కర్షక ఉద్యమానికి తీరని లోటు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సీపీఐ(ఎం) వ్యవస్థాపక నాయకులలో ఒకరిగా, రైతాంగ ఉద్యమ నాయకుడిగా ఆయన వారసత్వం మనందరికీ సోషలిస్టు సమాజాన్ని సాకారం చేసేందుకు పోరాటాల నిర్మాణంలో దృఢంగా నిలబడేలా స్ఫూర్తినిస్తుంది. వీడ్కోల్ లాల్ సలామ్, కామ్రేడ్" అని పినరయి విజయన్ తెలిపారు.



కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఇప్పుడు జరుగుతున్నదేమిటి..? రాష్ట్రాధినేతలు చెబుతున్నట్టు ఈ రాష్ట్రం నిజంగానే బంగారు తెలంగాణ అయ్యిందా..? అంటే కాలేదనే సమాధానమే వస్తుంది. ఎందుకంటే ఇక్కడ లెక్కకు మిక్కిలిగా సమస్యలు పేరుకు పోయాయి. అనేక తరగతుల ప్రజానీకం తమ డిమాండ్ల సాధనకు రోడ్డెక్కుతూనే ఉన్నారు. కాకపోతే సంక్షేమ, అభివృద్ధి జపాల ముందు.. ప్రసార, ప్రచార మాధ్యమాల ప్రాధాన్యతల ముందు అవి బయటకు రాకుండా ఎక్కడో మూలన పడిపోతున్నాయి.

ప్రజలు ఓడిపోకూడదు...

సంపాదకీయం

'ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే ఎన్నుకునే ప్రభుత్వాన్నే ప్రజాస్వామ్య ప్రభుత్వం అంటారు..' ఇదీ డెమోక్రసీకి అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహాం లింకన్ ఇచ్చిన నిర్వచనం. కానీ ఇప్పుడు మన రాష్ట్ర ఎన్నికల ప్రహసనంలో ప్రజాస్వామ్యపు అర్థం పూర్తిగా మారి పోయింది. 'నాయకుల చేత నాయకుల కోసం నాయకులే నిర్ణయించేది...' అన్నట్టుగా దాని నిర్వచనాన్ని మన నేతలు మార్చేశారు. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలను పరిశీలిస్తే ఇదే విషయం బోధపడుతున్నది. నేనే సీఎం అవుతానంటూ జానా, కోమటిరెడ్డి బ్రదర్స్, జగ్గారెడ్డి జబ్బలు చరుచుకోవటంలోనూ, బీసీనే సీఎం చేస్తామంటూ బీజేపీ ఊదరగొట్టటంలోనూ, కేసీఆరే మరోసారి సీఎం అవుతారంటూ బీఆర్ఎస్ బృందాలు... జపం చేయటంలోనూ ఎవరి ప్రయోజనాలు దాగున్నాయి..?


ఇక్కడ మనకు మనం ఒక ప్రశ్న వేసుకోవాలి. నిజానికి ఎన్నికలు, ఓట్లు, చట్టసభలనేవి ఎవరి కోసం..? ఎవరి ప్రయోజనాలకోసం..? అంటే ఒకరిద్దరు వ్యక్తుల కోసమో లేక ఒకట్రెండు పార్టీల ప్రయో జనాల కోసమో కాదు అనే సమాధానం కచ్చితంగా వచ్చి తీరుతుంది. విశాల ప్రజా ప్రయోజనాల కోసం అవన్నీ ఉన్నదనే విషయాన్ని ఎవరూ కాదనే సాహసం చేయలేరు. కానీ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఇప్పుడు జరుగుతున్నదేమిటి..? రాష్ట్రాధినేతలు చెబుతున్నట్టు ఈ రాష్ట్రం నిజంగానే బంగారు తెలంగాణ అయ్యిందా..? అంటే కాలేదనే సమాధానమే వస్తుంది. ఎందుకంటే ఇక్కడ లెక్కకు మిక్కిలిగా సమస్యలు పేరుకు పోయాయి. అనేక తరగతుల ప్రజానీకం తమ డిమాండ్ల సాధనకు రోడ్డెక్కుతూనే ఉన్నారు. కాకపోతే సంక్షేమ, అభివృద్ధి జపాల ముందు.. ప్రసార, ప్రచార మాధ్యమాల ప్రాధాన్యతల ముందు అవి బయటకు రాకుండా ఎక్కడో మూలన పడిపోతున్నాయి.

గులాబీ పార్టీ పదేండ్ల పాలనలో అనేక సమస్యలు తిష్ట వేసుక్కూర్చున్నాయి. రైతు బంధు, రైతు బీమా ద్వారా వ్యవసాయాన్ని బాగు చేశామని చెబుతున్న సర్కారు... ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టునే పదే పదే చూపుతోంది. కానీ ఇప్పుడు మేడిగడ్డ బ్యారేజీకి ఏర్పడ్డ పగుళ్ల వల్ల దాంతో పాటు అన్నారం బ్యారేజీని సైతం పూర్తిగా తీసేసి పునర్ నిర్మించాలంటూ కేంద్ర బృందం తేల్చింది. ఇది సర్కారుకు తలకు మించిన భారం కానుంది. మరోవైపు ఆ ప్రాజెక్టు గురించి ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్న ప్రభుత్వం... ఇప్పటివరకూ దాని కింద ఒక్క ఎక రాకూ నీరివ్వకపోవటం గమనార్హం. అసలు సంబంధిత కాల్వలే నిర్మిం చకపోవటం విస్మయకర అంశం. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి నేటి వరకూ ప్రతీయేటా ప్రకృతి విపత్తులు సంభవించి వేల కోట్ల మేర పంటలు నష్టపోతున్నా... ఆయా పంటలకు పరిహారం అందించిన దాఖలాల్లేవు. ఇక రాష్ట్రంలో కోట్లాది మంది వ్యవసాయ కూలీలు, భవన, ఇతర నిర్మాణ కూలీలకు దినసరి వేతనం రూ.300 నుంచి రూ.500 మించి లేదని లెక్కలు చెబుతున్నాయి. వామపక్ష పాలిత రాష్ట్రమైన కేరళలో సగటు దినసరి వేతనం రూ.800 నుంచి రూ. వెయ్యి దాకా ఉంది. మరోవైపు 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో కనీస వేతనాలు అమలు కావటం లేదు. ప్రభుత్వ ఖజానాపై నయా పైసా భారం పడకపోయినా కనీస వేతన జీవోలను సవరిం చటానికి సర్కారు ముందుకు రావటం లేదు. ఆశాలు, అంగన్ వాడీలకు దేశంలో ఎక్కడా లేని విధంగా వేతనాలు పెంచామని బీఆర్ఎస్ ప్రభుత్వం చెబుతున్నప్పటికీ... ఇతర రాష్ట్రాలతో పోల్చి చూసినప్పుడు మనకంటే అధిక వేతనాలిచ్చే రాష్ట్రాలు అనేకం ఉన్నాయని తేలింది.

ఇక కాంగ్రెస్ విషయానికొస్తే... అసలు ఈ దేశంలో ప్రయివేటీకరణ, కార్పొరేటీకరణకు నయా ఉదారవాద ఆర్థిక విధానాల రూపంలో తలుపులు తెరిచింది ఆ పార్టీయే. వాటిని ఉధృతంగా అమలు చేస్తున్నది బీజేపీ. ఫలితంగా నెలకొన్న అనేక దుష్పరిమాణాలకు ఇప్పుడు దేశం మూల్యం చెల్లించుకుంటోంది. అందువల్ల నిరుద్యోగం, దరిద్రం, అవినీతి లాంటి వాటి గురించి మాట్లాడటానికి ఆ రెండు పార్టీలకూ ఎలాంటి హక్కూ లేదు. మరోవైపు అనేక రకాల వాగ్దానాలను కుమ్మరిస్తున్న బీజేపీ, ఇప్పుడు కొత్తగా బీసీని సీఎం చేస్తామంటూ ప్రకటిస్తోంది. ఇప్పుడు తాను అధికారంలో ఉన్న రాష్ట్రాలన్నింటిలో వాటిని అమలు చేయని ఆ పార్టీ... ఇక్కడ మాత్రం ఆర్భాటపు మాటలు గుప్పిస్తోంది. ఈ క్రమంలో అనేకానేక ప్రజా సమస్యలపై చర్చించి, పరిష్కరించ టానికే చట్ట సభలున్నాయన్న వాస్తవాన్ని మనం మరువరాదు. ఆ చట్ట సభల్లో కాలు మోపి... ప్రజా సమస్యలపై గళమెత్తటానికే ప్రజా ప్రతిని ధులున్నారు. ఎన్నికలు, ఓట్లనేవి ఉన్నది అలాంటి ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవటానికే. అసలు సిసలైన ఈ నిజాన్ని విస్మరించి.. సీఎం కుర్చీచుట్టూ' రాజకీయాలు నెరుపుతున్న పార్టీల వైఖరులను తూర్పార బట్టాలి. ఎవరెవరిని ఎమ్మెల్యేలుగా ఎన్నుకోవాలి? తద్వారా ఏ పార్టీని అధికారంలోకి తీసుకురావాలి? ఆ రకంగా ఎలాంటి ప్రభుత్వాన్ని గద్దెనెక్కించాలనేది నిర్ణయించాల్సింది ప్రజలు. ఆ ప్రజలే ఇలాంటి రాజకీయాలకు చెక్ పెట్టాలి.

సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించడం కమ్యూనిస్టుల ప్రథమ కర్తవ్యం

కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా 103వ ఆవిర్భావ వార్షికోత్సవం సందర్భంగా ప్రమోద్ దాస్ గుప్తా మెమోరియల్ ట్రస్ట్, కలకత్తా వారు నిర్వహించిన "వర్తమాన కాలంలో 175 ఏళ్ల కమ్యూనిస్ట్ ప్రణాళిక" అనే అంశంపై అక్టోబర్ 17, 2023 న సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యుడు ప్రకాష్ కారత్ ప్రసంగ పాఠం ఆయన మాటల్లోనే...


ప్రకాశ్ కారత్

తాష్కెంట్‌లో ఏర్పడిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా వార్షికోత్సవంతో పాటు మార్క్స్, ఎంగెల్స్‌లు రచించిన కమ్యూనిస్ట్ ప్రణాళిక ప్రచురణ 175 వ వార్షికోత్సవాన్ని జరుపుకునేందుకు మనమిక్కడ సమా వేశమయ్యాం. ఈ రెంటికి చాలా దగ్గరి సంబంధం ఉంది. కమ్యూనిస్ట్ ప్రణాళిక అనేది కమ్యూనిస్టుల మొదటి రాజకీయ ప్రకటన. కమ్యూనిస్ట్ ఉద్యమానికి సంబంధించిన ప్రతీది, ఈ చిన్న రచన ఆధారంగానే జరుగుతుంది. కమ్యూనిస్ట్ లీగ్ అనే జర్మనీ కార్మికులకు చెందిన చిన్న బృందం కోసం వారు దానిని 1848 లో రచించారు. తరువాత ఇతర కార్మికుల్ని కలుపుకునేందుకు దానిని విస్తరించి, ఆ తరువాత ఇంటర్నేషనల్ వర్కింగ్ మెన్స్ అసోసియేషన్ (మొదటి ఇంటర్నే షనల్)గా అభివృద్ధి చేసారు. కాబట్టి కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టో లేకుండా ప్రపంచంలో కమ్యూనిస్టు పార్టీల ఏర్పాటు గురించి ఆలోచించలేం.

1920లో నూతన విప్లవకర రష్యాలో భాగమైన తాష్కెంట్‌లో కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ రెండో మహాసభకు ఎం.ఎన్. రాయ్ ప్రతినిధిగా హాజరయ్యాడు. తాష్కెంట్ చేరుకున్న భారత సంతతికి చెందిన కొందరిని, భారతదేశాన్ని విడిచిపెట్టిన వలస దారులను, రష్యా నుండి శిక్షణ, మద్దతు పొంది, తిరిగొచ్చి భారతదేశాన్ని విముక్తి చేసేందుకు సిద్ధమైన ముహాజిర్లను కూడ గట్టేందుకు రాయ్ చొరవ చూపాడు. అలా కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టో, అంతర్జాతీయ కార్మికవర్గ ఉద్యమానికి పునాదులు వేసింది. చిన్న పార్టీగా ఏర్పడిన భారత కమ్యూనిస్ట్ పార్టీని భారత దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదంపై పోరాటం చేయాలనుకున్న ప్రజలు ప్రోత్సహించారు. పెట్టుబడిదారీ విధానం అంతర్జాతీయ వ్యవస్థ అనే అవగాహన కోసం కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టో పునాదులను వేసింది.ప్రపంచ స్థాయి పెట్టుబడిదారీ విధానంపై పోరాటం చేసేందుకు కార్మికవర్గం కూడా అంతర్జాతీయ ఉద్యమాన్ని నిర్మించాల్సిఉంటుంది. కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టోలో చారిత్రక భౌతికవాద రూపు రేఖలు, చారిత్రక భౌతికవాద భావనలను స్పష్టంగా పేర్కొన్నారు. "ఇప్పటివరకూ నడిచిన చరిత్రంతా వర్గ పోరాటాల చరిత్రే" అని, కమ్యూనిస్ట్ ప్రణాళికలో చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. పెట్టుబడిదారీ విధానం, బూర్జువావర్గం, కార్మిక వర్గాన్ని, మిగులు విలువను ఎలా దోచు కుంటుందన్న విషయాన్ని కూడా ప్రణాళిక వివరిస్తుంది. ప్రపంచ పెట్టుబడిదారీ విధానం ఎలా రూపుదిద్దుకుంటుందో కూడా మ్యానిఫెస్టో స్పష్టంగానే ఊహించింది. వాస్తవానికి మార్క్స్, పెట్టుబడిదారీ ప్రపంచీకరణకు ప్రవక్త అని బూర్జువా వర్గాలు కూడా అంగీకరిస్తాయి. కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టో దాని భవిష్యత్ గూర్చి ఇలా చెపుతుంది : దాని ఉత్పత్తులకు నిరంతరం విస్తరిస్తున్న మార్కెట్లు అవసరం, దాని ఉత్పత్తులు ప్రపంచ వ్యాప్తంగా బూర్జువా వర్గాన్ని తరుముతాయి. అది ప్రతీ చోట గూడు ఏర్పాటు చేసుకొని, ప్రతి చోట స్థిరపడి, సంబంధాలను ఏర్పరచుకోవాలి. కాబట్టి బూర్జువావర్గం, ఉత్పత్తుల కోసం మార్కెట్ల వెంటపడి, ప్రపంచ నలుమూలల్లో పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. దీనిని మార్క్స్ ముందే ఊహించాడు. కానీ మ్యానిఫెస్టో, పెట్టుబడిదారీ విధానం ఒక వ్యవస్థ అనే పూర్తి స్థాయి విశ్లేషణ ఇవ్వలేదు. తర్వాత మార్క్స్, 1867లో రాసిన క్యాపిటల్ (పెట్టుబడి)గ్రంథంలో దానిని విశ్లేషించాడు.

మార్క్స్ పెట్టుబడిదారీ సిద్ధాంతాన్ని కొత్త స్థాయికి తీసుకెళ్లిన లెనిన్, "పెట్టుబడి" గ్రంథంలో మార్క్స్ చేసిన కృషిని ఉపయోగించాడు. ఇప్పుడు గుత్తపెట్టుబడిదారీ విధానం అభివృద్ధి చెందింది. దీనిని సామ్రాజ్యవాదంగా గుర్తించాలి. సామ్రాజ్యవాదం, పెట్టుబడిదారీ విధానం అత్యున్నత దశ అని ఆయన అన్నాడు. ఆ విధంగా మార్క్స్ తరువాత, ఆయన సిద్ధాంతాన్ని ఉన్నత దశకు తీసుకొని వెళ్ళాడు. ఇప్పుడు పెట్టుబడి దారీ విధానం, సామ్రాజ్య వాదం ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రపంచవ్యాప్త వ్యవస్థ అని లెనిన్ గ్రహించాడు. సామ్రాజ్యవాదం, ప్రపంచంలో వివిధ దేశాలను వలస రాజ్యాలుగా మార్చి, వాటిని పెట్టుబడిదారీ సంబంధాల్లోకి లాగింది. కాబట్టి, మనం సామ్రాజ్య వాదంపై పోరాటం చేయాలంటే ఆ పోరాటం అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలకు మాత్రమే పరిమితం కాకుండా, దానిని అశేష ప్రజానీకం ముఖ్యంగా సామ్రాజ్య వాదం, ప్రపంచవ్యాప్త పెట్టుబడి చేతిలో దోపిడీకి గురవుతున్న రైతాంగం ఉన్న చిన్నచిన్న వలసలలో కూడా ఉధృతం చేయాలని లెనిన్ అన్నాడు. అందువల్ల, అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలో కార్మికవర్గం చేస్తున్న పోరాటాలకు, విముక్తి కోసం సామ్రాజ్యవాదానికి వ్యతిరే కంగా పోరాడే వలస దేశాల రైతులకు మధ్య సంబంధం ఉంటుంది.

సామ్రాజ్య వాదంపై పోరాటం చేయాలంటే ఆ పోరాటం అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలకు మాత్రమే పరిమితం కాకుండా, దానిని అశేష ప్రజానీకం ముఖ్యంగా సామ్రాజ్య వాదం, ప్రపంచవ్యాప్త పెట్టుబడి చేతిలో దోపిడీకి గురవుతున్న రైతాంగం ఉన్న చిన్నచిన్న వలసలలో కూడా ఉధృతం చేయాలని లెనిన్ అన్నాడు. అందువల్ల, అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలలో కార్మికవర్గం చేస్తున్న పోరాటాలకు, విముక్తి కోసరామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడే వలస దేశాల రైతులకు మధ్య సంబంధం ఉంటుంది.

సామ్రాజ్యవాద శక్తులు మరో వినాశనకర యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయి. అమెరికా తన పశ్చిమ మిత్రదేశాల అండతో గాజాపై భూదండయాత్రను చేసేందుకు ఇజ్రా యిల్ సిద్ధంగా ఉంది. సామ్రాజ్యవాదం కింద వలసవాద ప్రక్రియ 20వ శతాబ్దంలోనే దాదాపు పూర్తయింది. కానీ పాత రకానికి చెందిన ఒక స్థిర నివాసుల వలస మిగిలింది, అదే పాలస్తీనా. పాలస్తీనాను ఆక్రమించి, పాలస్తీనియన్లను వలస ప్రజలుగా మార్చింది ఇజ్రాయిల్. ఇజ్రాయిల్ సామ్రాజ్యవాద దేశం కాదని ఎవరైనా వాదించవచ్చు. సాంప్ర దాయ నిర్వచనం ప్రకారం అది అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ లాంటి సామ్రాజ్యవాద దేశం కాదు. కానీ, శత్రువు కదలికలను కనిపెట్టే ఒక చిన్న మిలిటరీ శిబిరం. అది సామ్రాజ్య వాదానికి పుట్టిన బిడ్డ.

ఇజ్రాయిల్, పాలస్తీనాల చారిత్రక నేప థ్యాన్ని అర్థం చేసుకోకుంటే, వాటి వివాదానికి సంబంధించి నేడు జరుగుతున్నదే మిటో సమ గ్రంగా అర్థం చేసుకోలేం. పెట్టుబడిదారీ విధా నంపై మార్క్స్ విశ్లేషణ నుండి లెనిన్ సామ్రాజ్య వాద సిద్ధాంతం వరకున్న వివరణ, సామ్రాజ్యవాదం సజీవంగానే ఉందనీ, ప్రపంచం లో నేడు అది ప్రభావం చూపుతుందనే అవగాహన నిస్తుంది. గాజాలో మనం చూస్తున్నది, చూడబోతున్నది కూడా సామ్రాజ్యవాదం ప్రారంభించిన మరో వినాశనకర యుద్ధం. సామ్రాజ్య వాదం, ఇరాక్‌కు వ్యతిరేకంగా యుద్ధాన్ని ప్రారంభించి, ఇరాక్‌ను నాశనం చేసింది. లిబియాపై దాడి చేసి, లిబియాను నాశనం చేసింది. ఆఫ్ఘనిస్తాన్‌పై యుద్ధం చేసి, దానిని మట్టి కరిపించింది. అలాగే బ్రిటీష్ వారు మధ్య ప్రాచ్యం అని పిలిచే పశ్చిమాసియాలో కూడా ఇదే జరుగుతున్నది.

ఇజ్రాయిల్, పాలస్తీనా వివాద చరిత్రను వివరించడానికి తిరిగి 1948కి వెళ్తాను. మే, 1948 వరకు ఇజ్రాయిల్ లేదు. 1948 వరకు బ్రిటీష్ పాలన కింద, దాని అధీన దేశంగా పాలస్తీనా మాత్రమే ఉంది. దానికంటే ముందు, 1917-19 మధ్యకాలంలో బ్రిటీష్ దళాలు పాలస్తీనాను ఆక్రమించే వరకు, పాలస్తీనా ఓట్టోమన్ సామ్రాజ్యం లో భాగం. మొదటి ప్రపంచయుద్ధం సామ్రాజ్య విభజనతో ముగిసింది. పాశ్చాత్య శక్తులు, మధ్య ప్రాచ్యాన్ని వారి వారి దేశాలపై ప్రభావం చూపే ప్రాంతాలుగా విభజించాయి. అలా పాలస్తీనా బ్రిటీష్ ఆధీనంలోకి వెళ్లింది. యూరోప్‌లో యూదుల చరిత్ర తెలిసిందే. కేవలం యూదులనే కారణంగా క్రైస్తవ మతానికి, యూదు మతానికున్న చారిత్రక విరోధం కారణంగా అనేక ప్రాంతాల్లో యూదుల్ని పీడించి, అణిచి వేశారు.19 వ శతాబ్దం చివర్లో యూదు ప్రజలకు స్వంత దేశాన్ని స్థాపించే లక్ష్యంతో జియోనిస్ట్ ఉద్యమమనే రాజకీయ ఉద్యమం యూదుల్లో ప్రారంభమైంది. శతాబ్దాలుగా యూదులు యూరోప్‌లో నివసిస్తున్నారు. వారు మధ్య, తూర్పు యూరోపియన్ దేశాల్లో ఎక్కువగా ఉన్నారు. చాలామంది యూరోపియన్ చక్రవర్తులు వారి విధేయతను క్యాథలిక్ చర్చికి ప్రకటించి, యూదుల్ని హింసించారు. జియోనిస్ట్ ఉద్యమం చివరికి బ్రిటీష్ సామ్రాజ్యవాదానికనుకూలంగా మారింది. 1917లో యూరోప్‌లో మొదటి ప్రపంచయుద్ధం చెలరేగినపుడు, యూదు ప్రజలు బల్ఫోర్ డిక్లరేషన్‌ను స్వీకరించారు. అది బ్రిటీష్ విదేశాంగ కార్యదర్శి అర్థర్ బల్ఫోర్ జారీ చేసిన బహిరంగ ప్రకటన. అది, పాలస్తీనాలో యూదులు మాతృభూమిని ఏర్పాటు చేసుకోడానికి బ్రిటీష్ వారి మద్దతును వ్యక్తం చేసింది.

అప్పటి నుండి వరుస సంఘటనలు ప్రారంభమయ్యాయి. ముఖ్యంగా రెండో ప్రపంచయుద్ధంలో సంపూర్ణ వినాశనంగా పిలువబడే నాజీల ఊచకోత, యూదులపై మారణహోమం వంటివి జరిగాయి. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత దాదాపు అన్ని పాశ్చాత్య శక్తులు,సంపూర్ణ వినాశనంపై అపరాధ భావంతో, అవమానంతో పాలస్తీనాలో మాతృభూమి కోసం యూదుల జియోనిస్ట్ డిమాండ్‌ను అంగీకరించాయి. అసలైన పాలస్తీనియన్లు, అప్పటికే అక్కడ ఉంటున్న అరబ్బుల ప్రస్తావనే రాలేదు. ఈలోగా, దశాబ్దాలకు పైగా పాలస్తీనాలోకి యూదుల వలసలు కొనసాగుతున్నాయి. వారక్కడ స్థిరపడిపోవడం, అరబ్బులపైన దాడులు చేసి వారిని వెళ్ళగొట్టడం మొదలుపెట్టారు. చివరకు, నవంబర్ 29,1947న కొత్తగా ఏర్పాటైన ఐక్యరాజ్యసమితి 181వ తీర్మానాన్ని (విభజన తీర్మానం) ఆమోదించింది. యూదులకు ఇజ్రాయిల్ అనే ప్రత్యేక దేశాన్ని, అరబ్బులకు పాలస్తీనా అనే ప్రత్యేక దేశాన్ని ఇవ్వాలన్న పూర్వ బ్రిటీష్ ఆదేశం మే 1948 నాటికి ముగుస్తుంది కాబట్టి, ఈ తీర్మానం రెండు దేశాలుగా విభజన చేసింది.

కానీ ఇది అమలు కాలేదు. ఇజ్రాయిలీయులకు ఎక్కువ ఆయుధాలుండడం, పాశ్చాత్య దేశాల మద్దతుండడం వల్ల, నిజానికి ఇజ్రాయిల్ ప్రత్యేక దేశంగా ప్రకటించబడిన నాటినుండి పాలస్తీనా అరబ్బులను వారి భూభాగం నుండి వెళ్ళగొట్టే ప్రక్రియ ప్రారంభం అయింది. అరబ్బులు సమిష్టిగా దీన్ని నక్బా (విపత్తు) అని అంటారు. ఈ సంవత్సరం నక్బా 75వ వార్షికోత్సవం. వెళ్లగొట్టిన తరువాత వారిప్పుడు అసలు పాలస్తీనాలో లేరు. కొందరు జోర్డాన్‌లోని వెస్ట్ బ్యాంక్‌కు వెళ్లారు. కొందరు గాజాలోకి వెళ్లారు. గాజా ఒకప్పుడు ఓట్టోమన్ సామ్రాజ్యంలో భాగం. తరువాత అది కొన్ని దశాబ్దాలుగా ఈజిప్ట్ అదుపులోకి వచ్చింది.

ఆక్రమిత భూభాగాలకు, గాజాకు అవతల ఎక్కువ మంది పాలస్తీనియన్లు ఉన్నారు. పాలస్తీనా శరణార్థులు 60 ఏళ్ళకు పైగా లెబనాన్ శిబిరాల్లో ఉంటున్నారు. గాజాలో మెజార్టీ పాల స్తీనియన్లు, ఇజ్రాయిల్‌గా మారిన ప్రాంతాల్నుండి వెళ్లగొట్టబడిన శరణార్థుల వంశీకులే. గాజాలో టౌన్‌షిప్‌లుగా మారిన 8 శరణార్థ శిబిరాలు ఉన్నాయి. ఉత్తర గాజా నుండి 11లక్షల మంది ప్రజల్ని ఖాళీ చేయాలని ఇజ్రాయిల్ ఆజ్ఞాపించింది కాబట్టి, 75ఏళ్ళ క్రితం తమ మాతృభూమిని వదిలేయాల్సొచ్చిన ఈ ప్రజలు, నేడు మరొక నక్బాను ఎదుర్కొంటున్నామని అంటున్నారు. దీని



ఆక్రమిత భూభాగాలకు, గాజాకు అవతల ఎక్కువ మంది పాలస్తీనియన్లు ఉన్నారు. పాలస్తీనా శరణార్థులు 60 ఏళ్ళకు పైగా లెబనాన్ శిబిరాల్లో ఉంటున్నారు. గాజా లో మెజార్టీ పాల స్తీనియన్లు, ఇజ్రాయిల్‌గా మారిన ప్రాంతాల్నుండి వెళ్లగొట్టబడిన శరణార్థుల వంశీకులే. గాజా లో టౌన్‌షిప్‌లుగా మారిన 8 శరణార్థ శిబిరాలు ఉన్నాయి. ఉత్తర గాజా నుండి 11లక్షల మంది ప్రజల్ని ఖాళీ చేయాలని ఇజ్రాయిల్ ఆజ్ఞాపించింది కాబట్టి, 75ఏళ్ళ క్రితం తమ మాతృభూమిని వదిలేయాల్సొచ్చిన ఈ ప్రజలు, నేడు మరొక నక్బాను ఎదుర్కొంటున్నామని అంటున్నారు. దీని వెనకున్న కుట్రను గ్రహించడం కష్టమేమీ కాదు. ఈజిప్టు, గాజా మధ్య ఉన్న రాఫా సరిహద్దును తెరవాలనీ, ఒకప్పుడు లెబనాన్, జోర్డాన్లకు వెళ్ళిన విధంగా, స్థానచలనం కలిగిన పాలస్తీనియన్లను తీసుకోవాలని వారు ఈజిప్ట్‌కు చెపుతు న్నారు. వారొక్కసారి అక్కడికి వెళితే, తిరిగి రానివ్వరు. దానివల్ల గాజా ఖాళీ అవుతుంది, కాబట్టి వారు దానిని స్వాధీనం చేసుకుంటారు.

వెనకున్న కుట్రను గ్రహించడం కష్టమేమీ కాదు. ఈజిప్టు, గాజా మధ్య ఉన్న రాఫా సరిహద్దును తెరవాలనీ, ఒకప్పుడు లెబనాన్, జోర్డాన్లకు వెళ్ళిన విధంగా, స్థానచలనం కలిగిన పాలస్తీనియన్లను తీసుకోవాలని వారు ఈజిప్ట్‌కు చెపుతున్నారు. వారొక్కసారి అక్కడికి వెళితే, తిరిగి రానివ్వరు. దానివల్ల గాజా ఖాళీ అవుతుంది, కాబట్టి వారు దానిని స్వాధీనం చేసుకుంటారు.

నేడు ఇజ్రాయిలీలకు హమాస్‌ను అంతం చేయాలన్న లక్ష్యం ఉంది. ఈ ప్రక్రియలో "కొంత జాతి ప్రక్షాళన చేసి, పాలస్తీనియన్లను వదిలించుకుందాం" అనే ఒక రహస్య ఎజెండా ఉంది. హమాస్‌ను నిర్మూలించడం చాలా కష్టం. హమాస్ గాజాలో బాగా వేళ్ళూనుకొని ఉంది. 2007లో పాలస్తీనా భూభాగాలలో జరిగిన ఎన్నికల్లో హమాస్ విజయం సాధించింది.

అక్టోబర్ 7న హమాస్ మిలిటెంట్లు, దిగ్బంధించబడిన గాజా స్ట్రిప్ నుండి తప్పించుకొని, అడ్డంకులను ఛేదించి, ఇజ్రాయిల్ సైనిక స్థావరాలపైన,యూదుల నివాసాలపైన దాడి చేయడంతో 1500 పైగా ప్రజలు మరణించారు. ఇప్పుడు దీనినే హమాస్ టెర్రరిస్టుల భయంకర దాడిగా, ఊచకోతగా చెప్తు న్నారు. కాబట్టి ఇజ్రాయిల్, గాజాకు వ్యతిరేకంగా ప్రతీకారచర్య తీసుకుంటుంది.

అయితే గాజా ఏమిటి? ఇజ్రాయిల్ సైన్యం స్థిర నివాసాలను కూల్చి, 2005లో గాజా స్ట్రిప్ నుండి విరమించుకున్నట్లు చెపుతున్నారు. కానీ వాస్తవ ఆక్రమణకు బదులుగా, వారు దిగ్బంధనం విధించి, గాజాను సమర్థవంతంగా అదుపు చేసారు. 365 చదరపు మీటర్లు లేదా 141 చదరపు మైళ్ల విస్తీర్ణంతో మధ్యధరా ప్రాంతం, ఇజ్రాయిల్, ఈజిప్ట్ మధ్య దాదాపు 2.3 మిలియన్ల ప్రజలు నివసిస్తున్న గాజా, ఓ ఇరుకైన తీర ప్రాంతం. గాజా స్ట్రిప్‌లోకి అన్ని ప్రవేశ మార్గాల్ని ఇజ్రాయిల్ నియంత్రిస్తుంది. గాజాలోని 2.3 మిలియన్ల ప్రజలు తమకవ సరమైన ఆహారం, నీరు, విద్యుత్ కోసం ఇజ్రాయిల్‌పై ఆధార పడతారు. గాజా లోపల, వెలుపల ప్రయాణించే వారి సామర్థ్యం ఇజ్రాయిల్ అనుమతులపై ఆధారపడి ఉంది. అందుకే గాజా స్ట్రిప్‌ను ప్రపంచంలోనే అతిపెద్ద "ఓపెన్ ఎయిర్ జైలు"గా పేర్కొంటారు. గడిచిన 16 సం.లుగా, 2007 నుండి ఈ అక్రమ దిగ్బంధనం గాజా స్ట్రిప్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ఈ జైలు జీవితానికి వ్యతిరేకంగా ప్రజలు ఎప్పటికప్పుడు తిరుగు బాట్లు చేస్తూనే ఉన్నారు. వారు ఇజ్రాయిల్లోకి రాకెట్లను ప్రయోగిస్తూ, సైనికదళాల్ని పంపుతున్నారు. ప్రతీసారి నావికా, వైమానిక బాంబులతో గాజాలో వందల మంది సాధారణ ప్రజలను చంపడం ద్వారా ఇజ్రాయిల్ ప్రతీకారం తీర్చుకుంటుంది. "మీరు జైల్లో ఉన్నారు, మీ ప్రవర్తన సరిగా లేకుంటే, మీకు ఆహారం, విద్యుత్, మందుల సరఫరా ఉండదు. మీరు నిరసిస్తే, మీ పైన దాడి చేస్తాం" ఇది, ఇజ్రాయిల్ వైఖరి.

16 ఏళ్ల నిరాశ తరువాత, హమాస్ ఆధ్వర్యంలో సమీకరించబడిన గాజా యువత, ఇజ్రాయిల్ ఊహించని విధంగా దాడి చేసింది. తమకు అధునాతన సైన్యం, శాటిలైట్ అందించే అధునాతన నిఘా వ్యవస్థ ఉందని వారనుకున్నారు. ఇవన్నీ ఉన్నా, వారిపై దాడి జరిగడంతో, ఈ ప్రాంతాలపై వారి అదుపు లేకుండా పోయింది. ఇప్పుడు ఇజ్రాయిల్‌లో ఉన్నది మితవాద ప్రభుత్వం. నాజీల, ఫాసిస్టుల పాలనలో ఇబ్బందులు పడ్డ ప్రజలు, ఫాసిస్టుల వలె ప్రవర్తించే ప్రజలనే నాయకులుగా ఎంచుకోవడం వింతగా ఉంది. తమ పవిత్ర భూమిలో ఏ ఒక్క అరబ్బు నివసించ కూడదనే ఫాసిస్టులు, మత దురభిమానులు, తీవ్రవాదు లతో బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం నిండి పోయింది.

తీవ్రవాద యూదు ఉద్యమం, వెస్ట్ బ్యాంక్‌లో ఐదు లక్షల మంది యూదు స్థిర నివాసులను, ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతంలోకి స్థిరనివాసాల్లోకి చొప్పించింది. ఈ యూదు స్థిర నివాసులు జియోనిస్టులు. వారు భావ జాల పరంగా ప్రేరేపించ బడ్డారు, భారీగా ఆయుధాలు న్నవారు, వారి పవిత్రభూమి పూర్తిగా వారి కిందే ఉంది కాబట్టి పాలస్తీనియన్లను తరిమి వేసే లక్ష్యంతో వారక్కడికి వచ్చారు. అందువల్ల పాలస్తీనాలో జీవనో పాధి వనరైన ఆలివ్ చెట్లను క్రమపద్ధతిలో నరికివేసారు. వారు పాలస్తీనియన్ల భూమిని, ఇళ్ళను ఆక్రమించి, అక్రమంగా ఉపయోగిస్తూ, వారిని వెళ్ళిపోవాలని ఒత్తిడి చేస్తారు. ఇజ్రాయిల్ భద్రతా సిబ్బంది లేదా సాయుధ స్థిరనివాసులు ఈ ఏడాదిలోనే వెస్ట్‌బ్యాంక్‌లో 47మంది పిల్లలను, 248 మంది పాలస్తీనియ న్లను చంపివేసారు.

కాబట్టి ఇక్కడ 20 వ శతాబ్దపు పని అసంపూర్ణంగా మిగిలి ఉంది. ఇప్పటికీ విముక్తి చేయబడని వలస ఒకటి ఉంది. ఆధు నిక కాలంలో సుదీర్ఘ కాలంపాటు ఆక్రమిత భూభాగం ఇది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఇజ్రాయిల్ ఏర్పడినప్పుడు, అప్పటికే సోవియట్ యూనియన్, సోషలిస్టు కూటమి ఉంది. జాతీయ విముక్తి పోరాటాలు ముందుకు సాగుతున్నాయి. అరబ్ జాతీయోద్యమం అభివృద్ధి చెందింది. ఈజిప్ట్‌లో నాజర్ అధి కారంలోకి వచ్చాడు. ఇరాక్‌లో కూడా "బాత్" ఉద్యమం ఊపందుకుంది. వారంతా లౌకికవాదులుగా ఉన్నారు. కాబట్టి, తన ప్రయోజనాలను కాపాడేందుకు ఈ ప్రాంతంలో ఒక పోలీసు అవసరమని అమెరికా కోరుకుంది. ఫలితంగా ఒక అపవిత్ర ఒప్పందం కుదిరింది. అమెరికా ఇజ్రాయిల్‌కు అండగా ఉంటూ, ఆయుధాలతో సహా భౌతిక వనరులను సమకూర్చుతుంది. దీనికి ప్రతిఫలంగా, అరబ్బు ప్రగతిశీల జాతీయవాద లౌకిక శక్తులు పెరగకుండా ఇజ్రాయిల్ చూసుకునే ప్రక్రియ కొనసాగింది.

ఈ విరోధానికి అమెరికా ఎలా స్పందించిందో మనం చూడవచ్చు. ఆ ప్రాంతానికి రెండు వాయువిమాన వాహనాల్ని పంపింది. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంఘీభావాన్ని తెలిపేందుకు ఇజ్రాయిల్ చేరాడు. ఆసక్తికరంగా, హమాస్‌ను ఎది రించడానికి అమెరికా కర్తవ్యం గురించి బైడెన్ మాట్లాడతాడు కానీ గాజాలో ఇజ్రాయిల్ దారుణాల గురించి మాట్లాడడు. నేటికి కూడా బాంబుల దాడిలో వేలాది మంది సాధారణ పాలస్తీనియన్లు చంపబడే విషయం గురించి అతడు మాట్లాడడు. గాజాలో సగటు వయసు 18, అంటే జనాభాలో 50 శాతం ప్రజలు 18 ఏళ్ల లోపు వారే. కాబట్టి, వారు గాజాపై బాంబు దాడి చేసినప్పుడు మొదటి బాధితులు పిల్లలే. కానీ 11 లక్షల మంది ప్రజలు గాజాను ఖాళీ చేసి, నీరు లేని చిన్న ప్రాంతానికి వెళ్లాలన్న ఇజ్రాయిల్ పిలుపు గూర్చి బైడెన్ ఏమీ మాట్లాడడు. ఇజ్రాయిల్ ఈ ప్రాంతానికి పోలీసుగా నియమితుడైన వారి సైనికుడు కాబట్టి వారేమీ మాట్లాడరు.

మరోవైపు ఇరాన్, పాలస్తీనాకు పూర్తి మద్దతు ఇస్తుంది. లెబనాన్‌లో ఇజ్రాయిల్‌తో పోరాడుతున్న హిజ్బుల్లా ఉంది. ఇజ్రాయిల్ సైన్యం ఆక్రమించిన సిరియన్ గోలన్ హైట్స్ అనేది నైరుతి సిరియాలో ఒక ప్రాంతం. అది మరొక వలస. దీనిని కొనసాగించేందుకు అమెరికా వారికి పూర్తిగా మద్దతిస్తుంది. ఇది కొందరు యూదులు, ముస్లింల మధ్య జరిగే పోరాటం కాదు. భారత ప్రధానిగా మొదటిసారి మోడీ ఎందుకు ఇజ్రాయిల్‌కు ఏకపక్షంగా మద్దతు ప్రకటించాడు? తీవ్రవాద దాడిని మేం ఖండించి, తమ మద్దతును ఇజ్రాయిల్‌కు ప్రకటిస్తున్నామని ఆయ నన్నాడు. సాధారణంగా మనం ఇజ్రాయిల్ ఉనికికి మద్దతి స్తామని ఎప్పుడూ చెపుతాం కానీ పాలస్తీనియన్లు రాజ్యం కోసం హక్కులు పొందాలని కూడా అంటాం. భారతదేశం ఎప్పుడూ ఇదే వైఖరిని తీసుకుంటూ వచ్చింది. కానీ ఇప్పుడది మారింది. నేటి మన భారత ప్రభుత్వం, దాని నాయకుని ఆలోచనలు, నెతన్యాహు మితవాద ప్రభుత్వాన్ని పోలి ఉన్నాయి.

(ఇంకా వుంది)

- అనువాదం : బోడపట్ల రవీందర్
9848412451

'ఘనమైన మన తెలంగాణా' ఆదిరాజు వీరభద్రరావు అక్షర సంపద


*"ఇట్టి ఔన్నత్య సంపదల కిక్కయైన
మన తెలంగాణా భూమితో నేదిసాటి
కనుక భయమేల సోదరా కంఠమెత్తి
గానమొనరింపరా మన తెలంగాణ ఘనత".*

అని తెలంగాణా ఘనతను గురించి వేనోళ్ళ కీర్తించిన ఎందరో కవుల గుండెల్లో నిలిచిన మన తెలంగాణ ఔన్నత్యాన్ని గురించి పలు వ్యాసములను, గ్రంథాలను రచించిన మహా రచయిత ఆదిరాజు వీరభద్రరావు.

క్రీ.శ 1890 నవంబరు 16న నాటి ఖమ్మం మెట్టు జిల్లాలోని మధిర తాలూక దెందుకూరులో జన్మించిన ఆదిరాజు వీరభద్రరావు తమ 13వ యేట నుండే సాహిత్య రంగంలోకి పాదం మోపారు. నాటి ప్రభుత్వపు దమన నీతిని ఎదురించే పోరాటంలోను, భారతీయ స్వాతంత్ర్య పోరాటంలోను, భాగస్వాములుగా ఉంటూనే అకుంఠితమైన దీక్షతో సాహిత్య సేవ చేయడంతో పాటు తెలంగాణ చరిత్రను వెలికి తీసి వ్యాసాల రూపంలోను, గ్రంథాల రూపంలోను అందించిన ప్రతిభాశీలి ఆదిరాజు వీరభద్రరావు.

ఆదిరాజు వీరభద్రరావు అక్షర వ్యవసాయం బహుముఖీనంగా విస్తరించి వందలాది రచనలకు కారణమైంది. సుమారు 25 గ్రంథ రచనలు చేసిన ఆదిరాజువారి రచనల్లో దాదాపు మూడు వంతుల రచనలు తెలంగాణాకు సంబంధించినవే. "మన తెలంగాణం", "ప్రాచీనాంధ్ర నగరములు", "షితాబుఖాను", "తెలంగాణా శాసనములు" వంటి గ్రంథాలు తెలంగాణాలోని ఎన్నో విశేషాలను ప్రపంచానికి అనేక ప్రమాణాలతో అందించిన గ్రంథములని చెప్పవచ్చు. సమకాలీన సాహిత్యంలో తమ జన్మభూమియైన తెలంగాణా చరిత్రను సమగ్రంగా అందించే ప్రయత్నంలో వారు రచించిన రచనలను ఒక విధంగా తెలంగాణా సమాచార దర్శనములని భావిచవచ్చు. "మన తెలంగాణము"లో పొందుపరచిన పది వ్యాసాలు కూడా తెలంగాణలో లభించిన శాసనాల ఆధారంగా, ఇక్కడి చరిత్రను అక్షరబద్ధం చేసినవే. ఈ నేలను ఏలిన కాకతీయులను గురించి ఈ ప్రాంతపు తవ్వకాలలో లభించిన కెయిరనుల (సమాధులు) ను గురించి, ఈ ప్రాంతమునందు లభించిన ప్రాచీన తాళపత్రాల గురించి, ఇక్కడి తవ్వకాలలో లభించిన నాణేల చరిత్రను గురించి పలు కోణాలలో పరిశోధించి ఈ ప్రాంతపు ప్రాచీన చరిత్రను మన కండ్ల ముందుంచారు వీరభద్రరావు. అదే విధంగా ప్రాచీనాంధ్ర నగరాల గురించి రచించిన ప్రత్యేక గ్రంథమందలి 9 నగరాలు నేటి తెలంగాణములోనివేయైనను నాటి నిజాం రాష్ట్ర భాగములోని మరి రెండు నగరముల గురించి కూడా లోతైన పరిశోధన చేసి ఆయా నగరాల పుట్టు పూర్వోత్తరాలను, అక్కడి నిర్మాణ విశేషాలను, పరిపాలించిన రాజ వంశాలను పేర్కొని ఆయా నగరాల ప్రత్యేకతలను వాటి ఉన్నతిని స్పష్టంగా తెలియ చేసినారు. అంతేకాక ఓరుగల్లు సర్దారైన "షితాబుఖాను" అను సీతాపతిరాజు చరిత్ర ఎన్నో శాసన ప్రమాణాలతో రచించిన ఉత్తమ గ్రంథం. తెలంగాణంలో లభించిన పలు రాజ వంశములకు చెందిన శాసనములను పరిష్కరించి "లక్ష్మణరాయ పరిశోధక మండలి" వారు ప్రచురించిన సంపుటాలలో మొదటి సంపుటానికి సంపాదకత్వ బాధ్యతలు వహించి తీర్చిదిద్దిన ప్రామాణిక పరిశోధకుడు ఆదిరాజు వీరభద్రరావు.

సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశం, విజ్ఞాన సర్వస్వం వంటి గ్రంథాలతో పాటు నాటి పత్రికలలో, రేడియో ఉపన్యాసాల ద్వారా ఆదిరాజు వారు రచించిన సుమారు రెండు వందలకు పైబడిన వ్యాసాలలో దాదాపు 150 వ్యాసాలకు పైబడిన వ్యాసాలన్నీ తెలంగాణమునకు సంబంధించినవే. ఇక్కడ తవ్వకాలు జరిపినపుడు లభించిన ఆధారాలతో చరిత్రను నిర్ధారించెడి వ్యాసాలు కొన్ని, ఇక్కడి జిల్లాల విశేషాలను గురించి. ఈ ప్రాంతపు జనుల జీవన విధానాలను గురించి, ఇక్కడి శాసనాలను గురించి సమగ్రమైన సమాచారంతో ఈ వ్యాసాలు రచించబడ్డాయి. వీటితో పాటు ప్రవహించే నదులకు సంబంధించిన వివరాలు, ఊర్లపేర్లను గురించిన వివరాలు, ఈ ప్రాంతము నందలి దేవాలయ నిర్మాణాలను గురించి, శిల్పకళా నైపుణ్యాలను గురించి ఈ నేలలో జన్మించిన ప్రతిభామూర్తులైన వ్యక్తులను గురించి, ఇక్కడ విస్తరించిన బౌద్ధ, జైన, వైష్ణవాది మతాల వివరాలను గురించి సమగ్రమైన విషయసేకరణ చేసి వ్యాసాలను సుసంపన్నం చేసినారు.



తెలంగాణమందు నూత్న చైతన్య ప్రసారము చేసిన అనేక సంస్థలతో ఆదిరాజు వీరభద్రరావుకు సన్నిహితమైన సంబంధం ఉన్నది. ముఖ్యంగా శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం, విజ్ఞాన చంద్రిక గ్రంథమాల, ఆంధ్రజనసంఘం, ఆంధ్ర పరిశోధక మండలి, విజ్ఞాన వర్ధిని పరిషత్తు, ఆంధ్ర సారస్వత పరిషత్తు వంటి ప్రతిష్టాత్మకమైన సంస్థలలో ఒక కార్యకర్తగా, గ్రంథపాలనా నిర్వహణాధికారిగా, స్థానిక చరిత్ర అన్వేషకుడిగా గ్రంథ ప్రచురణ విభాగ నిర్వహణా బాధ్యునిగా తమ అపురూపమైన సేవలను అందించి తెలంగాణ ఘనతను తెలియచేయుటలో ఆదిరాజు వారు కృతకృత్తులైనారు. జాతీయ చైతన్యముతో ఈ ప్రాంతమునకు కొత్త ఊపిర్లు పోసిన మహనీయులైన కొమర్రాజు లక్ష్మణ రావు, రావిచెట్టు రంగారావు, నాయని వెంకట రంగారావు, మాడపాటి హనుమంతరావు వంటి ప్రముఖులైన తెలంగాణా వైతాళికుల మార్గదర్శనంలో వారితో పాటు ముందడుగు వేసి పురోగమించిన వీరభద్రరావు సేవలు చిరస్మరణీయాలు.

స్త్రీ విద్యా వ్యాప్తిని గురించి పలువిధాల పాట్లు పడిన మహనీయుడైన మాడపాటి హనుమంతరావు గారితో స్థాపించిన పాఠశాలకు వారికి తోడ్పడిన సంఘ సంస్కర్త ఆదిరాజు వీరభద్రరావు. స్వాతంత్ర్యానంతరం కూడా వారి కృషి ఏ మాత్రము సన్నగిల్లక నిరంతర సాహితీ చైతన్యంతో కొనసాగింది. సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశం వంటి సర్వ సమగ్ర సమాచార గ్రంథములలో తెలంగాణాకు సంబంధించిన ప్రాంతాల చరిత్రలను వ్యాస రూపంలో రచించి తమ జీవితాన్ని సార్థక పరచుకున్నారు. తాము పుట్టిన నేలకు ఈ విధమైన అక్షర సేవచేసి, తమ జీవితాన్ని పవిత్రీకరించుకొని ఆదిరాజు వారు సంపూర్ణ జీవితాన్ని గడిపి 83వ ఏట 1973 సెప్టెంబరు 28న తమ భౌతిక జీవితాన్ని ముగించారు. వృత్తి రీత్యా ఉపాధ్యాయునిగా తమ సేవలను చిన్ననాటి నుండే ప్రారంభించిన ఆదిరాజు దాదాపు మూడు దశాబ్దాలకు పైగా ఆదర్శ విద్యాబోధకునిగా కీర్తిగాంచి కొత్త తరాలకు విశేషజ్ఞానాన్ని అందించినాడు. ఉద్యోగవిరమణానంతరం కూడా సుమారు నాలుగు దశాబ్దాల పాటు తమ శాయశక్తుల కృషి చేసి తెలంగాణా ఘనతను చాటి చెప్పే ప్రయత్నంలో భాగంగా అనేక రచనలు చేసి అజరామరకీర్తిమూర్తిగా చిరస్మరణీయులైనారు.

(నవంబర్ 16 ఆదిరాజు వీరభద్రరావు జయంతి సందర్భంగా)

- వి. గార్గేయి

అప్పుడెట్లా ఉండె తెలంగాణ? ఇప్పుడెట్లా ఉంది తెలంగాణ?

- గత పదేండ్లు, బీఆర్ఎస్ పాలించిన పదేండ్లు చూడండి : హరీశ్ రావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ పాలించిన పదేండ్లలో తెలంగాణ, బీఆర్ఎస్ పాలన సాగిన పదేండ్లలో తెలంగాణ ఎలా ఉందో బేరీజు వేసుకుని ఆలోచించి ఓటేయాలని మంత్రి హరీశ్‌రావు ప్రజలకు సూచించారు. తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయుడబ్ల్యూజే) ఆధ్వర్యంలో బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. తెలంగాణ సాధనలోనూ, రాష్ట్రం అభివృద్ధిలోనూ కేసీఆర్ రాజీపడలేదని చెప్పారు. కేంద్ర మంత్రిత్వశాఖలతో పాటు నీటిఅయోగ్ ప్రకటించిన అన్ని అవార్డుల్లో తెలంగాణ ఉండటమే రాష్ట్ర ప్రగతికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పాలనకు, బీఆర్ఎస్ పాలనకు నక్కకు, నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో కన్నీరు పెట్టిన పల్లెలు విద్యుత్, నీటి సౌకర్యాలు సమకూరి పట్టణాల నుంచి వలసలను ఆకర్షిస్తున్నాయని చెప్పారు. తెలంగాణ అంటే గతంలో గంజి కేంద్రాలు, ఆకలి చావులనీ, ప్రస్తుతం ఇతర రాష్ట్రాలకు బియ్యం ఇచ్చే స్థాయికి చేరిందన్నారు. కాంగ్రెస్ హయంలో 11వ స్థానంలో ఉన్న వైద్యారోగ్యశాఖ మూడో ర్యాంకుకు చేరుకుందని తెలిపారు. వెయ్యికి పైగా గురుకులాల ఏర్పాటు, ఆ పాఠశాలలను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసినట్టు తెలిపారు. మళ్లీ అధికారంలోకి వస్తే వాటిని డిగ్రీ కాలేజీలు చేస్తామని తెలిపారు.

కేంద్రం వల్లే ఆలస్యం

ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్ సవరించడానికి కేంద్రం ఏడాది సమయం తీసుకోవడం, రెండేండ్ల పాటు కరోనా కారణంగా నియామకాలు ఆలస్యమయ్యాయని తెలిపారు. స్థానికులకున్న 60 శాతంను 95 శాతానికి పెంచినట్టు తెలిపారు. దాదాపు ప్రభుత్వ ఉద్యోగాలు రెండు లక్షలు భర్తీ చేశామన్నారు. ప్రయివేటు రంగంలో 24 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు.

శివసేనతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోలేదా?

బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని హరీశ్ రావు ఖండించారు. కేవలం మైనార్టీల ఓట్ల కోసం ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీ, శివసేనతో పొత్తు పెట్టుకోలేదా? అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటి కాదనీ, గవర్నర్ పలు బిల్లులను, కేంద్రం నిధులను ఆపడం అందుకు నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ పార్టీ సెక్యులర్ పార్టీ అనీ, సీఎం కేసీఆర్ సెక్యులర్ నాయకులని స్పష్టం చేశారు.

భవిష్యత్తులో దేశంలో ప్రాంతీయ పార్టీలదే హవా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దక్షిణ భారత దేశంలో తొలిసారిగా మూడో సారి ముఖ్యమంత్రి అయి సీఎం కేసీఆర్ చరిత్ర సృష్టిస్తారన్నారు. తమ మ్యానిఫెస్టోనూ కాంగ్రెస్ కాపీ కొట్టిందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోనూ 90 శాతం అమలు చేయడమే కాకుండా అందులో చెప్పని కళ్యాణలక్ష్మి వంటి పథకాలను అమలు చేసిందన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలపై కొంత ప్రతికూలత ఉండే మాట వాస్తవమేననీ, అదే సమయంలో పాజిటివ్ ఓటింగ్ కూడా ఉంటుందన్నారు. సీఎం ఎవరు అనే దానిపై మెజారిటీ ఓటింగ్ జరగబోతుందన్నారు. దేశంలో 23 రాష్ట్రాల కన్నా తక్కువగా అప్పులు చేసినట్టు తెలిపారు.

బీజేపీ ఇవ్వదు... వట్టి మాటలే

బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడా రూ.1,000కి మించి ఫించన్ లేదని తెలిపారు. ఆ పార్టీ పాలిత రాష్ట్రాల్లో ఇంట్లో ఒక్కరికే ఫించన్ ఇస్తున్నారని చెప్పారు. వరంగల్‌లో సైనిక్ స్కూల్ కోసం రాష్ట్ర ప్రభుత్వం భూమి కేటాయించినా... కేంద్ర సర్కారు కారణంగానే ఆలస్యమైందన్నారు. కాళేశ్వరం అంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీ మాత్రమే కాదని స్పష్టం చేశారు. తెలంగాణ పట్ల తమ నిజాయితీ రాష్ట్ర ప్రజలకు తెలుసన్నారు. ప్రశాంత్ కిశోర్ తమతో కలిసి పని చేయడం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు క్షేత్రస్థాయిలో కార్యకర్తలు లేరని చెప్పారు. ఎన్నికల కమిషన్ అనుమతి రాగానే ఆర్టీసీ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులవుతారని తెలిపారు.

డబ్బు, మద్యం ప్రభావం తగ్గాలి

ఎన్నికల్లో డబ్బు, మద్యం ప్రభావం తగ్గాల్సిన అవసరముందని హరీశ్ రావు అభిప్రాయపడ్డారు. ఆ పరిణితి రావాలని ఆకాంక్షించారు. వీటి కారణంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పెట్టుబడీదారులు రాకతో నిత్యం ప్రజలతో ఉండే నాయకులకు అన్యాయం జరుగుతుందన్నారు.

మహిళ దారుణ హత్య

- గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన

నవతెలంగాణ-యాచారం

పక్కా ప్లాన్‌తో ఓ మహిళను దుండగులు అతి దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. సీఐ రామాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. కందుకూరు మండలం ముచ్చర్ల వ్యవసాయ పొలంలో గుర్తుతెలియని మహిళా మృతదేహం ఉన్నట్టు స్థానికులు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. మహిళా మృతదేహంపై ఉన్న ఆనవాళ్లను గుర్తించారు. మిస్సింగ్ కింద 14వ తేదీన రాత్రి 9 గంటలకు మంచాల మండలం పోలీస్ స్టేషన్‌లో మంథని అర్చన తమ అమ్మ యాదమ్మ రాత్రి అవుతున్నా తిరిగి ఇంటికి రాలేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ముచ్చర్ల గ్రామం దగ్గర దొరికిన మృతదేహం ఆనవాళ్లను మంచాల పోలీసులకు తెలియజేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంచాల మండలం జాపాల గ్రామానికి చెందిన మంథని యాదమ్మ (38)గా పోలీసులు గుర్తించారు. ఫార్మాసిటీ పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కాగా, మృతురాలు మంథని యాదమ్మ తుర్కయంజాల్ కరెంట్ ఆఫీస్‌లో స్వీపర్‌గా పనిచేస్తోంది. మంచాల మండలం జాపాల గ్రామం నుంచి ఉదయం 9 గంటలకు బయలుదేరి సాయంత్రం పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వెళ్తుంది. అలా 14వ తేదీన రాత్రి 9 గంటలు అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆమె కూతురు మంచాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. మృతురాలిని గుర్తు తెలియని దుండగులు అతి దారుణంగా హత్య చేసినట్టు పోలీసులు గుర్తించారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని సీఐ రామాంజనేయులు తెలిపారు.

నాలుగో రోజూ శిథిలాల కిందే...

- ఉత్తరకాశీ టన్నెల్ నుంచి కార్మికుల వెలికితీతకు అడ్డంకులు

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లో టన్నెల్ కుప్పకూలిన ప్రమాదంలో సహాయ కార్యక్రమాలకు కొండచరియలు విరిగిపడటం, డ్రిల్లింగ్ మెషిన్‌లో సాంకేతిక సమస్యలు అవరోధంగా మారాయి. దీంతో కార్మికులు నాలుగో రోజూ శిథిలాల కిందే చిక్కుకుని ఉన్నారు. ఉత్తరకాశీ జిల్లా బ్రహ్మఖల్-యమునోత్రి జాతీయ రహదారిపై సిల్క్యారా, దండల్‌గావ్ మధ్య నిర్మాణంలో ఉన్న సొరంగంలో కొంతభాగం ఆదివారం తెల్లవారుజామున కుప్పకూలిన సంగతి తెలిసిందే. కార్మికులు క్షేమంగానే ఉన్నారని, వారికి ఆక్సిజన్, విద్యుత్, మందులు, ఆహార పదార్థాలు, నీరు నిరంతరం సరఫరా చేస్తున్నామని అధికారులు బుధవారం తెలిపారు. మంగళవారం రాత్రి సహాయక కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పుడు కొండచరియలు విరిగిపడటంతో ఇద్దరు రెస్క్యూ సిబ్బంది గాయపడ్డారు. వీరికి సమీప ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం సహాయక కార్యక్రమాల్లో వినియోగిస్తున్న డ్రిల్లింగ్ మిషన్‌లో సమస్యలు తలెత్తడంతో మరొక భారీ డ్రిల్లింగ్ యంత్రాన్ని ఢిల్లీ నుంచి వాయు మార్గంలో తీసుకుని వస్తున్నారు. 'కొత్త యంత్రం వచ్చిన వెంటనే దానిని ఇన్‌స్టాల్ చేయడం ప్రారంభిస్తాం. నాలుగు గంటల్లో అది డ్రిల్లింగ్ ఆపరేషన్‌ను ప్రారంభిస్తుంది.

ATHENA GLOBAL TECHNOLOGIES LIMITED

3rd floor, Western Wing, NCC House, Survey No. 64, Madhapur, Hyderabad-81

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ వార్షికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు

సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47(1)(బి) (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయని	ముగిసిన అర్థ సం॥నికి 30.09.2023 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయని	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయని	ముగిసిన అర్థ సం॥నికి 30.09.2023 ఆడిట్‌చేయని	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయని	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	321.92	658.84	264.67	1154.67	285.76	625.58	205.34	1259.79
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(368.81)	(639.41)	(296.71)	(956.25)	(413.92)	(1,051.10)	(787.43)	(2,265.11)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(368.81)	(639.41)	(296.71)	(956.25)	(413.92)	(1,051.10)	(787.43)	(2,265.11)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(466.70)	(715.04)	(302.22)	(890.15)	(511.87)	(1,129.22)	(788.57)	(2,202.52)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(470.99)	(751.79)	(328.96)	(839.90)	(516.17)	(1,165.97)	(815.31)	(2,155.38)
6	ఈక్విటీ వాటా మూలధనం	1275	1,338.00	1338	1338	1275	1,338.00		
7	ఇతర ఈక్విటీ (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)				(517.85)				(2,693.67)
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.--/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)								
	1. బేసిక్ :	(3.49)	(5.34)	(2.26)	(6.65)	(3.83)	(8.44)	(5.89)	(16.46)
	2. డైల్యూటెడ్ :	(3.32)	(5.09)	(2.15)	(6.34)	(3.64)	(8.04)	(5.61)	(15.68)

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజిలతో దాఖలుచేసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్ల నందు అందుబాటులో ఉంటాయి.

సం/-
ఎం. సత్యేంద్ర
మేనేజింగ్ డైరెక్టర్

తేది: 14-11-2023
ప్రదేశం: హైదరాబాద్

IVRCL LIMITED

Regd.Off: "MIHIR", 8-2-350/5/A/24/1B, Road No.2 Panchavati Colony, Banjarahills Hyderabad. Website: www.ivrcl.com Email: info@ivrinfra.com

CIN: L45201TG1987PLC007959

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ సంవత్సరానికి ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో షేర్ డాటా మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ - ముగిసిన త్రైమాసికం: Sep 30, 2023 ఆడిట్‌చేయనివి	June 30, 2023 ఆడిట్‌చేయనివి	Sep 30, 2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన ఆరు నెలలకు: Sep 30,2023 ఆడిట్‌చేయనివి	Sep 30, 2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి: March 31, 2023 ఆడిట్‌చేసినవి
I.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,899.14	2,897.74	1,028.91	4,796.88	2,106.68	8,814.12
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(64,866.46)	(62,132.33)	(56,406.62)	(126,998.79)	(110,262.13)	(230,201.26)
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(64,866.46)	(62,132.33)	(56,406.62)	(126,998.79)	(110,262.13)	(230,201.26)
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల & /లేదా అసాధారణ ఐటంలతరువాత)	(64,904.03)	(62,169.90)	(56,444.19)	(127,073.93)	(110,337.27)	(230,351.55)
5.	సంవత్సరం కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	(64,884.98)	(62,150.85)	(56,417.33)	(127,035.83)	(110,283.55)	(230,275.35)
6.	ఈక్విటీ వాటా మూలధనం	15,657.95	15,657.95	15,657.95	15,657.95	15,657.95	15,657.95
7.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) (త్రైమాసిక ఫలితాల కొరకు వార్షికం కానిది)	(8.29)	(7.94)	(7.21)	(16.23)	(14.09)	(29.41)

సెబీ (లిస్టింగ్ అండ్ అధర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలుచేసిన త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి(ల) వెబ్‌సైట్లు అనగా., www.nseindia.com; www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.ivrcl.com వద్ద కూడా అందుబాటులో ఉంటాయి.

సుతాను సిన్హా
IVRCL లిమిటెడ్ కొరకు లిక్విడేటర్
IBBI/IPA-003/IP-N00020/2017-18/10167

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14 నవంబర్, 2023

VIVO BIO TECH LIMITED

Your Drug Discovery Partner

CIN: L65993TG1987PLC007163

Registered Office: 03rd Floor, Ilyas Mohammed Khan Estate, #8-2-672/5 & 6, Road No.1, Banjara Hills, Hyderabad, Telangana – 500034.
Email: investors@vivobio.com; Website: www.vivobio.com

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ సంవత్సరానికి ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం. (రూ.లక్షల్లో ఈక్విటీ షేర్ డేటాకు మినహా)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం: 30.09.2023 Un-Audited	30.09.2022 Un-Audited	ముగిసిన అర్థ సంవత్సరం: 30.09.2023 Un-Audited	30.09.2022 Un-Audited	ముగిసిన సంవత్సరం: 31.03.2023 Audited
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	926.19	1,267.85	2,084.40	2,394.27	5,226.61
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల, &/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	46.43	51.13	71.74	119.77	462.08
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంలకు తరువాత)	46.43	51.13	71.74	119.77	462.08
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంలకు తరువాత)	32.71	12.05	46.95	43.66	264.91
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	32.71	12.05	46.95	43.66	264.91
6	ఈక్విటీ వాటా మూలధనం	1,490.35	1,475.86	1,490.35	1,475.86	1,490.35
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)					
	1. బేసిక్ :	0.22	0.08	0.32	0.30	1.78
	2. డైల్యూటెడ్ :	0.22	0.08	0.32	0.30	1.78

గమనికలు :

1. 30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ సంవత్సరానికి పై ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14 నవంబర్, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. ఈ ఫలితాలు చట్టబద్ధమైన ఆడిటర్లచే నిర్వహించిన పరిమిత సమీక్షకు లోబడి ఉన్నాయి.
2. అన్ని సబ్సిడరీల యొక్క ఫలితాలతో కన్సాలిడేటెడ్ ఫలితాలు అనగా వివోబయో ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, వివోబయో డిస్కవరీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, సల్జీక్ లైఫ్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ మరియు వివోబయో కన్సల్టింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (గతంలో దోనకంటి కన్సల్టింగ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్) కలిపి ఉన్నాయి.
3. సింగిల్ సెగ్మెంట్స్ అనగా బయో టెక్నాలజీని కంపెనీ ఆపరేట్ చేస్తున్నది. కావున సెగ్మెంట్ రిపోర్టింగ్ అవసరం లేదు.
4. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలుచేయబడిన త్రైమాసిక ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మెట్ సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ఎక్ఛేంజి వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.vivobio.com పై అందుబాటులో /ంటాయి.
5. కంపెనీ యొక్క స్టాండ్అలోన్ ఫైనాన్షియల్ సమాచారం దిగువ విధంగా ఉంది. (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం: 30.09.2023 ఆడిట్‌చేయనివి	30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సంవత్సరం: 30.09.2023 ఆడిట్‌చేయనివి	30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం: 31.03.2023 ఆడిట్‌చేసినవి
మొత్తం ఆదాయం	904.24	1254.43	2062.45	2380.85	5165.79
పన్నుకు ముందు లాభం	38.29	50.98	75.11	119.62	460.54
కాలవ్యవధి కొరకు లాభం	24.57	11.92	50.32	43.53	263.40

For Vivo Bio Tech Limited
సం/-
కళ్యాణ్ రామ్ ముంగిపూడి
పూర్తికాలపు డైరెక్టర్
DIN: 02012580

తేది: 14-11-2023
ప్రదేశం: హైదరాబాద్

BARTRONICS INDIA LIMITED

CIN: L29309TG1990PLC011721 Regd.off: Survey No. 351, Raj Bollaram Village, Medchal Mandal-501401, Telangana, India.URL: www.bartronics.com, email: info@bartronics.com, Ph: 040-48536100, 49269269

30, సెప్టెంబర్,2023తో ముగిసిన కంపెనీ యొక్క త్రైమాసికం మరియు అర్థ సంవత్సరం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం.. ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌కు సమ్మతిగా సిద్ధం చేయబడింది (రూ.లక్షల్లో ఇపిఎస్ మినహా)

	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయని	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయని	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయని	ముగిసిన అర్థ సం. 30.09.2023 ఆడిట్‌చేయని	ముగిసిన అర్థ సం. 30.09.2022 ఆడిట్‌చేయని	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి ఆదాయం	1,243.28	1,207.25	1,373.22	2,450.53	2,909.93	5,262.71
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	(38.60)	50.52	(1,306.66)	11.91	(2,590.04)	(2,783.15)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(82.09)	50.52	(1,306.66)	(31.58)	(2,590.04)	12,969.05
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(99.01)	45.67	(1,289.60)	(53.35)	(2,647.34)	11,022.44
5	కాలవ్యవధికి పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(99.01)	45.67	118.72	(53.35)	432.40	11,022.44
6	ఈక్విటీ వాటా మూలధనం	3,045.77	3,045.77	3,404.89	3,045.77	3,404.89	3,045.77
7	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడి (రూ.10 చొప్పున) – బేసిక్ (రూ.)	(0.03)	0.01	(3.79)	0.02	(7.78)	3.62
	– డైల్యూటెడ్ (రూ.)	(0.03)	0.01	(3.79)	0.02	(7.78)	3.62

ముఖ్యాంశాలు:

1) 30, సెప్టెంబర్,2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ వార్షికానికి సంబంధించి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. పైన పేర్కొన్న సారాంశం ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడింది మరియు రికార్డుపై తీసుకోబడింది మరియు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు తేది:14-11-2023 తేదీన నిర్వహించిన వారి యొక్క సమావేశంలో రివ్యూ చేయబడింది. కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు పరిమిత సమీక్షా విధానం ద్వారా పైన పేర్కొన్న ఫలితాలను పేర్కొనడం జరిగింది.

2) 30, సెప్టెంబర్,2023 తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ వార్షికానికి సంబంధించి ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజ్‌లతో దాఖలుచేయబడినఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్స్ మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ వద్ద ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు అందుబాటులో ఉన్నవి.

బోర్డు తరపున మరియు కొరకు
సం/-
ఎస్. విద్యా సాగర్ రెడ్డి
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
DIN: 09474749

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

RAVILEELA GRANITES LIMITED

CIN : L14102TG1990PLC011909

Registered office. : 6-3-668/10/35, Durganagar Colony, Punjagutta, Hyderabad - 500 082.
Tel: (040) 23413733, Fax (040) 23413734. Website: www.ravileelagranites.co

30.09.2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్థ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సంవత్సరానికి 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సంవత్సరానికి 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం మరియు ఇతర ఆదాయం	1289.43	754.55	883.16	2172.59	1892.12	3114.05
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	40.83	(17.10)	47.38	88.21	83.90	40.72
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటం తరువాత)	40.83	(17.10)	47.38	88.21	83.90	40.72
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	47.35	(148.33)	(6.78)	40.57	(47.33)	(164.62)
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	47.35	(148.33)	(6.78)	40.57	(47.33)	(164.62)
6	ఈక్విటీ వాటామూలధనం	1058.60	1058.60	1058.60	1058.60	1058.60	1058.60
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్‌షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	-	-	537.71
8	వాటాఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్:	0.45	(1.40)	(0.06)	0.38	(0.45)	(1.56)
	2. డైల్యూటెడ్:	0.45	(1.40)	(0.06)	0.38	(0.45)	(1.56)

గమనిక:

సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలుచేసిన ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. వివరణాత్మక ఆర్థిక ఫలితాలు మరియు వీటి సారాంశాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.11.2023న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక యొక్క పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (www.ravileelagranites.co) మరియు బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (www.bseindia.com) పై అందుబాటులో ఉంటాయి.

For Ravileela Granites Limited.
సం/-
(పి. సమంత రెడ్డి)
పూర్తికాలిక డైరెక్టర్ మరియు సిఎఫ్ఓ.
DIN : 00141961

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

VAMA INDUSTRIES LIMITED

CIN: L72200TG1985PLC041126

Regd. Off. Ground Floor, 8-2-248/1/7/78/12, 13, Block-A, Lakshmi Towers, Nagarjuna Hills, Punjagutta, Hyderabad - 500082

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం /అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం: 30.09.2023 ఆడిట్‌చేయనివి	30.06.2023 ఆడిట్‌చేయనివి	30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సంవత్సరం: 30.09.2023 ఆడిట్‌చేయనివి	30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి: 31.03.2023 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	106.43	144.19	547.76	250.62	688.68	1,281.40
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(97.47)	(29.77)	(7.00)	(127.24)	(9.03)	(53.30)
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(97.47)	(29.77)	(7.00)	(127.24)	(9.03)	(53.30)
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(95.81)	(29.77)	(6.48)	(125.58)	(7.99)	(91.13)
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(95.81)	(29.77)	(6.48)	(125.58)	(7.99)	(93.67)
ఈక్విటీ వాటా మూలధనం	1,050.80	1,050.80	1,050.80	1,050.80	1050.8	1,050.80
వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) బేసిక్:	(0.18)	(0.06)	(0.01)	(0.24)	(0.02)	(0.18)
డైల్యూటెడ్ :	(0.18)	(0.06)	(0.01)	(0.24)	(0.02)	(0.18)

గమనికలు:

1. కంపెనీ యొక్క సారాంశం ఆడిట్‌చేయని స్టాండ్‌లోన్ ఆర్థిక ఫలితాలు దిగువ విధంగా ఉంది. (రూ.లక్షల్లో)

వివరాలు	ముగిసిన త్రైమాసికం: 30.09.2023 ఆడిట్‌చేయనివి	30.06.2023 ఆడిట్‌చేయనివి	30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సంవత్సరం: 30.09.2023 ఆడిట్‌చేయనివి	30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి: 31.03.2022 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	115.46	111.03	513.98	226.49	623.46	1,146.69
పన్నుకు ముందు నికర లాభం	(54.35)	(16.66)	(8.09)	(71.01)	(19.78)	(152.02)
పన్ను తరువాత నికర లాభం	(52.69)	(16.66)	(7.57)	(69.35)	(18.74)	(184.17)
పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(52.69)	(16.66)	(7.57)	(69.35)	(18.74)	(186.71)

2 ఆర్థిక ఫలితాలు బోర్డు యొక్క ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి & సిఫారసు చేయబడినవి మరియు 14 నవంబర్, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.

3 సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్స్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలుచేసిన త్రైమాసికం/ అర్థ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ నివేదిక పై విధంగా ఉన్నది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు: www.vamaind.com పై మరియు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com పై అందుబాటులో ఉంటాయి.

For Vama Industries Limited
సం/-
వి.ఆత్మకూర్ రామరాజు
మేనేజింగ్ డైరెక్టర్, DIN: 00997493

తేది: 14-11-2023
ప్రదేశం: హైదరాబాద్

KERNEX MICROSYSTEMS (INDIA) LTD.

(AN ISO 9001 : 2015 CERTIFIED COMPANY CIN:L30007TG1991PLC013211)

Regd. Office: Plot No.38 (part) to 41, Hardware Park, TSIIC Layout, Survey No.1/1, Kancha Imarat, Raviryal Village, Maheswaram Mandal, Ranga Reddy Dist, Hyderabad – 501 510.

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని (స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్) ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ - ముగిసిన త్రైమాసికం: 30-9-2023 Un-Audited	30-9-2022 Un-Audited	ముగిసిన సంవత్సరం: 30-9-2023 Un-Audited	కన్సాలిడేటెడ్ - ముగిసిన త్రైమాసికం: 30-9-2023 Un-Audited	30-9-2022 Un-Audited	ముగిసిన సంవత్సరం: 30-9-2023 Un-Audited
1.	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	82.42	40.56	178.96	140.83	42.11	237.10
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(383.17)	(403.68)	(461.97)	(410.47)	(453.82)	(469.84)
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(383.17)	(403.68)	(461.97)	(410.47)	(453.82)	(469.84)
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(426.20)	(412.49)	(512.57)	(453.51)	(426.63)	(547.44)
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(426.20)	(412.49)	(512.57)	(439.56)	(441.01)	(547.91)
6.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	1,545.94	1,379.97	1,545.94	1,545.94	1,379.97	1,545.94
7.	గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)						
8.	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ.10/- చొప్పున) (ఎ) బేసిక్	(2.76)	(2.99)	(3.32)	(2.76)	(3.35)	(3.43)
	(బి) డైల్యూటెడ్	(2.76)	(2.99)	(3.32)	(2.76)	(3.35)	(3.43)

గమనికలు:

1) పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి & సిఫారసుచేయబడినవి మరియు 14 నవంబర్, 2023న నిర్వహించబడిన వారిసమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.

2) సెబీ (లిస్టింగ్ అండ్ అధర్ డిస్‌క్లోజర్‌రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేయబడిన ముగిసిన త్రైమాసికం/ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికం/వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com నందు మరియు ఎన్ఎస్ఇ లిమిటెడ్: www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.kernex.in పై అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఉత్తర్వుల మేరకు
For KERNEX MICROSYSTEMS (INDIA) LIMITED
సం/-
ఎం.బి.నారాయణ రాజు
పూర్తికాలిక డైరెక్టర్
DIN - 07993925

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో..
బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 61,040	▲	440
22 క్యారెట్లు	- 55,950	▲	400
కిలో వెండి	- 77,700	▲	1700



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 82
రిటైల్ (లైవ్)	రూ. 104
స్కిన్‌తో	రూ. 151
స్కిన్‌లెస్	రూ. 172

చట్టాల ముసాయిదా ఓ తప్పుల తడక

(మొదటిపేజీ తరువాయి)

మంది ప్రతిపక్ష ఎంపీలు అసమ్మతి నోట్లు ఇచ్చారు. కొత్త చట్టాలను పరిశీలిస్తే... ప్రస్తుత చట్టాలను "ఎక్కువగా కాపీ పేస్ట్" చేశారని పేర్కొన్నారు. హిందీ పేర్లను వ్యతిరేకించారు. సంప్రదింపులు లేకపోవడం, డొమైన్ నిపుణుల అభిప్రాయాల వైవిధ్యాన్ని ప్రతిపక్ష ఎంపీలు ప్రశ్నించారు.

మూడు కొత్త బిల్లులతో సహా భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ)-1860 స్థానంలో భారతీయ న్యాయ సంహిత బిల్లు, భారతీయ సాక్ష్యం చట్టం (ఈఏ)-1872 స్థానంలో భారతీయ సాక్ష్యా అధినియం బిల్లు, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (సీఆర్పీసీ)-1973 స్థానంలో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత బిల్లులను ఆగస్టు 11న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు.

బిల్లులను 31 మంది సభ్యుల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపారు. అది గతవారం నివేదికను ఆమోదించింది. ఈ కమిటీకి బీజేపీ ఎంపీ బ్రిజ్ లాల్ నేతృత్వం వహించారు.

అసమ్మతి నోట్లు ఇచ్చిన ఎనిమిది మంది ఎంపీలలో కాంగ్రెస్ ఎంపీ, కేంద్ర మాజీ హోం మంత్రి పి. చిదంబరం, ఆ పార్టీ ఎంపీలు అధీర్ రంజన్ చౌదరి, రవ్‌నీత్ సింగ్, దిగ్విజయ సింగ్, డీఎంకే ఎంపీలు ఎన్.ఆర్. ఇలంగో, దయానిధి మారన్, టీఎంసీ ఎంపీలు డెరెక్ ఓ'బ్రియన్, కకోలి ఘోష్ దస్తిదార్ ఉన్నారు. మూడు బిల్లులపై చిదంబరం, ఓ'బ్రియన్, ఘోష్ దస్తిదార్ తన అసమ్మతి నోట్లలో అవి ప్రస్తుతం ఉన్న చట్టాలకు "బిల్లుల్లో 93 శాతం కాపీ, పేస్ట్" అని అన్నారు. తమ అసమ్మతి నోట్స్‌లో దాదాపు ప్రతిపక్ష ఎంపీలందరూ బిల్లుల హిందీ పేర్లకు వ్యతిరేకంగా రాశారు. బిల్లుల రూపకల్పనలో సరైన సంప్రదింపులు జరగలేదని ప్రతిపక్ష ఎంపీలు తమ అసమ్మతి నోట్లలో ధ్వజమెత్తారు. ప్రతిపక్ష ఎంపీలు చట్టాలలోని "ముసాయిదా తప్పులు" అని పేర్కొన్నారు.

రేపు రాహుల్‌గాంధీ పర్యటన

(మొదటిపేజీ తరువాయి)

నియోజక వర్గాల్లో ప్రచారాన్ని నిర్వహిస్తారు. శుక్రవారం ఢిల్లీ నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఉదయం 11 గంటలకు పినపాకకు చేరుకోనున్నారు. రోడ్ షో, కార్నర్ మీటింగ్ పాల్గొంటారు. పినపాక నుంచి నర్సంపేటకు చేరుకోనున్నారు. మధ్యాహ్నం రెండు నుంచి మూడు గంటల వరకు నర్సంపేట లో ప్రచారం నిర్వహిస్తారు. నర్సంపేట నుంచి రోడ్డు మార్గం ద్వారా వరంగల్ ఈస్ట్ చేరుకుంటారు. ఆ నియోజకవర్గంలో సాయంత్రం నాలుగు గంటలకు పాదయాత్ర చేయనున్నారు. వరంగల్ ఈస్ట్ నుంచి వెస్ట్‌కు వెళ్లనున్నారు. సాయంత్రం 6.30 గంటలకు రోడ్డు మార్గం ద్వారా హైదరాబాద్ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో సభలో మాట్లాడుతారు. అనంతరం రాహుల్‌గాంధీ ఢిల్లీ వెళ్లనున్నారు.

దక్షిణ మధ్య రైల్వేలో 'ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి' స్టాల్స్

- వ్యాపార అవకాశాలు పొందనున్న 4,200 మంది ప్రత్యక్ష లబ్ధిదారులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దక్షిణ మధ్య రైల్వేలో 109 స్టేషన్లలో 'ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి' స్టాల్స్ ద్వారా స్థానిక ఉత్పత్తులను ప్రచారం చేయనుంది. తెలంగాణలోని 41 స్టాళ్ల ద్వారా 1,435, ఆంధ్రప్రదేశ్‌లోని 56 స్టాళ్ల ద్వారా 1,960, మహారాష్ట్రలోని 20 స్టాల్స్ నుంచి 700, కర్నాటకలోని మూడు స్టాల్స్ నుంచి 105 మంది వెరసి 120 మంది 'ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి' స్టాల్స్ ద్వారా దాదాపు 4,200 మంది ప్రత్యక్ష లబ్దిదారులు వ్యాపార అవకాశాలను పొందారు. భారతీయ రైల్వే మంత్రిత్వశాఖ సమాజంలోని అల్పాదాయ వర్గాలకు అదనపు ఆదాయ అవకాశాలను కల్పించడానికి స్థానిక/స్వదేశీ ఉత్పత్తులకు మార్కెట్‌ను అందించడం, వాటిని ప్రోత్సహించడానికి నూతన చొరవతో 'ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి'అనే పథకాన్ని ప్రారంభించింది. 2022-23 కేంద్ర బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రకటించినప్పటి నుంచి ప్రజాదరణ పొందింది. దక్షిణ మధ్య రైల్వే అంతటా మొదట ఆరు రైల్వే స్టేషన్లలో ప్రారంభించబడింది. స్థానిక ప్రజల నుంచి అపారమైన స్పందన రావడం వల్ల ఇప్పుడు, 109 రైల్వే స్టేషన్లలో 120 స్టాళ్లతో 'ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి' స్టాల్స్ నిర్వహించబడుతున్నాయి.

తెలంగాణలో సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ, వరంగల్, నిజామాబాద్, గద్వాల్ మొదలైన 33 రైల్వే స్టేషన్లలో, ఒక స్టేషన్ ఒక ఉత్పత్తితో కూడిన 41 స్టాళ్లు ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక చేతివృత్తుల వారి జీవనోపాధి, సంక్షేమానికి పెద్ద ప్రోత్సాహాన్ని కలుగజేస్తున్నాయి. ఇందులో కొన్ని ఉత్పత్తులలో సాంప్రదాయ నారాయణపేట, గద్వాల్, పోచంపల్లి చీరలు వంటి స్థానిక నేత కార్మికులు చేనేత వస్త్రాలు ఉన్నాయి. మిల్లెట్ ఆధారిత ఆహార ఉత్పత్తులు, టెస్కో చేనేత, భద్రాచలం వెదురు ఉత్పత్తులు, ఆలయ దేవతా విగ్రహాలు, అటవీ సేకరణలు చేతిపనుల బొమ్మలు, నిర్మల్ బొమ్మలు, స్థానిక రుచికరమైన వంటకాలు మొదలైనవి లభిస్తున్నాయి. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక నైపుణ్యం, హస్తకళలో నిమగ్నమైన స్థానిక యువతకు రైల్వే అందించిన ఈ అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు. స్థానిక కళలు, సంస్కృతిని ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు ఇది ఒక ప్రత్యేకమైన అవకాశమనీ, తద్వారా ప్రయాణీకులకు చుట్టుపక్కల ప్రదేశాలకు సేవలను అందించే అవకాశాన్ని కలుగజేస్తున్నదని తెలిపారు.

అన్యాయం చేసిన వాళ్లకి అవకాశమిద్దామా..?

(మొదటిపేజీ తరువాయి)

కోరారు. కాంగ్రెస్ గెలిస్తే ధరణిని బంగాళా ఖాతంలోకి.. రైతులను అరేబియా సముద్రంలోకి వేస్తారన్నారు. అభ్యర్థులు ఎవరు బరిలో నిలిచారో, వారి వెనకున్న పార్టీని చూసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బోధన్, నిజామాబాద్ అర్బన్, ఎల్లారెడ్డి, మెదక్ నియోజకవర్గాల్లో బుధవారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలకు సీఎం కేసీఆర్ హాజరయ్యారు. ఆ పార్టీ అభ్యర్థులు షకీల్, బిగాల గణేశ్‌గుప్త, జాజాల సురేందర్, పద్మాదేవేందర్‌రెడ్డికి మద్దతుగా ప్రచార సభల్లో పాల్గొని ప్రసంగించారు.

పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అనూహ్యమైన అభివృద్ధి

మెదక్ పట్టణంలో నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర తలసరి ఆదాయం, నాణ్యమైన విద్యుత్, సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే తెలంగాణ నెంబర్ 1 స్థానంలో ఉందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ఐదు కార్యక్రమాలను చేపట్టినట్టు వివరించారు. మెదక్‌లో అప్పటి కలెక్టర్ సూచనల మేరకు నీటి తీర్వ బకాయి డబ్బులను రద్దు చేశామని, నీటి ట్యాక్స్ లేదని తెలిపారు. అధికారంలో ఉన్న పార్టీ అభ్యర్థిని గెలిపిస్తేనే భవిష్యత్ ఉంటుందన్నారు. తెలంగాణకు కాంగ్రెస్ రూపంలో పెద్ద ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. కేసీఆర్‌కు పని లేదని, ప్రజలు కట్టిన పన్నులతో రైతు బంధు ఇచ్చి దుబారా చేస్తున్నారని, 24 గంటల కరెంట్ వేస్ట్ అని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో మంజీరాను ఎండ బెట్టిందని, ఇప్పుడు ఘనపురం ఆనకట్ట కింద 40 వేల ఎకరాలు పండుతున్నాయి. నీళ్ళు కావాలంటే సంపూర్ణంగా తెచ్చే బాధ్యత తనదని స్పష్టం చేశారు. సంపద పెంచుకుంటూ ప్రజలకు పంచుకుంటూ బీఆర్ఎస్ పార్టీ ముందుకు పోతుందన్నారు. 2024 తర్వాత దేశంలో ప్రాంతీయ పార్టీల హవా ఉంటుందన్నారు. సమావేశంలో మంత్రులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

30 లక్షల 10 హెచ్‌పీ మోటార్లు ఎవడు కొనివ్వాలి

ధరణి, రైతుబంధు ఎత్తేస్తామని, 24 గంటల కరెంట్‌కు బదులు 3 గంటల కరెంట్ ఇస్తామని, కాబట్టి 10 హెచ్‌పీ మోటార్లు పెట్టుకోవాలని రేవంత్ రెడ్డి అంటున్నాడని సీఎం కేసీఆర్ తెలిపారు. రైతుల వద్ద 10 హెచ్‌పీ మోటార్ ఉంటదా..? 3 హెచ్‌పీ, లేదంటే 5 హెచ్‌పీ పెట్టుకుంటారని, నీళ్ల బాగా ఉంటే 5 హెచ్‌పీ పెట్టుకుంటారని తెలిపారు. 30 లక్షల పంపు సెట్లు ఉన్న తెలంగాణలో 30 లక్షల 10 హెచ్‌పీ మోటార్లు కొనాలంటే రూ. 30 వేల కోట్లు కావాలని, అంత డబ్బు ఎవడు ఇవ్వాలని ప్రశ్నించారు. అందుకే బంగాళాఖాతంలో ఎవరిని వేయాలో రైతులు, ఓటర్లు ఆలోచన చేయాలని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల హక్కుల కోసం, నీళ్ల కోసం ఏర్పడిందన్నారు. దేశంలో ప్రజాస్వామ్య ప్రక్రియలో పరిణతి రాలేదని, ప్రజాస్వామ్య పరిణితి సాధించిన దేశాలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. గతంలో మోసపోయిన తెలంగాణ ప్రజలు ఇప్పుడు మోసపోవద్దన్నారు. బీజేపీ మత పిచ్చితో మంటలు పెట్టే పార్టీ అని, ప్రజలను విడదీయడమే బీజేపీ పాలసీ అని తెలిపారు. తెలంగాణలో అన్ని వర్గాలను, మతాలను బీఆర్ఎస్ పార్టీ కలుపుకొని పోతుందన్నారు. బీఆర్ఎస్ నూటికి నూరు శాతం లౌకికపార్టీ అని స్పష్టంచేశారు.

భారీగా నామినేషన్ల ఉపసంహరణ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భారీగా నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఇందులో అత్యధికులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్న వారే. ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తున్న గజ్వేల్‌లో దాఖలైన 114 నామినేషన్లకు గాను 72 మంది ఉపసంహరించుకోగా 44 మంది అభ్యర్థులు బరిలో మిగిలారు. సీఎం పోటీ చేస్తున్న మరో నియోజక వర్గమైన కామారెడ్డిలో 58 మంది అభ్యర్థులకు గాను 19 మంది అభ్యర్థులు పోటీ నుంచి వైదొలగగా 39 మంది పోటీలో నిలిచారు.

గజ్వేల్ తర్వాత రాష్ట్రంలోనే అత్యధిక నామినేషన్లు దాఖలైన మేడ్చల్ నియోజకవర్గంలో 67 మంది గాను 45.మంది ఉపసంహరించుకోగా 22 మంది పోటీలో మిగిలారు. హైదరాబాద్ జిల్లాలోని 15 నియోజక వర్గాల్లో ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్న 332 మంది అభ్యర్థులకు గాను 20 మంది అభ్యర్థులు పోటీ నుంచి వైదొలగగా 312 మంది బరిలో నిలిచారు. రంగారెడ్డి జిల్లాలోని 6 నియోజక వర్గాల పరిధిలో 173 మంది పోటీలో ఉన్నారు. ఇబ్రహీం పట్నంలో 28 మంది, ఎల్బీనగర్‌లో 38 మంది, మహేశ్వరంలో 27, రాజేంద్రనగర్‌లో 25, శేరిలింగంపల్లిలో 33, చేవెళ్లలో 12 మంది అభ్యర్థులు పోటీలో మిగిలారు.

బుజ్జగింపుల్లో సక్సెస్ అయిన కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీలో టికెట్లు లభించక రెబల్స్‌గా బరిలోకి దిగిన పలువురు ముఖ్యనేతలు పోటీ నుంచి వైదొలగారు. రాష్ట్ర నాయకులతో పాటు పార్టీ జాతీయ నాయకత్వం రంగంలోకి దిగి వారికి నచ్చచెప్పింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బరిలో నుంచి తప్పుకున్న నేతలకు ఎమ్మెల్సీ, పార్లమెంట్, కార్పొరేషన్ చైర్మన్‌లతో పాటు డీసీసీ అధ్యక్ష పదవులను ఇస్తామని హామీ ఇచ్చింది. దాంతో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకున్నారు.. సూర్యాపేట నుంచి పటేల్ రమేష్ రెడ్డి, జుక్కల్ నుంచి గంగారాం, బాన్సువాడ నుంచి బాలరాజు. డోర్నకల్ నుంచి నెహ్రూ నాయక్, వరంగల్ వెస్ట్ నుంచి జంగా రాఘవ రెడ్డి. ఇబ్రహీం పట్నం నుంచి దండెం రాంరెడ్డి. పోటీ నుంచి తప్పుకోవడంతో హస్తం పార్టీకి భారీ ఉపశమనం లభించినట్లైంది.

తెలంగాణా ఎన్నికల ప్రచారానికి సీపీఐ(ఎం) జాతీయ నాయకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సీపీఐ(ఎం) అభ్యర్థుల గెలుపుకోసం ఆ పార్టీ జాతీయ నాయకులు రానున్నారు. వారి పర్యటనలు ఖరారయ్యాయి. సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్‌సర్కార్, పొలిట్‌బ్యూరో సభ్యులు బృందాకరత్, సుభాషిణీ అలీ, ఎ విజయరాఘవన్, బివి రాఘవులు రాష్ట్రంలో పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ఈనెల 25న పాలేరు, 26న మిర్యాలగూడ, 27న భువనగిరి నియోజకవర్గాల్లో సీపీఐ(ఎం) అభ్యర్థుల గెలుపు కోసం సీతారాం ఏచూరి వివిధ బహిరంగసభలు, రోడ్‌షోలను నిర్వహిస్తారు. ఈనెల 24న ఖమ్మం, 25న ముదిగొండ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాజేడు, 26న భద్రాచలం, పాలేరు నియోజకవర్గం కూసుమంచి సభలు, రోడ్‌షోల్లో మాణిక్ సర్కార్ పాల్గొంటారు. ఈనెల 25న వైరా నియోజకవర్గంలో రోడ్‌షో, మధిర నియోజకవర్గం బోనకల్‌లో సభ, 26న ఇబ్రహీంపట్నం సభలో, 27న భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం, చర్ల, 28న కోదాడ, హుజూర్‌నగర్‌లలో బృందాకరత్ రోడ్‌షోలకు హాజరవుతారు. ఈనెల 24న జనగాం, హైదరాబాద్‌లోని ముషీరాబాద్ సభల్లో సుభాషిణీ అలీ పాల్గొంటారు. ఈనెల 20న భద్రాచలం నియోజకవర్గంలోని వెంకటాపురం సభకు ఎ విజయరాఘవన్ హాజరవుతారు. ఈ నెల 19న పటాన్‌చెరు నియోజకవర్గం సభలో బివి రాఘవులు పాల్గొంటారు. ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయా నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, ఓటర్లకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

గోతిలో బస్సు పడడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరగడానికి కొద్ది నిముషాలు ముందుగానే చెక్‌పాయింట్‌ను దాటిన బస్సు ఒక్కసారిగా రోడ్డుపై నుంచి జారి అస్సార్ ఏరియాలోని లోయలో పడిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ప్రమాదానికి గల కారణమేంటో వెంటనే తెలియరాలేదు. పెద్ద పెద్ద రాళ్లను ఢీకొడుతూ కిందికి పడటంతో బస్సు పూర్తిగా ధ్వంసమైంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం వుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఘటన పట్ల ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మరణించినవారి కుటుంబ సభ్యులకు రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు అందజేయనున్నట్టు పీఎంఓ ఎక్స్‌లో పోస్టు చేసింది.

జమ్ముకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా కూడా తీవ్ర విచారాన్ని వెలిబుచ్చారు. బాధితులకు అవసరమైన సాయాన్ని అందజేసేందుకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. అభివృద్ధి గురించి పదేపదే మాట్లాడే కన్నా ప్రజా భద్రతకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సీనియర్ కాంగ్రెస్ నేత గులాం నబీ అజాద్ కోరారు.

తరిగామి సంతాపం

ఘోర రోడ్డు ప్రమాదం పట్ల సీపీఐ(ఎం) నేత మహ్మద్ యూసుఫ్ తరిగామి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. దొడా జిల్లా మృత్యుకుహరంగా మారిందని, ఇటువంటి ప్రమాదాలు సర్వ సాధారణమై పోతున్నాయని అన్నారు. ఇటువంటి ప్రమాదాలను అడ్డుకునేందుకు వేసిన కమిటీ సిఫార్సులు చేసినా ఇంతవరకు వాటిని ప్రభుత్వం అమలు చేయలేదన్నారు. సంతాపాలు, సానుభూతులు వ్యక్తం చేస్తే సరిపోదని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఇలాంటివి పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులు అధ్యయనం చేయాలని కోరారు. బాధితులకు తగిన నష్టపరిహారం ఇవ్వాలని పేర్కొన్నారు.

బందీల విడుదలకు ఒప్పందం..?

ప్రపంచ సమకం

న్యూయార్క్: అక్టోబర్ 7న ఇజ్రాయిల్‌పై హమాస్ చేసిన దాడిలో బందీలుగా మారిన అనేకమంది మహిళలు, పిల్లల విడుదలకు ఇజ్రాయిల్, హమాస్‌ల మధ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్టు ఇజ్రాయిల్ సీనియర్ అధికారి ఒకరు చెప్పిన విషయాన్ని వాషింగ్టన్ పోస్టు ఉటంకించింది. మరికొన్ని రోజుల్లో ఈ ఒప్పందం వివరాలు తెలిసే అవకాశం ఉందని ఆ పత్రిక రాసింది. పాలస్తీనా మహిళలను, యువకులను విడతల వారీగా ఇజ్రాయిల్ విడుదల చేసినందుకు ప్రతిగా హమాస్ కూడా తమ వద్ద బంధీలుగావున్న ఇజ్రాయిలీ మహిళలను, పిల్లలను విడుదల చేస్తున్నది. ఐదు రోజుల కాల్పుల విరమణ చేస్తే ఇప్పటికే 70మంది ఇజ్రాయిలీ మహిళల ను, పిల్లలను విడుదల చేయటానికి సిద్ధంగా ఉన్నామని హమాస్ అల్-ఖస్సమ్ బ్రిగేడ్స్ అధికార ప్రతినిధి అబు ఉబైదా ఒక ప్రకటనలో తెలిపారు. ఇజ్రాయిల్ జైళ్ళలో 120మంది మహిళలు, పిల్లలు ఉన్నారని వాషింగ్టన్ పోస్టుకు ఒక అరబ్ అధికారి చెప్పినట్టు ఆ పత్రిక రాసింది. అయితే ఇజ్రాయిలీ జైళ్ళలోవున్న 200 మంది పిల్లలను, 75మంది మహిళలను విడుదల చేయాలని హమస్ కోరుతున్నట్టు ఉబైదా చెప్పాడు.




ఈ ఒప్పందం కుదిరితే బందీల విడుదలే కాకుండా తాత్కాలిక కాల్పుల విరమణ కూడా జరిగే అవకాశాలున్నాయి. అటువంటి పరిస్థితుల్లో అనేక వారాలుగా ఇజ్రాయిలీ సైనిక దళాల ముట్టడిలోవున్న గాజాకు అంతర్జాతీయ సహాయాన్ని అనుమతించే అవకాశం ఉంది. విడుదలవుతున్నవారి నేపథ్యాన్ని పరిశీలించవలసిన అవసరం ఉందని ఇజ్రాయిల్ పట్టుబడుతోంది. హమస్ చెరలో బంధీలుగా వున్నవారి సంఖ్య గణనీయమైనప్పటికీ ఇతర గ్రూపుల చెరలో కూడా అనేక మంది బంధీలుగా ఉండటంతో చర్చలు సంక్లిష్టంగా మారాయి.

పశ్చిమ దేశాల పరిశ్రమల నిష్క్రమణతో లాభపడుతున్న రష్యా!

మాస్కో : అంతర్జాతీయ కంపెనీలు రష్యా నుంచి నిష్క్రమిస్తుండగా ఏర్పడిన శూన్యంలో రష్యా వ్యాపారులు వేగంగా ప్రవేశిస్తున్నారు. పశ్చిమ దేశాలకు చెందిన కంపెనీల ఆస్తులు అరకొర ధరలకు కైవశం చేసుకుని రష్యా కంపెనీలు లాభపడుతున్నాయని బ్లూమ్ బర్గ్ వార్తా సంస్థ ఒక కథనంలో రాసింది. అమెరికా ఫుడ్ కంపెనీ మెక్‌డోనాల్ట్స్, ప్యాకేజింగ్ గ్రూపు బాల్, కెమికల్స్ తయారీదారు హెన్కెల్ వంటి కంపెనీలు ఉక్రెయిన్ పైన రష్యా యుద్ధం ప్రకటించాక తమ వాటాదారుల నుంచి, ఆంక్షల రూపంలో అంతర్జాతీయంగా తీవ్ర స్థాయిలో వత్తిడి వచ్చినందున రష్యానుంచి నిష్క్రమించాయి. 2022-2023లో రష్యాలో పశ్చిమ దేశాల కంపెనీ లు 21 బిలియన్ డాలర్ల వ్యాపారాలను అమ్మటం జరిగిందని ఎకె అండ్ ఎమ్ వార్తాసంస్థ అంచనా వేసింది.

రష్యాకు చెందిన నూతన పెట్టుబడిదారులను గురించి బయటి దేశాల్లో పెద్దగా తెలియదు. వారు



అమెరికా, యూరోపియన్ యూనియన్ విధించిన ఆంక్షల లిస్టుల్లో లేరు. ఉదాహరణకు కాస్మొటిక్స్, గృహోపకరణాలను ఉత్పత్తిచేసే అలెక్సే సగల్‌కు చెందిన అర్నెస్టు గ్రూపు 2022 సెప్టెంబరులో బెవరేజ్ ప్యాకేజింగ్ పరిశ్రమను 530మిలియన్ డాలర్లకు కొన్నది. ఆ తరువాత ఇదే గ్రూపు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హైనెకిన్ బీర్ కంపెనీని ఈ సంవత్సరం ఆగస్టులో కొన్నది. రష్యాలో అత్యంత ధనవంతుడు వ్లదీమీర్ పొటానిన్ ఫ్రెంచ్ బ్యాంకింగ్ గ్రూపు సొసైటీ జనరల్‌కు చెందిన రోస్ బ్యాంకును గత సంవత్సరం కొన్నాడు. 2022 డిసెంబరులో అమెరికా, బ్రిటన్‌లు పొటానిన్ పైన వ్యక్తిగతమైన ఆంక్షలను విధించాయి.

రష్యన్ ఆర్థిక వ్యవస్థను బలహీనపరచటానికి బహుళజాతి కంపెనీలు రష్యానుంచి నిష్క్రమించాయి. అయితే అలా నిష్క్రమించటాన్ని రష్యా కఠినతరం చేయటంతో వాస్తవంలో రష్యా పారిశ్రామికవేత్తలు బాగా లాభపడ్డారు. రష్యా నుంచి నిష్క్రమించాలంటే బహుళజాతి కంపెనీలు తమ ఆస్తులను 50శాతం తగ్గించి అమ్మాలి. అందుకు ప్రభుత్వ అనుమతి తీసుకోవాలి. తమ ఆస్తుల మార్కెట్ విలువలో సగంపైన 10శాతం రష్యా ప్రభుత్వానికి చెల్లించాలి.

శాన్‌ఫ్రాన్సిస్కోలో జిన్‌పింగ్

- అపెక్స్ ఆర్థిక నేతలతో చైనా అధ్యక్షుడి భేటీ

శాన్‌ఫ్రాన్సిస్కో : చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం శాన్‌ఫ్రాన్సిస్కోకు చేరుకున్నారు. ఈ వారంలో జరగనున్న అపెక్ ఆర్థిక నేతల సమావేశంలో పాల్గొనేందుకు ఆయన అమెరికాలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో ఆయన ముఖాముఖి చర్చలు జరపనున్నారు. కాగా ఈ చర్చల వల్ల ఇరు దేశాల మధ్య సంబంధాలు సుస్థిరపడేందుకు అవకాశం వుంటుందని నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ రికవరీకి కొత్త ఊపును ఇవ్వడానికి వీలు వుంటుందని ఆశిస్తున్నారు. చైనా నేతకు స్వాగతం పలికిన వారిలో అమెరికా ఆర్థిక మంత్రి జానెట్ యెలెన్, కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్‌లు వున్నారు. వీధుల్లో విద్యార్థులు, పౌరులు ఇరు దేశాల పతాకాలు చేబూని జిన్‌పింగ్‌కు స్వాగతం పలికారు. ఈ పర్యటన వల్ల ఇరు దేశాలకు సమాన లబ్ది జరుగుతుందని ఆశిస్తున్నట్లు మీడియా వార్తలు పేర్కొంటున్నాయి. అమెరికాలోనే అతిపెద్ద చైనా టౌన్ అయిన శాన్ ఫ్రాన్సిస్కోలోని చైనా టౌన్‌కు, అలాగే ఉత్తర అమెరికాలోని అత్యంత పాతదైన చైనా టౌన్‌కు జిన్‌పింగ్‌ను ఆహ్వానించేందుకు సర్వం సన్నద్ధమ య్యాయి. ఇక్కడ గల చైనీయులకు ఇది చాలా ఆనందక రమైన అంశమని చైనీయులు వ్యాఖ్యానించారు. ఇరు దేశాలు లబ్ది పొందేలా నేతలిరువురు కూర్చుని సమగ్రం గా, కూలంకషంగా చర్చలు జరపాలని వారు కోరుకుంటున్నారు.

రూ.5 కోట్ల విలువ చేసే నగదు, ఇతర వస్తువుల స్వాధీనం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల ప్రవర్తన నియమావళిలో భాగంగా చేపట్టిన తనిఖీల్లో అధికారులు బుధవారం రూ. 5,51,75,255 విలువ చేసే నగదు, బంగారు, వెండి, మద్యం, మత్తు పదార్థాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకుంటున్నారు. రూ. 1,69,63,425 నగదు, రూ.3,05,99,929 విలువ చేసే మద్యం పట్టుబడింది.రూ. 21,35,875 విలువ చేసే మత్తు పదార్థాలు, రూ. 2,39,538 విలువ చేసే బంగారం, వెండి, రూ.52,36,489 విలువ చేసే ఇతర వస్తువులను అధికారులు పట్టుకున్నారు..అక్టోబర్ 9నుంచి ఇప్పటి వరకు మొత్తం రూ. 577,32,24,246 విలువ చేసే నగదు, బంగారు, వెండి, మద్యం, మత్తు పదార్థాలు, ఇతర వస్తువులను పట్టుకున్నట్టు అధికారులు వెల్లడించారు.

సీఎం కేసీఆర్‌పై ఈసీ చర్యలు తీసుకోవాలి

- హైకోర్టులో ఎస్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ పిటీషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఎన్నికల కమిషన్ (ఈసీ) చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బలమూరి వెంకట్ హైకోర్టులో బుధవారం పిటిషన్ దాఖలు చేశారు. కేసీఆర్ వాఖ్యలపై చర్యలు తీసుకోవాలంటూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి అనంతరం కేసీఆర్ ఎన్నికల ప్రచార సభలో చేసిన వ్యాఖ్యలపై వెంకట్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. బాన్సువాడ సభలో కేసీఆర్ మాట్లాడిన వాఖ్యలపై చర్యలు తీసుకోవాలంటూ హైకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల ప్రసంగంలో కేసీఆర్ విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని పిటిషన్‌లో పొందుపరిచారు. కేసీఆర్ వ్యాఖ్యల తర్వాతే కాంగ్రెస్ నేతలపై దాడులు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు. ఆ పిటిషన్ గురువారం హైకోర్టులో విచారణకు వచ్చే అవకాశమున్నది.

ఉద్యోగాల కోసం డీవైఎఫ్ఐ 'ఇన్సాఫ్ యాత్ర'

- యువకులు, ప్రజల నుంచి భారీ స్పందన

కోల్‌కతా, బరహంపూర్ : యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల కోసం డెమొక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డీవైఎఫ్ఐ) ఆధ్వర్యాన పశ్చిమ బెంగాల్‌లోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన 'ఇన్సాఫ్ యాత్ర'కు భారీ స్పందన లభిస్తోంది. ఈ యాత్రలో యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి మీనాక్షి ముఖర్జీ, అధ్యక్షులు ధృవజ్యోతి సాహా నాయకత్వాన కూచ్‌బీహార్‌లో ప్రారంభమైన ఈ యాత్ర అలీపుర్ దువార్‌లోని టీ గార్డెన్స్, సిలిగురి టౌన్, ఉత్తర దినాజ్‌పూర్, మాల్దా జిల్లాల మీదుగా సాగింది. ఉత్తర దినాజ్‌పూర్ మాల్దాలోని రాయ్‌గుంగేలో భారీ ర్యాలీలు నిర్వహించారు. మీనాక్షి ముఖర్జీ, ఇతర డివైఎఫ్ఐ నాయకులు ప్రసంగించారు. 13 రోజుల్లో కాలినడకన సుమారు 300 కిలోమీటర్ల మేర ముఖర్జీ యాత్రలో పాల్గొన్నారు. రాష్ట్రప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడంతో యువకులు ఇతర రాష్ట్రాలలో చిన్న ఉద్యోగాల కోసం వలసపోతున్నారని విమర్శించారు. వీరిలో చాలామంది చనిపోతున్నారని, శవపేటికలలో తిరిగి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఉద్యోగాలతోనే ఇలాంటి విషాదాలను నిరోధించవచ్చని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు హక్కుల కోసం కూడా పోరాటం చేస్తున్నారని చెప్పారు. ఫరక్కాలో విద్యుత్ కేంద్రంలోని ఒప్పంద కార్మికుల గురించి ప్రస్తావించారు. 'దేశం, రాష్ట్రంలో జరుగుతున్న అన్ని రకాల అన్యాయాలను ప్రశ్నిస్తున్నాం. జనవరి 7న డీవైఎఫ్ఐ బ్రిగేడ్ ర్యాలీలో ఈ సమస్యలను లేవనెత్తుతాం. టిఎంసి, బీజేపీ ప్రభుత్వాలు చేస్తున్న అన్యాయాలపై డీవైఎఫ్ఐ తన పోరాటాన్ని కొనసాగిస్తుంది' అని ముఖర్జీ స్పష్టం చేశారు. అవినీతి మంత్రులు, నాయకులతో రాష్ట్రంలోని టిఎంసి ప్రభుత్వం ఉందని విమర్శించారు. బీజేపీ మత రాజకీయాలు రాష్ట్రాన్ని వెనక్కి నెడుతున్నాయని డీవైఎఫ్ఐ నాయకులు తెలిపారు.

ఆరోపణలు తీవ్రంగా వున్నాయని బెయిల్ నిరాకరించలేం

- పంజాబ్, హర్యానా హైకోర్టు వ్యాఖ్య

చండీగఢ్ : ప్రాథమిక సాక్ష్యాధారాలతో కూడిన కేసు వుంటే తప్ప, కేవలం తీవ్రమైన ఆరోపణలు వున్న కారణంతో బెయిల్‌ను నిరాకరించలేమని పంజాబ్, హర్యానా హైకోర్టు వ్యాఖ్యానించింది. యుఎపిఎ నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. పాకిస్తాన్‌తో సంబంధాల ప్రాతిపదికన తీవ్రవాద చర్యలకు పాల్పడేందుకు ఆ వ్యక్తి కుట్ర పన్నారనేందుకు ఎలాంటి ప్రాథమిక సాక్ష్యాధారాలతో కూడిన కేసు లేదని కోర్టు పేర్కొంది. యుఎపిఎలో కఠినమైన నిబంధనలు వున్న కారణంగా కోర్టు బాధ్యత మరింత భారంగా మారిందని హైకోర్టు వ్యాఖ్యానించింది. కేవలం ఆరోపణలు తీవ్రంగా వున్నాయనే ఏకైక కారణంతో బెయిల్‌ను నిరాకరించలేమని స్పష్టం చేసింది. 2020లో తనపై నమోదైన కేసులో బెయిల్ ఇవ్వాలని కోరుతూ గురుసేవక్ సింగ్ పెట్టుకున్న పిటిషన్‌పై విచారణ సందర్భంగా కోర్టు పై వ్యాఖ్యలు చేసింది. దేశంలో వివిధ ప్రాంతాల్లో తీవ్రవాద చర్యలకు పాల్పడేందుక కుట్ర పన్నిన ముఠాలో సింగ్ సభ్యుడని పోలీసుల కథనం పేర్కొంటోంది. లూథియానాలోని ఐఐఎఫ్ఎల్ గోల్డ్ లోన్ బ్రాంచ్‌లో 30కిలోల బంగారాన్ని సింగ్ తాను కలిసి దోచుకున్నామంటూ మరో సహ నిందితుడు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను కూడా పోలీసులు అందజేశారు. 2020 జులై నుండి సింగ్ కస్టడీలో వున్నాడని, 38మంది సాక్షుల్లో కేవలం ఒక్కరినే ఇప్పటివరకు విచారించారని, పైగా ఈ కేసులో రికవరీ ఏమీ జరగలేదని కోర్టు పేర్కొంది.

కాంగ్రెస్‌పై ప్రజల ఆగ్రహం : మోడీ

బీజేపీకే ఓటు వేయాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ : కాంగ్రెస్ వంశపారంపర్య, ప్రతికూల రాజకీయాలపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. అభివృద్ధి కోసం బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో చివరి దశ, మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి బుధవారం చివరి రోజు నేపథ్యంలో ప్రధాని మోడీ ఈ విజ్ఞప్తులు చేశారు. 'ప్రజలు నమ్ముతున్నది బీజేపీ సుపరిపాలననే తప్ప కాంగ్రెస్ బూటకపు వాగ్దానాలను కాదు' అని మోడీ తెలిపారు. 'ఛత్తీసడ్‌గఢ్‌లో త్వరలో ఏర్పాటయ్యే బీజేపీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను, రాష్ట్ర శ్రేయస్సును నెరవేరుస్తుందని నేను హామీ ఇస్తున్నాను' అని మోడీ పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ ప్రజలు డబుల్ ఇంజిన్ ప్రభుత్వ ప్రయోజనాలను చూశారని, దాని అవసరాన్ని తెలుసుకున్నారని మోడీ చెప్పారు. కాంగ్రెస్ నెగిటివ్ రాజకీయాలపై మధ్యప్రదేశ్ ప్రజల తీవ్ర కోపాన్ని బహిరంగ సభల్లో చూశానని మోడీ అన్నారు.

ప్రతిభలో పోటీతత్వం ఏది?

బ్రిక్‌లో 103వ ర్యాంకుకు పడిపోయిన భారత్

న్యూఢిల్లీ : ప్రతిభలో పోటీతత్వానికి సంబంధించిన అంతర్జాతీయ సూచికలో మన దేశం స్థానం మరింత దిగజారింది. బ్రిక్ సభ్య దేశాలకు సంబంధించినంత వరకూ పది సంవత్సరాల్లో ఎన్నడూ లేనంతగా ఈ నెల ప్రారంభంలో 83వ ర్యాంకు నుండి 103వ ర్యాంకుకు పడిపోయింది. మొత్తం 134 బ్రిక్ సభ్య దేశాల తాజా ర్యాంకులను ప్రకటించారు. అల్జీరియా 102వ స్థానంలో, గౌటెమాలా 104వ ర్యాంకులో ఉండగా మన దేశం వాటి మధ్యలో స్థానాన్ని పొందింది. ఈ మూడు దేశాలనూ దిగువ మధ్య తరగతి ఆదాయం కలిగిన దేశాలుగా పరిగణించారు. భారత్ కంటే ర్వాండా, పరాగ్వే, తునీసియా, నమీబియా, బొలీవియా, ఘనా, ఎల్ సాల్వెడార్, గాంబియా, కెన్యా, మొరాకో, ఎస్వతిని దేశాలు మంచి ర్యాంకులు పొందాయి. ప్రతిష్టాత్మక బిజినెస్ స్కూల్స్ ఐఎన్ఎస్ఈఏడీ ఈ సూచికను రూపొందించింది. బ్రిక్ దేశాల్లో చైనా 40వ ర్యాంకుతో అగ్ర స్థానంలో నిలవగా రష్యా 52వ ర్యాంకులో, దక్షిణాఫ్రికా 68వ ర్యాంకులో, బ్రెజిల్ 69వ ర్యాంకులో ఉంది.

2020 వరకూ మన దేశం ప్రతిభకు సంబంధించిన పోటీతత్వంలో మంచి ర్యాంకింగ్‌లోనే కొనసాగింది. ఆ తర్వాత వరుసగా మూడేళ్ల పాటు అది తగ్గుతూ వస్తోంది. బ్రిక్ దేశాలను కలుపుకొని మొత్తంగా చూస్తే సింగపూర్, స్విట్జర్లాండ్, అమెరికా మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. తొలి 25 ర్యాంకింగుల్లో యూరోపియన్ యూనియన్ దేశాల ఆధిపత్యమే కన్పించింది. తొలిసారి మొదటి 25 స్థానాల రేసు నుండి జపాన్ వైదొలిగింది. ఆ స్థానంలో దక్షిణ కొరియాకు చోటు దక్కింది.

వినోద్ అదానీకి సైప్రస్ 'గోల్డెన్ పాస్‌పోర్ట్'

66 మంది భారతీయులకు మంజూరు

న్యూఢిల్లీ : 2014-20 మధ్య కాలంలో 66 మంది భారతీయులు సైప్రస్ పాస్‌పోర్టులు పొందగలిగారు. మూడు నెలల నుండి ఏడాది కాలపరిమితి వరకూ వీరికి పాస్‌పోర్టులు మంజూరయ్యాయి. గోల్డెన్ పాస్‌పోర్ట్ పథకంలో భాగంగా వీరికి వాటిని మంజూరు చేశారు. సైప్రస్ పెట్టుబడి కార్యక్రమంగా పిలిచే గోల్డెన్ పాస్‌పోర్ట్ పథకాన్ని 2017లో ప్రారంభించారు. దీని ప్రకారం ఆర్థికంగా సంపన్నులైన వ్యక్తులకు సైప్రస్ పౌరసత్వం లభిస్తుంది. తద్వారా వారు ఆ దేశంలో ప్రత్యక్ష విదేశీ పెట్టుబడులు పెట్టవచ్చు. గోల్డెన్ పాస్‌పోర్ట్ పొందిన వారిలో గౌతమ్ అదానీ సోదరుడు వినోద్ అదానీ కూడా ఉన్నారు. హిండెన్‌బర్గ్ రిసెర్చ్ విచారణలో ఈయన పేరు బయటపడిన విషయం తెలిసిందే. బురప్ హోల్డింగ్స్ లిమిటెడ్ ఛైర్మన్, వ్యవస్థాపకుడు పంకజ్ ఓస్వాల్, రియల్ ఎస్టేట్ వ్యాపారి సురేంద్ర హీరానందని కూడా గోల్డెన్ పాస్‌పోర్టులు పొందారు. అయితే ఈ పథకాన్ని సైప్రస్ రద్దు చేసింది. 2020 నవంబర్ 1వ తేదీ నుండి దరఖాస్తుల స్వీకరణను నిలిపివేసింది. పెండింగులో ఉన్న దరఖాస్తులను మాత్రం పరిశీలించింది. 2021 జూన్ 9 నుండి ఆ పనిని కూడా ఆపేసింది. ఈ పథకం దుర్వినియోగం అవుతోందని, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు, సందేహాస్పద స్వభావం కలిగిన వారు, రాజకీయ ప్రముఖులకు సైప్రస్ పాస్‌పోర్టులు మంజూరు చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి.

దీంతో ఈ పథకాన్ని రద్దు చేశారు. 83 మంది పేర్లను సమీక్షిస్తున్నారని, వారి పాస్‌పోర్టులు రద్దయ్యే అవకాశం ఉన్నదని తెలుస్తోంది. వీరిలో ఎక్కువ మంది అంతకుముందు రష్యా పౌరులు. వారు తప్పుడు స్టేట్‌మెంట్లు ఇచ్చినందున పాస్‌పోర్టులు రద్దు చేయవచ్చునని ఓ ఆంగ్ల పత్రిక తెలిపింది. అయితే ఎంతమంది పౌరసత్వాలు రద్దవుతాయో సైప్రస్ ప్రభుత్వం అధికారికంగా వెల్లడించలేదు.

గాజాలో పిల్లలను చంపడం ఆపాలి : ట్రూడో

గాజా : గాజాలో చిన్న పిల్లలు, మహిళలపై జరుగుతున్న హత్యాకాండ వెంటనే ఆపాలంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. చిన్నారుల మరణాలు, మహిళల కన్నీళ్లను టీవీల్లో, సోషల్ మీడియాలో ప్రపంచమంతా చూస్తున్నదని వ్యాఖ్యానించారు. వైద్యులు, బాధితులు మాట్లాడుతున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్న విషయాన్ని ట్రూడో గుర్తుచేశారు.

తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు.. కన్న బిడ్డలను కోల్పోయిన తల్లిదండ్రులు, చావు సమీపంలోకి వెళ్లి బతికి బయటపడ్డ బాధితుల అనుభవాలు హృదయవిదారకంగా ఉన్నాయని చెప్పారు. గాజాలో పిల్లల మరణాలను వెంటనే ఆపాల్సిన అవసరం ఉందంటూ ట్రూడో పరోక్షంగా ఇజ్రాయెల్ పై వ్యాఖ్యలు చేశారు.

ఎన్నికలకు ముందే మరణించిన కాంగ్రెస్ అభ్యర్థి

జైపూర్ : రాజస్థాన్‌లో ఎన్నికలకు 10 రోజుల ముందు కాంగ్రెస్ అభ్యర్థి గుర్మీత్ సింగ్ కునార్ (75) మరణించారు. కూన్ కరణ్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. కూనర్ ప్రచారంలో ఉండగా అకస్మాత్తుగా ఆరోగ్యం క్షీణించడంతో ఢిల్లీలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో చేరారు. నవంబర్ 4న ఆయన నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పుడు ఈ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. గుర్మీత్ సింగ్ కూడా కరణ్‌పూర్ నుంచి ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే. 2018 ఎన్నికల్లో గెలిచి మంత్రి అయ్యారు.

FLORA CORPORATION LIMITED

Registered Office: Plot No.57, Text Book Colony, Secunderabad, Hyderabad Telangana- 500009
E.mail : csfloracorp@gmail.com Website: floracorp.in
CIN:L01403TG1988PLC154725

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం/ అర్థ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(మొత్తం రూ.లక్షల్లో)

	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30/09/2023 ఆడిట్‌చేయనివి	గత సంవత్సరంలో ముగిసిన సంబంధిత త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన కాలవ్యవధి కొరకు సంవత్సరం నుండి తేది 30.09.2023 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	3,400.92	69.57	3,909.22
2	కాలవ్యవధి కొరకు కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	44.4	-32.34	48.53
3	కాలవ్యవధి కొరకు పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	44.4	-32.34	48.53
4	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	46.12	-30.62	37.84
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంబైనింగ్ లాభం/(నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత)	46.12	-30.62	37.84
6	ఈక్విటీ వాటా మూలధనం	873.39	873.39	873.39
7	గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)			-440.3
8	వాటా ఒక్కింటికి రాబడులు (రూ. 10/- చొప్పున)			
	ఎ) బేసిక్:	0.53	-0.35	0.43
	బి) డైల్యూటెడ్:	0.53	-0.35	0.43

గమనిక: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేయబడిన త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మేట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజిల వెబ్‌సైట్ల వద్ద అందుబాటులో ఉంటాయి.

For Flora Corporation Limited
సం/-
పూర్తి-కాలిక డైరెక్టర్ & సిఎఫ్ఓ
DIN: 02120813

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

ADROIT INFOTECH LIMITED

CIN: L72300TG1990PLC011129
Registered office: Plot No. 7A, MLA Colony, Road No.12, Banjara Hills, Hyderabad - 500 034
Tel: +91-40-23552284/85/86, Fax: +91-40-233552283,www.adroitinfotech.com, e-mail : cs@adroitinfotech.com

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం/అర్థ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(పూర్తి మొత్తం భారతీయ రూపాయలు లక్షల్లో, షేర్‌డాటా మినహా)

క్ర. సం	వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 30-09-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30-06-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30-09-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సం॥నికి 30-09-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సం॥నికి 30-09-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31-03-2023 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30-09-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30-06-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30-09-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సం॥నికి 30-09-2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సం॥నికి 30-09-2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31-03-2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం	161.66	125.99	140.39	287.66	255.12	560.20	415.37	597.64	654.29	1,013.01	1,239.75	2,271.93
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటలంకు ముందు)	36.31	23.18	51.34	59.49	75.59	85.86	(123.64)	48.05	264.12	(75.59)	480.32	388.51
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంలతరువాత)	36.31	23.18	51.34	59.49	75.59	85.86	(123.64)	48.05	264.12	(75.59)	480.32	388.51
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంల తరువాత)	39.94	23.53	53.29	63.47	77.54	138.08	(72.44)	43.43	238.71	(29.02)	454.91	378.33
5	కాలవ్యవధి కొరకు సమగ్ర ఆదాయం (కంప్రైజింగ్ లాభం/నష్టం) కాలవ్యవధి కొరకు (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్నుతర్వాత)	39.94	23.53	53.29	63.47	77.54	138.16	(72.44)	43.43	238.71	(29.02)	454.91	378.41
6	రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వ్ మినహాయించి) ఆడిట్ చేసిన బ్యాలన్స్ షీట్‌లో గత సంవత్సరం పేర్కొన్న విధంగా	-	-	-			(687.10)	-	-			-	(585.47)
7	ఈక్విటీ వాటా మూలధనం	2,112.29	2,026.74	1,826.74	2,069.51	1,826.74	1,901.81	2,112.29	2,026.74	1,826.74	2,069.51	1,826.74	1,901.81
8	వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ రూ.10/- చొప్పున)												
	1. బేసిక్	0.19	0.12	0.29	0.31	0.42	0.73	(0.34)	0.21	1.31	(0.14)	2.49	1.99
	2. డైల్యూటెడ్	0.19	0.12	0.29	0.31	0.42	0.73	(0.34)	0.21	1.31	(0.14)	2.49	1.99

ముఖ్యాంశాలు:
సెబీ (లిస్టింగ్ మరియు అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలు చేయబడిన 30, సెప్టెంబర్,2023తో ముగిసిన త్రైమాసికం కాలపరిమితికి సంబంధించి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. ముగిసిన త్రైమాసికం మరియు అర్థ సంవత్సరానికి సంబంధించి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్లు (ఫైలింగ్ యొక్క యుఆర్ఎల్: www.bseindia.com మరియు www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (https://www.adroitinfotech.com/investors.html) పై అందుబాటులో ఉంటాయి.

గమనికలు:
1. 30, సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికానికి పై ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించిన&సిఫారసుచేసిన తరువాత 14, నవంబర్, 2023న నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో రికార్డుపైకి తీసుకోబడినవి.
2. 30, సెప్టెంబర్,2023తో ముగిసిన త్రైమాసికం/ అర్థ సంవత్సరం కాలానికి ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలను ప్రచురించుటకు గ్రూప్ ఎంచుకుంది, ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాలను ఇన్వెస్టర్లు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.adroitinfotech.com నందు చూడవచ్చును.
3. సెగ్మెంట్ రిపోర్టింగ్- సోల్ బిజినెస్ సెగ్మెంట్
ఇండ్ ఏఎస్ 108-ఆపరేటింగ్ సెగ్మెంట్స్‌లో వివరించినట్లు "మేనేజ్‌మెంట్ అప్రోచ్"పై ప్రాతిపదికన ఉంది, కంపెనీ సోల్ బిజినెస్ సెగ్మెంట్‌గా ఏదైతే మేనేజ్‌మెంట్ గుర్తించి ఐటి/ ఐటి ఆధారిత సపోర్టు సర్వీసుల యొక్క వ్యాపారంలో ప్రాథమికంగా నిర్వహిస్తున్నది. కావున, దాని అనుసరించి సెగ్మెంట్-వారీగా సమాచారం డిస్‌క్లోజర్ అవసరం లేదు, ఏర్పాటు చేయబడలేదు.
4. గత కాలవ్యవధి/సంవత్సరం కొరకు అంకెలు అవసరమైనచోట రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.
5. తేది:7, ఆగస్టు,2023 నాటి ప్రిఫరెన్షియల్ అలాట్‌మెంట్‌లో 14,00,000 (పద్నాలుగు లక్షలు) ఈక్విటీ వాటాలను కంపెనీ/ హోల్డింగ్ కంపెనీ కేటాయించింది. సదరు వాటాలు ట్రేడింగ్ ఆమోదం నిమిత్తం స్టాక్ ఎక్స్ఛేంజిలు (బిఎస్ఇ/ఎన్ఎస్ఇ) నుండి ఆమోదం కొరకు పెండింగ్‌లో కలవు. కంపెనీ యొక్క వాటా ఒక్కింటికి రాబడుల నిమిత్తం సదరు వాటాలు దామాషా ప్రతిపాదికన పరిగణలోకి తీసుకోబడినవి.
6. సోషల్ సెక్యూరిటీ, 2020 పై కోడ్ (ది కోడ్) చట్టం చేయబడినది, అది గ్రూప్‌చే చేసిన ఎంప్లాయి సంబంధిత కాంట్రీబ్యూషన్స్‌ను ప్రభావితం చేయవచ్చును. మార్పు వర్తించే ప్రభావవంతమైన తేది ఇంకా తెలియజేయబడలేదు. కార్మిక & ఉపాధి మంత్రిత్వశాఖ (ది మినిస్ట్రీ) వారు కోడ్ కొరకు డ్రాఫ్ట్ రూల్స్‌ను 13 నవంబర్, 2020 తేదీన విడుదల చేసింది. గ్రూప్ దీని మూల్యాంకనాన్ని పూర్తిచేస్తుంది మరియు కోడ్ ప్రభావవంతంగా & సంబంధిత రూల్స్ ప్రచురించబడిన కాలంలో దాని ఆర్థిక ఫలితాలపై తగిన ప్రభావాన్ని చూపుతుంది.

బోర్డు కొరకు మరియు తరఫున
ADROIT INFOTECH LIMITED
సం/-
ఎస్. సుధాకిరణ్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN:01436242

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

SESHACHAL TECHNOLOGIES LIMITED.

Registered Office: Plot No.57, Text Book Colony, Secunderabad, Hyderabad Telangana- 500009
E.mail : info@seshachal.com Website: www.seshachal.com CIN:L72200TG1994PLC154733

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం/ అర్థ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(మొత్తం రూ.లక్షల్లో)

	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	గత సంవత్సరంలో ముగిసిన సంబంధిత త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన కాలవ్యవధి కొరకు సంవత్సరం నుండి తేది 30.09.2023 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	1745.65	2088.45	3,114.03
2	కాలవ్యవధి కొరకు కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	4.85	24.38	14.74
3	కాలవ్యవధి కొరకు పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	4.85	24.38	14.74
4	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	3.63	18.91	11.04
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంబైనింగ్ లాభం/(నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత)	3.63	18.91	11.04
6	ఈక్విటీ వాటా మూలధనం	69.43	69.43	69.43
7	గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)			37.49
8	వాటా ఒక్కింటికి రాబడులు (రూ. 10/- చొప్పున)			
	ఎ) బేసిక్:	0.52	2.72	1.59
	బి) డైల్యూటెడ్:	0.52	2.72	1.59

గమనిక: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ & డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేయబడిన త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మేట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజిల వెబ్‌సైట్ల వద్ద అందుబాటులో ఉంటాయి.

SESHACHAL TECHNOLOGIES LIMITED
సం/-
రాజేష్ గాంధీ
Director- DIN: 02120813

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

SoftSol India Limited

Regd. Off: Plot No. 4, Software units layout, Cyberabad, Hyderabad-500 081- India, T:+91(40)- 42568500, E: cs@softsol.com, URL: www.softsolindia.com, CIN:L72200TG1990PLC011771

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన అర్థ సంవత్సరం కొరకు ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు

పార్ట్-1 (రూపాయలు లక్షల్లో ఇపిఎస్ మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	30.06.2023 (ఆడిట్‌చేయనివి)	30.09.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్థ సం॥నికి 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	30.09.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సం॥నికి 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	30.06.2023 (ఆడిట్‌చేయనివి)	30.09.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్థ సం॥నికి 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	30.09.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సం॥ 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	575.28	654.03	849.38	1,229.31	1,672.95	3,152.52	1,764.44	1,900.13	2,145.61	3,664.57	4,458.79	8,259.37
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	236.55	268.53	286.86	505.08	514.13	1,184.62	377.04	308.79	(229.41)	685.83	(1,905.24)	270.66
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	236.55	268.53	286.86	505.08	514.13	1,184.62	377.04	308.79	(229.41)	685.83	(1,905.24)	270.66
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	152.26	201.40	220.42	353.66	385.60	605.47	292.55	241.66	(302.78)	534.21	(2,042.38)	7.98
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్నుతరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	97.85	190.34	497.39	288.19	925.18	1,211.98	(355.71)	778.00	24.82	422.29	1,349.29	(73.13)
6	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ. 10/- చొప్పున)	1,517.77	1.517.77	1,723.65	1,517.17	1,723.65	1,517.77	1,517.77	1,517.77	1,723.65	1,517.77	1,723.65	1,517.77
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)												
8.	సెక్యూరిటీ ప్రీమియం ఖాతా	3,093.01	3,093.01	6,701.14	3,093.01	6701.14	3,093.01	3,093.01	3,093.01	6701.14	3,093.01	6701.14	3,093.01
9.	నికర విలువ	13,611.18	13,513.33	17,142.32	13,611.18	17,142.32	13,323.00	15,152.50	15,506.79	17,244.08	15,152.50	17,244.08	14,728.80
10.	చెల్లించిన క్యాపిటల్/ బాకీపడిన డెట్	1,517.77	1,517.77	1,723.65	1,517.77	1,723.65	1,517.77	1,517.77	1,517.77	1,723.65	1,517.77	1,723.65	1,517.77
11.	ఔట్‌స్టాండింగ్ రిడీమబుల్ ప్రిఫరెన్స్ షేర్స్	-	-	-			-	-	-	-	-	-	-
12.	డెట్/ ఈక్విటీ రేషో	-	-	-			-	0.06	0.06	0.09	0.04	0.09	0.09
13.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)-రెండు- బేసిక్& డైల్యూటెడ్ (రూ.)	1.03	1.36	1.31	2.40	2.29	4.10	1.98	1.64	(1.80)	3.62	(12.13)	0.05
14.	క్యాపిటల్ రిడెంప్షన్ రిజర్వు	386.40	386.40	386.40	386.40	386.40	386.40	386.40	386.40	386.40	386.40	386.40	386.40
15.	డిబెంచర్ రిడెంప్షన్ రిజర్వు	-	-	-	-		-	-	-	-	-	-	-
16	డెట్ సర్వీస్ కవరేజ్ రేషియో	-	-	-	-		-	-	-	-	-	-	-
17.	ఇంట్రెస్ట్ సర్వీసు కవరేజ్ రేషియో	-	-	-	-		-	34.06	34.06	2.62	39.11	2.62	2.62

గమనిక:
(1) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బాంబే స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.softsolindia.com పై అందుబాటులో ఉంటాయి.
(2) పై పేర్కొన్న ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు బోర్డు యొక్క ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14 నవంబర్, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
(3) ఈ నివేదిక అనునవి కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద నిర్దేశించిన కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 (ఐఎన్‌డి ఏఎస్) మరియు ఇతర గుర్తించబడిన అకౌంటింగ్ ప్రాక్టీసెస్ మరియు ఎక్స్‌టెండ్ వర్తించు పాలసీలతో అనుసరించి తయారు చేయబడినవి. 1 ఏప్రిల్, 2017 (ట్రాన్సిషన్ తేది.1 ఏప్రిల్, 2016) నుండి ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్)ను కంపెనీ ఆమోదించింది.
(4) కంపెనీ యొక్క కోటేస్ సాఫ్ట్‌సోల్ లిమిటెడ్ పూర్తి స్వంతమైన సబ్సిడరీలు మరియు సాఫ్ట్‌సోల్ రిసోర్స్ ఐఎన్‌సి యొక్క 30 సెప్టెంబర్, 2023తో ముగిసిన అర్థ సంవత్సరానికి కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలతోకలిపి ఉన్నాయి.
(5) 30 సెప్టెంబర్, 2023తో ముగిసిన అర్థ సంవత్సరానికి పై ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పరిమిత సమీక్షను చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు మరియు వారి రిపోర్టును బోర్డు ముందు ఉంచడమైనది.

For Softsol India Limited
భాస్కర్ రావు మదాల
పూర్తికాలపు డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

BLUE CLOUD SOFTECH SOLUTIONS LIMITED

Regd Office: Plot No. 38, 5th Floor Software Units Layout, Hitech City, Madhapur, Hyderabad, Telangana, India, 500081 CIN: L72200TG1991PLC013135

Extract of Unaudited Standalone & Consolidated Financial Results for the Quarter / Half Year Ended 30.09.2023

(Rs in Lakhs except for EPS)

S. No	Particulars	Standalone Quarter Ended 30.09.2023 Unaudited	Quarter Ended 30.09.2022 Unaudited	Half Year Ended 30.09.2023 Unaudited	Year Ended 31.03.2023 Audited	Consolidated Quarter Ended 30.09.2023 Unaudited	Quarter Ended 30.09.2022 Unaudited	Half Year Ended 30.09.2023 Unaudited	Year Ended 31.03.2023 Audited
1	Total Income from Operations (net)	4018.49	10.00	7,472.73	2,918.67	8687.29	-	12,141.53	-
2	Net Profit /(Loss) for the period (before tax, Exceptional and exordinary items)	108.77	0.82	218.37	89.79	294.51	-	404.11	-
3	Net Profit/(loss) for the period before tax (after Exceptional and Exordinary items)	108.77	0.82	218.37	89.79	404.11	-	404.11	-
4	Net Profit /(Loss) for the period after tax (after exceptional and Exordinary items)	76.50	0.61	157.62	66.48	262.25	-	343.36	-
5	Total comprehensive income for the period [comprising Profit/(loss) for the period(after tax) and other comprehensive income (after tax)]	78.13	0.61	159.09	66.28	260.62	-	344.84	-
8	Earning per share								
	Basic EPS (Rs.)	0.05	0.001	0.19	0.11	0.16	-	0.21	-
	Diluted EPS (Rs.)	0.05	0.001	0.19	0.11	0.16	-	0.21	-

Note: The above is an extract of ther detailed format of quarterly Financial results ended on 30.09.2023 files with the stock exchanges unser regulation 33 of SEBI (LODR) regulations, 2015.The full format of the Quarter ended on 30.09.2023 are available on the BSE Limited (BSE) website (www.bseindia.com) and on company's website (www.bluecloudsoftech.com).

For BLUE CLOUD SOFTECH SOLUTIONS LIMITED
sd/-
(Manoj Sandilya Telakapalli)
CFO & Director
DIN: 09630299

Place : Hyderabad
Date : 14/09/2023

VARIMAN GLOBAL ENTERPRISES LIMITED

CIN:L67120TG1993PLC016767
Regd. Office:1-2-217/10, 3rd and 4th Floor, Gagan Mahal, Domalguda, Hyderabad – 500029, Telangana, Website: www.varimanglobal.com

30.09.2023తో ముగిసిన త్రైమాసికం/ అర్థ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(మొత్తం భారతీయ రూపాయలు రూ.లక్షల్లో ఇపిఎస్‌ను మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సంవత్సరానికి 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సంవత్సరానికి 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సంవత్సరానికి 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్థ సంవత్సరానికి 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్‌ల నుండి మొత్తం ఆదాయం	1,754.48	677.69	1,067.43	3,413.61	2,465.96	5,246.53	3,442.29	2,642.89	2,815.81	6,809.24	6,085.18	12,007.64
2	పూర్తి వ్యయాలు	1,536.54	763.02	1,041.10	3,271.36	2,299.56	5,087.01	3,200.68	2,675.30	2,778.23	6,638.88	5,875.98	11,777.46
3.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల &/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	217.94	(51.53)	26.33	142.25	166.40	159.52	241.61	(32.41)	37.58	170.36	209.20	230.18
4.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	217.94	(51.53)	26.33	142.25	166.40	159.52	241.61	(32.41)	37.58	170.36	209.20	230.18
5.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	211.05	(51.11)	20.58	106.78	129.79	127.62	209.97	(37.38)	31.64	130.21	172.59	182.08
6.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైజింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	211.05	(51.11)	20.58	106.78	129.79	127.62	209.97	(37.38)	31.64	130.21	172.59	182.08
7.	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (వాటాకు రూ.1/- చొప్పున)	1,945.81	1799.25	1,816.75	1,816.75	1,945.81	1,799.25	1,945.81	1799.25	1,816.75	1,816.75	1,945.81	1,799.25
8.	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)												
	1. బేసిక్	0.11	(0.05)	0.11	0.59	0.07	0.07	0.11	(0.02)	0.02	0.07	0.09	1.01
	2. డైల్యూటెడ్	0.11	(0.05)	0.11	0.59	0.07	0.07	0.11	(0.02)	0.02	0.07	0.09	1.01

గమనిక:
1. పై ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.11.2023న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి, చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్షకు లోబడి ఉన్నాయి.
2. ప్రస్తుత కాలవ్యవధి కొరకు ఆదాయ పన్ను/ వ్యత్యాస పన్ను లయబిలిటీస్ ఏవేని ఉన్నచో, సంవత్సరపు చివరన నిర్ణయించబడును.
3. గత సంవత్సరం/ త్రైమాసికపు అంకెలు అనునవి ప్రస్తుత కాలవ్యవధి తోవాటిని పోల్చుటకు అవసరమైనచోట రీ-గ్రూప్ చేయబడినవి.
4. కంపెనీకి సెగ్మెంట్ రిపోర్టింగ్ వర్తించదు.

For Variman Global Enterprises Limited
సం/-
డి. శేంష్
మేనేజింగ్ డైరెక్టర్
DIN : 01999844

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

కేసీఆర్ పాలనలో నియామకాల అంశం పక్కకు

- ఏ పార్టీ అధికారంలోకొచ్చినా నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి : ప్రొఫెసర్ హరగోపాల్
- గన్‌పార్కు నుంచి నిరుద్యోగ చైతన్య యాత్ర ప్రారంభం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేసీఆర్ పాలనలో ఉద్యమ నినాదమైన నియామకాల అంశం పక్కకుపోయిందని ప్రొఫెసర్ హరగోపాల్ విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఒక భాగం మాత్రమేననీ, ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఉద్యోగ నియామకాల ప్రక్రియను సరైన పద్ధతిలో చేపట్టి యువతకు భవిష్యత్ చూపాలని కోరారు. బుధవారం హైదరాబాద్‌లోని గన్‌పార్కులోని అమరవీరుల స్థూపం దగ్గర నుంచి నిరుద్యోగ చైతన్య బస్సు యాత్రను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ.."నీళ్లు, నిధులు, నియామకాలు తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష అని జయశంకర్ సార్ పదేపదే చెప్పేవారు. అది ఇంకా నెరవేరలేదు. ఉద్యమ నినాదమైన ఉద్యోగ నియామకాల ఆకాంక్ష నెరవేరుతుందని తెలంగాణ యువత కేసీఆర్‌ను నమ్మి గెలిపించింది. రెండోసారైనా నెరవేర్చకపోడా? అనే ఆశతో మళ్లీ గెలిపించింది. కానీ, పదేండ్లలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఉద్యోగ ప్రకటనలు ఆశించినంతగా జరగలేదు. సిటీ లైబ్రరీ, సుందరయ్య విజ్ఞాన కేంద్రం లైబ్రరీ, అశోక్‌నగర్ హాస్టళ్లల్లో వేలాది మంది పోటీపరీక్షల కోసం కష్టపడుతున్నారు. ప్రభుత్వమేమో నోటిఫికేషన్లను సరిగా వేయడం లేదు. వేసినా పరీక్ష పత్రాలు లీకవుతున్నాయి. అనేక అవకతవకలు జరిగాయి. ఉద్యోగాలు అమ్ముకున్నారనే ఆరోపణలూ వస్తున్నాయి. ఇది ఆందోళనకరం. ప్రజాసమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలనూ ఎండగట్టాలని సూచించారు. ప్రొఫెసర్ పీఎల్. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ..ప్రజావ్యతిరేక పాలన రాష్ట్రంలో నడుస్తున్నదన్నారు. రాష్ట్రంలో నాలుగు వేల పాఠశాలలను మూసివేయడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.



ప్రభుత్వ విద్యా, వైద్య రంగాలు నిర్వీర్యమైపోయాయని వాపోయారు. 33 జిల్లాల ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో 3 లక్షల పోస్టులు ఇంకా భర్తీ చేయాల్సి ఉందన్నారు. ఏబీసీసీ మీడియా ఇన్‌చార్జి అజయ్ మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రతి ఇంట్లోనూ ఓ నిరుద్యోగి ఉన్నారనీ, వారంతా తలుసుకుంటే కేసీఆర్ ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై లక్షా 30 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన కేసీఆర్ ప్రభుత్వం 25 లక్షలకుపైగా ఉన్న నిరుద్యోగుల సమస్య పరిష్కారం ఎందుకు దృష్టి సారించడం లేదని ప్రశ్నించారు. దేశంలోనే తెలంగాణలో అత్యధిక నిరుద్యోగముందని చెప్పారు. ఈ యాత్రకు కమ్యూనిస్టు పార్టీలు, కాంగ్రెస్ మద్దతు ఇచ్చాయని తెలిపారు. రియాజ్ మాట్లాడుతూ..ఈ యాత్రకు తాను కన్వీనర్‌గా, రెండు బస్సు యాత్రలకు లీడర్లుగా సలీంపాషా, అరుణకుమార్ ఉంటారని తెలిపారు.

ఉత్తర, తెలంగాణ జిల్లాల్లో రెండు యాత్రలు 100 నియోజకవర్గాల్లో పర్యటిస్తాయన్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ మాట్లాడుతూ..విద్యార్థుల చావులను రాష్ట్ర ప్రభుత్వం రాజకీయం చేస్తూ వారిపై లేనిపోని నిందలు మోపుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అదనపు పోస్టులు క్రియేట్ చేస్తామని చెప్పారు. ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించి నోటిఫికేషన్..పరీక్ష..రిజల్ట్...నియామక పత్రాల అందజేతను నిర్దిష్ట కాలంలో టైం ప్రకారం పూర్తిచేస్తామని హామీనిచ్చారు.

బామ్నోలి భూసేకరణ అక్రమాలపై నివేదికను ఎల్‌జీకి పంపిన కేజ్రీవాల్

న్యూఢిల్లీ : బామ్నోలి భూ సేకరణ వ్యవహారంలో విజిలెన్స్ మంత్రి నివేదికను ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె. సక్సేనాకు పంపినట్టు సంబంధిత వర్గాలు బుధవారం తెలిపాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నరేష్‌కుమార్‌కు నేరంలో భాగం ఉందని పేర్కొంటూ విజిలెన్స్ మినిస్టర్ అతిషి ఈ నివేదికను కేజ్రీవాల్‌కు సమర్పించారు.

కౌన్ బనేగా ఎమ్మెల్యే..?

కంచుకోటలో ఎర్రజెండా రెపరెపలు

- భద్రాచలం నియోజకవర్గంలో ముక్కోణపు పోటీ



నవతెలంగాణ-వెంకటాపురం

ప్రజా బలంతో సీపీఐ(ఎం) దూసుకుపోతుంటే.. ధన బలంతో ఎట్లాగైనా సీటు సాధించాలని గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోరు భద్రాచలం నియోజకవర్గంలో నువ్వా నేనా అన్నట్టు సాగుతోంది. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు బీసీ, దళితబంధు కమీషన్లు శాపంలా మారాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. మొత్తం మీద భద్రాచలం నియోజకవర్గంలో ముక్కోణపు పోరు నడుస్తోంది.

భద్రాచలం నియోజకవర్గం పేరు చెబితే సీపీఐ(ఎం) కంచుకోట అని గుర్తుకు వస్తుంది. 1978 నుంచి 1983 వరకు ముర్ల ఎర్రయ్య రెండు సార్లు, 1985 నుంచి 1994 వరకు మూడు పర్యాలు కుంజా బొజ్జి, 1999, 2004, 2014లో సున్నం రాజయ్య హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా సీపీఐ(ఎం) నుంచి ప్రాతినిధ్యం వహించారు. రాష్ట్ర విభజనలో భాగంగా పట్టున్న చింతూరు, కూనవరం, వీఆర్కేపురం, భద్రాచలం రూరల్ మండలాలు ఆంధ్రాలోకి వెళ్లాయి. కుంజా బొజ్జి, సున్నం రాజయ్య వారసునిగా సీపీఐ(ఎం) నుంచి పోటీలో ఉన్న కారం పుల్లయ్యకు ఉద్యమాల చరిత్ర ఉంది. గిరిజన సంఘం నాయకునిగా, పోలవరం, పోడుభూములపై చేపట్టిన పోరాటాలు కలిసి వచ్చే అంశాలు. భద్రాచలం నియోజకవర్గంలో 1952 నుంచి 2018 వరకు జరిగిన ఎన్నికల్లో 5 సార్లు కాంగ్రెస్ అభ్యర్థులే గెలుపొందారు. 1957లో పీవీ రావు, 1967లో కన్నయ్య దొర, 1972లో రామచంద్రయ్య, 2009లో కుంజా సత్యవతి, 2018లో పొడెం వీరయ్య గెలుపొందారు. కాగా, దళితబంధు ఎంపికలో కమీషన్ల పర్వం బీఆర్ఎస్‌కు ప్రతికూల అంశంగా మారింది.

గులాబీ తహతహ..

తెలంగాణ ఆవిర్భవించిన నాటి నుంచి భద్రాచలం గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలని బీఆర్ఎస్ పార్టీ తహతహలాడుతున్నా నేటికీ సాధ్యం కాలేదు. 2014లో మానే రామకృష్ణను బరిలో నిలిపినా కనీసం పోటీ కూడా ఇవ్వని పరిస్థితి. 2018లో బీఆర్ఎస్ నుంచి బరిలో ఉన్న డా॥తెల్లం వెంకట్రావు.. పొడెం వీరయ్యపై 11 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. 2023లోనూ తిరిగి వెంకట్రావు టిక్కెట్ దక్కించుకున్నారు. అయితే అంతర్గత కుమ్ములాటలో బలమైన బీసీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో వారి ప్రభావం ఏ మేరకు ఉంటుందనేది బీఆర్ఎస్ పార్టీలో చర్చ నడుస్తోంది. మూడు పార్టీల మధ్య పోరు రసవత్తరంగా ఉంది.

కాంగ్రెస్‌కు అనిల్ కుమార్ రాజీనామా

- త్వరలో భవిష్యత్తు కార్యాచరణ ప్రకటిస్తానని వెల్లడి



నవతెలంగాణ-రామచంద్రాపురం

ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి గాలి అనిల్ కుమార్ కాంగ్రెస్ పార్టీకి బుధవారం రాజీనామా చేశారు. మరో రెండు రోజుల్లో తమ కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురం పట్టణంలోని ఆశోక్‌నగర్‌లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఇన్నేండ్లు కష్టపడ్డానని, కష్టపడ్డ వారికి సముచిత స్థానం దొరకడం లేదన్నారు. స్వంత డబ్బులు ఖర్చు పెట్టుకొని పార్టీ కోసం పనిచేస్తే.. బీసీలకు పూర్తిగా అన్యాయం జరిగిందని వాపోయారు. ఐదేండ్ల క్రితం టికెట్ ఇస్తానంటే కాంగ్రెస్ పార్టీలో చేరానని.. కానీ ఆనాడు, నేడు తనకు మోసమే జరిగిందన్నారు. ఏఐసీసీ పెద్దలు తనను పలకరించారని, కానీ, ఇంత జరిగినా రాష్ట్ర నాయకత్వం పలకరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర మనస్థాపం చెంది కాంగ్రెస్ పార్టీకి, పదవులకు రాజీనామా చేస్తూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి ఫ్యాక్స్ ద్వారా రాజీనామా పత్రాన్ని అందజేస్తున్నానన్నారు. భవిష్యత్తు కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తానని స్పష్టం చేశారు. సమావేశంలో నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నర్సా పూర్ మండల మైనారిటీ ప్రెసిడెంట్ అజమాత్ అలీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టికెట్ రాకున్నా.. పార్టీ గెలుపు కోసం పనిచేస్తా

- హంగ్ కోసం బీజేపీ ప్రయత్నం :అద్దంకి దయాకర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ కోసం రెబల్స్‌గా నామినేషన్ చేసిన అభ్యర్థులు విత్ డ్రా చేసుకోవడం చాలా సంతోషమని టీపీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. నాకు టికెట్ రాకున్నా... పార్టీ గెలుపు కోసం పని చేస్తానన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. '2014లో నేను కాంగ్రెస్‌లో చేరిన నెల రోజులకే నాకు టిక్కెట్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మారిన 12 మంది ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో నేను ప్రచారం చేస్తా. టికెట్ రాని నేతలంతా కలిసి 12 నియోజకవర్గాల్లో ప్రచారం చేస్తాం. కాంగ్రెస్ పార్టీని వీడే నేతలంతా ఓడిపోయే పార్టీలోకి వెళ్తున్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయి కారి ఒప్పందం ఉంది. బీఆర్ఎస్ మీటింగ్‌లకు లేని నిబంధనలు కాంగ్రెస్‌కే ఎందుకు?. మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం చచ్చిపోతుంది. హంగ్ కోసం బీజేపీ ప్రయత్నిస్తుంది' అని విమర్శించారు. తనకు టికెట్ రాలేదని చాలా మంది ఫోన్లు చేశారని తెలిపారు. కాంగ్రెస్‌లో మాల మాదిగలు అన్నదమ్ముల్లా ఉంటామని తెలిపారు.

కాంగ్రెస్ అధికార ప్రతినిధులుగా మరో నలుగురు నియామకం

కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులుగా కొత్తగా మరో నలుగుర్ని నియమించింది. ఈమేరకు బుధవారం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఆ నలుగురి పేర్లను అధికారికంగా ప్రకటించారు. అల్దాస్ జానయ్య, చీటి. ఉమేష్‌రావు, ఠాగూర్ బాలాజీసింగ్, కకర్ల అశోక్‌లను నియమించారు.

ప్రజాపక్షం ఎర్రజెండా

(మొదటిపేజీ తరువాయి)

ఫుడ్ జంక్షన్ నుంచి సభా స్థలి సింగ్‌నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియం వరకు సాగిన భారీ ర్యాలీ బెజవాడను ఎర్ర సముద్రం కావించింది. సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన సభలో పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, ఎస్ పుణ్యవతి, సీనియర్ నాయకులు పి మధు, కార్యదర్శివర్గ సభ్యులు లోకనాథం, డి రమాదేవి, కె ప్రభాకర్‌రెడ్డి, వి వెంకటేశ్వర్లు, కిల్లో సురేంద్ర ప్రసంగించారు.

ఎర్ర జెండాతోనే దేశానికి రక్ష

లౌకిక ప్రజాస్వామ్యం రద్దు, దేశ సంపద లూటీ, సామాజిక న్యాయానికి తూట్లు, సమాఖ్య స్ఫూర్తికి విఘాతం, మొత్తంగా రాజ్యాంగమే మోడీ పాలనలో ధ్వంసం అవుతోందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా ఏమన్నారంటే... దేశ సమైక్యత, సమగ్రత ప్రమాదంలో పడింది. దేశ సంపద అదానీ, అంబానీ పరమవుతోంది. క్రోనీ కేపిటలిజం విశృంఖలమైంది. ఆర్థిక ఆత్మ సంతర్పణ జరుగుతోంది. పెద్ద పెద్ద వాగ్దానాల ప్రచారంతో ప్రజలను మోడీ భ్రమల్లో పెడుతున్నారు. జీ20 దేశాల సదస్సులో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపుదిద్దుకుంటోందంటున్నారు. ఐదవ స్థానంలో ఉన్న మనం 2027 నాటికి మూడవ స్థానంలోకి ఎవరు ఉన్నా వస్తాం. ఎవ్వరూ ఆపలేరు. మనకు ఉన్న 140 కోట్ల జనాభా ఆ పని చేస్తారు. కానీ తలసరి ఆదాయంలో ప్రపంచంలో మనం 147వ స్థానంలో ఉన్నాం. జీ20 దేశాల్లో అట్టడుగున ఉన్నాం. మానవాభివృద్ధిలో చివరిలో ఉన్నాం. నిరుద్యోగంలోనూ అంతే. సామాజిక న్యాయం విషయానికొస్తే మహిళలపై ప్రతిరోజూ 49 దాడులు జరుగుతున్నాయి. ప్రయివేటు మైనింగ్ కోసం గిరిజనులపై దాడులు చేస్తున్నారు. ప్రజాస్వామ్యం ఎక్కడుంది? బీమాకోరెగావ్ కేసులో ఏండ్లకు ఏళ్లు జైళ్లల్లో పెట్టారు. ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చేస్తున్నారు. గవర్నర్లు కేంద్రానికి ఏజెంట్లుగా పని చేస్తున్నారు. విపక్ష రాష్ట్ర ప్రభుత్వాలు పాస్ చేసిన బిల్లులను ఆపొద్దని సాక్షాత్తూ సుప్రీం కోర్టు చెప్పింది. కేరళకు కేంద్రం రూ.పది వేల కోట్లు బకాయిలు చెల్లించట్లేదు. ఈ రోజు మరణించిన తమిళనాడు పార్టీ నేత శంకరయ్యకు ఆ రాష్ట్ర డీఎంకే ప్రభుత్వం గౌరవ డిగ్రీ ఇవ్వదలిస్తే గవర్నర్ సంతకం పెట్టలేదు. మీడియాపై దాడులు జరుగుతున్నాయి. ఇదీ మోడీ ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం, ఫెడరలిజం పరిస్థితి. ఎన్నికల కమిషన్ సైతం బీజేపీకి అనుకూలంగా పని చేస్తోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల సమయంలో పీఎం కిసాన్ డబ్బులు రైతులకు వేయడం మొదలు పెట్టారు. రూ.23 వేల కోట్ల అభివృద్ధి పథకాలు ప్రకటించారు మోడీ. ఎన్నికల కోడ్ ఉల్లంఘన అయినా ఈసీ పట్టించుకోలేదు. ఉచిత రేషన్ కూడా దగానే. గతంలో ఐదు కిలోలు ఫ్రీగా, మరో ఐదు కిలోలు సబ్సిడీపై ఇచ్చారు. ఇప్పుడు సబ్సిడీపై ఇచ్చే ధాన్యాలను ఎత్తేశారు..అన్నారు..

ఆ పార్టీలే సమాధానం చెప్పాలి

పదేండ్లల్లో బీజేపీ ఈ రాష్ట్రానికి ఏం చేసిందో ఇక్కడి వైసీపీ, టీడీపీ, జనసేన ప్రజలకు సమాధానం చెప్పాలని ఏచూరి డిమాండ్ చేశారు.. రాష్ట్రానికి ద్రోహం చేసిన బీజేపీని నిలదీసి, ప్రజా ఉద్యమాలు నిర్మించి, ఒత్తిడి చేసే సత్తా ఒక్క ఎర్ర జెండాకే ఉన్నదన్నారు. వామపక్షాలకు సీట్లు లేవు, వాటి పనైపోయిందంటున్నారు. మా శక్తి ఏమిటో కాంగ్రెస్ ఎమర్జెన్సీ విధించినప్పుడు చూశారు. ఇటీవలి నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం, దానికి కమ్యూనిస్టులు ఇచ్చిన మద్దతే సమాధానం. అందుకే వామపక్షాల, ప్రజా ఉద్యమాల అవసరం దేశానికి ఉంది. మోడీని గద్దె దించాలంటే ప్రజా ఉద్యమాలు రావాలి. 'ఇండియా' బ్లాక్ మరింత బలోపేతం కావాలి. ఈ రాష్ట్రంలో కూడా మోడీ, ఆయనకు మద్దతిచ్చే పార్టీలకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయ విధానాల కోసం ప్రజా ఉద్యమాల నిర్వహణకే ప్రజారక్షణ భేరి, ప్రజా ప్రణాళిక... అని చెప్పారు ఏచూరి.

బానిసత్వం వీడండి

రాష్ట్రానికి అన్యాయం, నష్టం చేసిన మోడీ సర్కారుకు ఇక్కడి బీజేపీ, టీడీపీ, జనసేన పల్లకీ మోస్తున్నాయని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతగా బానిసత్వం చేయడం దేనికని ప్రశ్నించారు... ఇక్కడేమో ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటారు, కసిగా తిట్టుకుంటారు. ఢిల్లీ వెళ్లి బీజేపీ పెద్దలకు పూల గుత్తులిచ్చి ప్రసన్నం చేసుకుంటారు. ఇక్కడ బీజేపీకి ఉనికి లేకపోయినా దేశంలోనే అత్యంత బలంగా ఉంది. పాతిక మంది ఎంపీలు ఉండి కూడాపార్లమెంట్‌లో బీజేపీకి చెయ్యెత్తుతున్నారు. గతంలో ఇక్కడ పని చేసిన ముఖ్యమంత్రులు రాష్ట్రం కోసం కేంద్రాన్ని ఎదిరించి పోరాడారు. ఇప్పుడున్న అధ్వానం ఎప్పుడూ లెక్కడా లేదు. పిరికిపందల్లా కాకుండా స్వతంత్రంగా వ్యవహరించలేరా? గాజాలో ఇజ్రాయెల్ ఊచకోత కోస్తోంది. మోడీ సర్కారు మద్దతిస్తోంది. ప్రతి ఏడాదీ జగన్ జెరూసలేం వెళతారు. కనీసం బీజేపీ వైఖరిపై మాట్లాడరా? బీజేపీ, మోడీ, అమిత్‌షా అనుమతి లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేసే దమ్ము జగన్‌కు ఉంటుందా? అయినా బీజేపీని టీడీపీ ఒక్కమాట అనకుండా, పైపెచ్చు కృతజ్ఞతలు తెలుపుతోంది. సిగ్గు లేదా? బిసి గర్జన సభలో మోడీ మూడోసారి రావాలన్నారు పవన్ కళ్యాణ్. ఏం చేశారని రావాలి, ఆయన అందచందాలకు ముగ్ధులయ్యారా? రాబోయే ఎన్నికల్లో మోడీ పీడ వదిలించుకోవాలి. మోడీకి గులాం చేసే వారినీ ఓడించాలి..అని అన్నారు..

ఎర్ర జెండా ఎదిరిస్తుంది

ప్రజలు, ప్రజా సమస్యలే ఎజెండాగా ఎర్రజెండా పని చేస్తోందని సీపీఐ(ఎం) ఏపీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ... మాది ప్రజాపక్షం. ప్రజలకు అండగా నిలబడతాం. ప్రజా సమస్యలే లక్ష్యంగా ఉద్యమాలు నిర్మిస్తాం. నెల రోజులుగా నిర్వహించిన 'ప్రజా రక్షణ భేరి' బస్సు యాత్రల్లో ప్రజల నుంచి నేరుగా తెలుసుకున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రణాళిక ప్రకటించి, సాధన కోసం ప్రజలను విస్తృతంగా సమీకరిస్తాం. 'ప్రజారక్షణ భేరి' రాష్ట్రానికి దిక్సూచి. ప్రజా ప్రణాళికతో అసమానతలు లేని రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం ఉద్యమాలతో ఒత్తిడి తెస్తాం. రాష్ట్ర రూపు రేఖలు మారుస్తాం. అసెంబ్లీలో ఎర్రజెండా ప్రతినిధులుండాలి. కమ్యూనిస్టుల అవసరం ఉన్నదన్నారు.

న్యూఢిల్లీ-దర్భంగా ఎక్స్‌ప్రెస్ రైలులో అగ్నిప్రమాదం

లక్నో: ఉత్తరప్రదేశ్‌లో న్యూఢిల్లీ-దర్భంగా ఎక్స్‌ప్రెస్ రైలులో అగ్నిప్రమాదం జరిగింది. రైలులో మంటలు చెలరేగి మూడు బోగీలు దగ్ధం అయ్యాయి. యూపీలోని ఇట్వావా స్టేషన్ దగ్గర ఈ ఘటన జరిగింది. సరాయ్ భూపత్ స్టేషన్ నుంచి దాటిపోతున్న క్రమంలో స్లీపర్ కోచ్ నుంచి పొగలు వెలువడ్డాయి. ఈ విషయాన్ని గమనించిన స్టేషన్ మాస్టర్.. ట్రైన్ డ్రైవర్, గార్డ్‌కు విషయాన్ని చేరవేశాడు. దీంతో రైలును అక్కడే నిలిపివేయగా ప్రయాణికు లందరూ భయంతో పరుగులు తీశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణహాని జరగలేదని అధికారులు తెలిపారు.

BANKA BIOLOO LIMITED

R/o: A-109 Express Apartments, Lakdi ka Pool, Hyderabad - 500004
C/o: Prestige Phoenix, 5 th floor, 1405, Uma Nagar, Begumpet, Hyderabad - 500016
+91 7780301502 •cs@bankabio.com • www.bankabio.com • CIN: L90001TG2012PLC082811

30.09.2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల (రెండు స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్) సారాంశం (రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	స్టాండ్అలోన్ ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	స్టాండ్అలోన్ ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2023 ఆడిట్‌చేయనివి	కన్సాలిడేటెడ్ ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
పూర్తి ఆదాయం	1072.39	1904.39	4295.56	1154.24	1999.07	4305.09
నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	102.98	-82.52	414.78	116.04	-114.26	362.41
పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	102.98	-82.52	414.78	116.04	-114.26	362.41
పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	105.67	-78.08	307.64	121.94	-111.46	253.89
పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	105.67	-78.08	313.44	121.94	-111.46	259.70
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు 10/- చొప్పున)	1084.66	1084.66	1084.66	1084.66	1084.66	1084.66
రిజర్వులు (బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	2,896.20	2,896.20	2974.28	2812.85	2812.85	2,925.24
వాటా ఒక్కింటికి రాబడి (వార్షికం కానివి)						
ఎ) బేసిక్	0.97	-0.72	2.84	1.12	-1.03	2.39
బి) డైల్యూటెడ్	0.97	-0.72	2.84	1.12	-1.03	2.39

గమనికలు:
1) పై పేర్కొన్న స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 14 నవంబర్, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే పరిగణించబడినవి మరియు ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్స్ 33 క్రింద నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాలకు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.bankabio.com పై మరియు స్టాక్ ఎక్ఛేంజ యొక్క వెబ్‌సైట్: www.nseindia.com పై కూడా అందుబాటులో ఉంటాయి.

For Banka Bioloo Limited,
సం/-
నమిత సంజయ్ బంక
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 05017358

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

బీజేపీకి రాములమ్మ గుడ్‌బై

(మొదటిపేజీ తరువాయి)

చేరనున్నది. పోలింగ్ తేదీ దగ్గరపడుతున్నకొద్దీ కీలక నేతలు ఒక్కొక్కరుగా గుడ్‌బై చెబుతుండటం ఆ పార్టీకి ప్రాణసంకటంగా మారింది. 2020లో విజయశాంతి బీజేపీలో చేరింది. జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు. ఆ తర్వాత ఆమెకు రాష్ట్రంలో ఎలాంటి బాధ్యతలు అప్పగించలేదు. దీంతో తన సేవలను పార్టీ వినియోగించుకోవడం లేదని బాహాటంగానే వెల్లడించింది. దీనిపై ఆమె పలుమార్లు ట్వీట్ల రూపంలో తన అసంతృప్తిని వెళ్లగక్కింది. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి కూడా దూరంగా ఉంది. దీంతో ఎన్నికల ముందు ఆమెకు పోరాటాల కమిటీ చైర్మెన్ బాధ్యతలను బీజేపీ అధిష్టానం అప్పగించింది. దీనిపైనా ఆమె అసంతృప్తిగానే ఉంది. దీంతో కొంత కాలంగా ఆమె బీజేపీని వీడుతారనే చర్చ మొదలైంది. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి పార్టీని వీడినప్పుడే ఆమె కూడా గుడ్‌బై చెబుతారనే ప్రచారం జోరుగా సాగింది. ఆ సమయంలో పార్టీని వీడట్లేదని కూడా ఆమె వివరణ ఇచ్చింది. కానీ, అనూహ్యంగా బుధవారం బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డికి రాజీనామా లేఖను పంపారు. రాహుల్ గాంధీ సమక్షంలో ఆమె కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్టు తెలిసింది. వచ్చే ఎన్నికల్లో మెదక్ ఎంపీ స్థానం నుంచి బరిలోకి దింపుతామని ఆమెకు కాంగ్రెస్ అధిష్టానం స్పష్టమైన హామీనిచ్చినట్టు గాంధీ భవన్‌లో జోరుగా చర్చ నడుస్తున్నది. బండి సంజయ్‌ని అధ్యక్ష పదవి నుంచి తొలగించిన తర్వాత నగరశివారులో బీజేపీ అసంతృప్త నేతలంతా ఒక్కచోట భేటీ అయిన విషయం విదితమే. ఇప్పటికే ఆ పార్టీని ఏనుగు రవీందర్‌రెడ్డి, వివేక్ వెంకటస్వామి, రాజగోపాల్‌రెడ్డి తదితరులు వీడిన విషయం విదితమే. రాములమ్మ కూడా ఆ భేటీ పాల్గొన్నవారిలో ఉన్నారు. బీజేపీ రాష్ట్ర శాఖలో కీలక పదవిలో ఉన్న ఇద్దరు ముగ్గురు నేతలు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా వారు చేశారు. ఆయా పార్టీల్లో ఓ వెలుగు వెలిగిన తాము ఏదో ఆశించి బీజేపీలో చేరితే కనీస గౌరవం కూడా దక్కట్లేదని వాపోయిన సంగతి తెలిసిందే. అప్పుడే వారంతా మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తారనే ప్రచారం జరిగింది. అమిత్‌షా, నడ్డా జోక్యం కొద్దికాలం అసంతృప్తి ఆగింది తప్పితే పార్టీని వీడటం మాత్రం ఆగట్లేదు.

SAMPRE NUTRITIONS LIMITED

CIN No.: L15499TG1991PLC013515
Regd Office: Plot No. 133, Industrial Estate, Medchal - 501401, Telangana.
www.sampreltd.com Email: gurbani@gurbanigroup.in

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని (స్టాండ్అలోన్) ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం (ఆడిట్‌చేయనివి) 30.09.2023	ముగిసిన త్రైమాసికం (ఆడిట్‌చేయనివి) 30.09.2022	ముగిసిన అర్ధ సంవత్సరానికి (ఆడిట్‌చేయనివి) 30.09.2023	ముగిసిన అర్ధ సంవత్సరానికి (ఆడిట్‌చేయనివి) 30.09.2022	ముగిసిన సంవత్సరం (ఆడిట్‌చేసినవి) 31.03.2023
1.	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	596.51	797.17	1341.77	1617.25	3717.90
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	35.61	24.70	(43.87)	58.09	41.73
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు / లేదా అసాధారణ ఐటంల తరువాత)	35.61	24.70	(43.87)	58.09	41.73
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	35.61	28.86	(43.87)	62.25	34.70
5.	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	35.61	28.86	(43.87)	62.25	34.70
6.	ఈక్విటీ వాటా మూలధనం	687.00	482.00	687.00	482.00	687.00
7.	ఇతర ఈక్విటీ			–		1428.75
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున)					
	బేసిక్	0.52	0.60	(0.64)	1.29	0.51
	డైల్యూటెడ్	0.38	0.60	(0.46)	1.29	0.37

గమనికలు:
1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీతో దాఖలు చేయబడిన 30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనాకి పై పేర్కొన్న వాటికి సారాంశం. ఆడిట్‌చేయని త్రైమాసికం మరియు ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మాట్ వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్: (www.bseindia. com) పై అందుబాటులో ఉంటాయి.
2. త్రైమాసిక కాలంలో మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంలు లేవు.

For Sampre Nutritions Limited
సం/-
బ్రహ్మా గుర్బాని
మేనేజింగ్ డైరెక్టర్

తేది: 14-11-2023
ప్రదేశం: మేడ్చల్

SUPRA TRENDS LIMITED

CIN:L17121TG1987PLC007120
Registered Office: 112, A BLOCK, PARAGON VENKATADRI APTS, 3-4-812, BARKATPURA, HYDERABAD TG 500027 IN

30.09.2023తో ముగిసిన రెండో త్రైమాసికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సంవత్సరం 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	పూర్తి ఆదాయం	-	-	-	-
2	నికర లాభం (పన్ను, మినహాయింపుగల &/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(1.13)	(4.64)	(1.78)	(6.81)
3	పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(1.13)	(4.64)	(1.78)	(6.81)
4	పన్ను తరువాత నికర లాభం	(1.13)	(4.64)	(1.78)	(6.81)
5	(మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత) పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(1.13)	(4.64)	(1.78)	(6.81)
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం వాటా (ఈక్విటీ వాటాకు రూ.10/-చొప్పున)	50.00	50.00	50.00	50.00
7	రిజర్వులు (ముగిసిన గత సంవత్సరపు బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	(100.17)
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-ల చొప్పున) (వార్షికం కానివి)-				
	ఎ) బేసిక్:	(0.23)	(0.93)	(0.36)	(1.36)
	బి) డైల్యూటెడ్:	(0.23)	(0.93)	(0.36)	(1.36)

గమనిక: 1) పైన సూచించిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీ ద్వారా సిఫారసు చేయబడినవి మరియు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు 14,నవంబర్, 2023 తేదీన నిర్వహించిన సమావేశంలో పరిగణించబడినవి మరియు ఆమోదించబడినవి.
2) సెబీ(లిస్టింగ్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33ప్రకారం పైన పేర్కొన్న త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం స్టాక్ ఎక్ఛేంజ్ వారి వద్ద దాఖలు చేయబడినవి.
3) త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి సారాంశం కంపెనీ యొక్క వెబ్‌సైట్ https://www.supratrendsltd.com వద్ద మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com వద్ద అందుబాటులో ఉన్నది.

సుప్రా ట్రెండ్స్ లిమిటెడ్ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరఫున మరియు కొరకు
సం/-
ఎంవిఆర సునీల్ కుమార్
మేనేజింగ్ డైరెక్టర్
DIN:03597178

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

సీఎం కేసీఆర్‌తో ముదిరాజ్‌లకు సముచిత స్థానం : కాసాని

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం కేసీఆర్ ముదిరాజ్‌లకు సముచిత స్థానం ఇస్తారని ఆ పార్టీ నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో శాసన మండలి డిప్యూటీ చైర్మెన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ అధ్యక్షతన ముదిరాజ్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ 1970 నుంచి ఎంతో మంది నాయకులు ఎన్నో చెప్పినా ఏమీ చేయలేదని తెలిపారు. సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారంటే నెరవేరుస్తారని తెలిపారు.

ప్రతి ఒక్కరు బీఆర్ఎస్‌ను మరో సారి అధికారంలోకి తీసుకురావానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, ఫిషరీష్ కార్పొరేషన్ చైర్మెన్ పిట్టల రవీందర్, టీఎస్టీఓ మాజీ నేత మామిళ్ల రాజేందర్ ముదిరాజ్, రవి కుమార్ ముదిరాజ్ (బిత్తిరి సత్తి) తదితరులు పాల్గొన్నారు.

FORTH GENERATION INFORMATION SYSTEMS LIMITED

L72200TG1998PLC029999
Flat no: 301, SAAI PRIYA apart, H.No:6-3-663/7/6/301, Jaffer Ali Bagh, Somajiguda, Hyderabad - 82.

30.09.2023తో ముగిసిన త్రైమాసికం & ఆరు నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సం॥నికి 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సం॥నికి 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	పూర్తి ఆదాయం	-	-	-	-	-	-
2	పన్నుకు ముందు లాభం/(నష్టం)	(6.40)	(3.47)	(1.57)	(9.87)	(9.51)	(15.64)
3	పన్ను తరువాత నికర లాభం/(నష్టం)	(6.40)	(3.47)	(1.57)	(9.87)	(9.51)	(15.64)
4	పూర్తి సమగ్ర ఆదాయం	(6.40)	(3.47)	(1.57)	(9.87)	(9.51)	(15.64)
5	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)	355.00	355.00	355.00	355.00	355.00	355.00
6	ఈక్విటీ వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ రూ.10/- చొప్పున) ఎ) బేసిక్ & డైల్యూటెడ్ (రూ):	(0.18)	(0.10)	(0.04)	(0.28)	(0.27)	(0.44)

గమనికలు:
1) పై ఫలితాలు డైరెక్టర్స్ యొక్క ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.11.2023న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే రికార్డుపై తీసుకోబడినవి.
2) ఇండియాలో సాధారణంగా ఆమోదించిన ఇతర అకౌంటింగ్ ప్రొనౌన్స్‌మెంట్ మరియు అందులోని జారీచేసిన సంబంధిత రూల్స్‌తోచదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద పేర్కొన్న ఐఎన్‌డి ఏఎస్-34 "ఇంటిరిమ్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్"లో పేర్కొన్నట్లుగా గుర్తించిన& మెజర్‌మెంట్ ప్రిన్సిపుల్స్‌ను అనుసరించి ఈ ఫలితాలు సిద్ధం చేయబడినవి.
3) కంపెనీ "ఐటి మరియు సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ సర్వీసెస్"ను ఆపరేట్ చేస్తున్నది, కావున ఐఎన్‌డి ఏఎస్-108 "ఆపరేటింగ్ సెగ్మెంట్స్" ప్రకారం ప్రత్యేకమైన రిపోర్టబుల్ సెగ్మెంట్ అవసరం లేదు.

For Fourth Generation Information Systems Limited
సం/- సోమశేఖర్ రెడ్డి నల్లపారెడ్డి చిత్తార్
మేనేజింగ్ డైరెక్టర్
Din (02441810)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

RICH `N' RICH FINANCE AND HOLDINGS LIMITED

Registered Office: Flat No.403, Nirmal towers, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad, 500082, Telangana, India. CIN: L65910TG1992PLC014708

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన రెండవ త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి స్టాండ్అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం (రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన అర్ధ సం॥నికి 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	పూర్తి ఆదాయం	17.13	121.23	92.36	560.88
2	నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(3.62)	25.93	18.90	173.34
3	పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(3.62)	25.93	18.90	173.34
4	పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటం తరువాత)	(2.71)	19.40	14.15	129.11
5	పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-	-	-	-
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు రూ.10/- చొప్పున)	500.00	500.00	500.00	500.00
7	రిజర్వులు (ముగిసిన గత సంవత్సరపు బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి)	-	-	-	281.15
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (వార్షికం కానివి)				
	ఎ) బేసిక్:	(0.05)	0.39	0.28	2.58
	బి) డైల్యూటెడ్:	(0.05)	0.39	0.28	2.58

గమనిక:
1) పై ఆర్థిక ఫలితాల ఆడిట్ కమిటీచే సిఫారసు చేయబడినవి మరియు ఆ తరువాత 14 నవంబర్, 2023 తేదీన నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి మరియు పరిగణలోకి తీసుకోబడినవి.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 133 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ పైపేర్కొన్న సారాంశం.
3) త్రైమాసికపు ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు కంపెనీ వెబ్‌సైట్: https://www.nnrlimited.com/ నందు మరియు/ స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్: www.msei.in నందు అందుబాటులో ఉన్నాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరఫున మరియు కొరకు
RICH FINANCE AND HOLDINGS LIMITED
సం/-
లక్ష్మి సత్యశ్రీ నెక్కంటి
చైర్‌పర్సన్
DIN: 07223878

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

VIRGO GLOBAL LIMITED

Registered Office: 3-45-117,Plot No:A-23 Vikrampuri Colony,Kakaguda, Hyderabad, Telangana- 500009
E.mail : csvirgo@yahoo.co.in Website: www.virgoglobal.in CIN:L74910TG1999PLC031187

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం/ అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల నివేదిక నివేదిక (మొత్తం రూ.లక్షల్లో)

	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30/09/2023 ఆడిట్‌చేయనివి	గత సంవత్సరంలో ముగిసిన సంబంధిత త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన కాలవ్యవధి కొరకు సంవత్సరం నుండి తేది 30.09.2023 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	3742.78	784.16	4,704.27
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	-73.21	97.71	-66.8
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	-73.21	97.71	-66.8
4	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	-73.21	91.38	-66.8
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత)	-73.21	91.38	-66.8
6	ఈక్విటీ వాటా మూలధనం	420.17	420.17	420.17
7	గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)			-363.31
8	వాటా ఒక్కింటికి రాబడులు (రూ.10/-చొప్పున)			
	ఎ) బేసిక్:	-0.7	0.87	-0.64
	బి) డైల్యూటెడ్:	-0.7	0.87	-0.64

గమనిక:
సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేయబడిన త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్ల వద్ద అందుబాటులో ఉంటాయి.

For Virgo Global Limited
సం/-
ఉమాశంకర్ మైలపూర్ ప్రకాష్ రావు
Director- DIN: 08445123

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023

KABSONS INDUSTRIES LIMITED

CIN-L23209TG1993PLC014458
NEW REGD. OFFICE : MADHUW VIHAR, 2ND FLOOR, PLOT NO.17, 8-2-293/82/C/17, JUBILEE HILLS, ROAD NO.7, HYDERABAD - 500 033 (Telangana) Tel: 040-23554970, E-mail: operationslpg@gmail.com
Grievance redressal division E-mail: kilshareholders@gmail.com, website: www.kabsons.co.in

EXTRACT OF THE STANDALONE UNAUDITED FINANCIAL RESULTS FOR THE 2ND QUARTER AND HALF YEAR ENDED 30TH SEPTEMBER, 2023

Rs. In Lacs

PARTICULARS	Quarter ended 30.09.2023 Unaudited	Quarter ended 30.06.2023 Unaudited	Quarter ended 30.09.2022 Unaudited	Half year ended 30.09.2023 Unaudited	Half year ended 30.09.2022 Unaudited	Year ended 31.03.2023 Audited
Total Income from operations (net)	671.88	532.76	453.42	1204.64	754.74	1767.50
Net Profit / (Loss) for the period before tax, Exceptional and/or Extraordinary items.	86.12	42.84	36.61	128.96	7.07	79.12
Net Profit / (Loss) for the period before tax after Exceptional and/or Extraordinary items.	102.08	42.84	36.61	144.92	7.07	79.12
Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items).	102.03	55.18	36.61	157.21	7.07	78.97
Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and other Comprehensive income (after tax)]	102.03	55.18	36.61	157.21	7.07	78.97
Paid-up equity share capital (Face Value of Rs. 10/- each)	1746.3	1746.3	1746.3	1746.3	1746.3	1746.3
Other Equity	(674.48)	(776.51)	(891.25)	(674.48)	(891.25)	(819.35)
Earnings Per Share (of Rs. 10/- each) - (for continuing and discontinued operations)						
Basic (in Rs.) :	0.58	0.32	0.21	0.90	0.04	0.45
Diluted (in Rs.) :	0.58	0.32	0.21	0.90	0.04	0.45

NOTE
1. The above results have been reviewed by the audit committee and approved by the Board of Directors at their meeting held on 14th November, 2023. The statutory auditors have issued an unmodified opinion on the above results
2. The Financial Results of the Company have been prepared in accordance with Indian Accounting Standards (Ind AS) prescribed under Section 133 of the Companies Act 2013 read with the Companies (Indian Accounting Standards) Rules, 2015.
3. Expenses are recognised in statement of profit and loss using a classification based on the nature of expense method as per para 99 of Ind AS 1, Presentation of financial statements.
4. The Company is engaged in Trading in LPG and leasing out bottling plants temporarily. There are no other reportable segments as per Indian Accounting Standard (Ind AS - 108).
5. The above is an extract of the detailed format of Unaudited Financial Results for the 2nd quarter and half year ended 30th September, 2023 filed with the Stock Exchange under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly and Half yearly Un-Audited Financial Results are available on the Stock Exchange website (www.bseindia.com) and on the Company's website (www.kabsons.co.in)

For **Kabsons Industries Limited**
Sd/-
(Rajiv Kabra)
Managing Director
DIN:00038605

Place:Hyderabad
Date:14.11.2023

KNR CONSTRUCTIONS LIMITED

Regd. Office : KNR House , 3rd & 4th Floor, Plot No: 114, Phase-I, Kavuri Hills, Hyderabad - 500033. Ph: 040 -40268759 / 61/ 62, Fax: 040-40268760; website : knrcl.com; E-mail : investors@knrcl.com CIN: L74210TG1995PLC130199

30 సెప్టెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూపాయలు లక్షల్లో, షేర్ డాటా మినహా)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 30.06.2023 (ఆడిట్‌చేయనివి)	స్టాండ్అలోన్ ముగిసిన త్రైమాసికం 30.09.2022 (ఆడిట్‌చేయనివి)	స్టాండ్అలోన్ ముగిసిన అర్ధ సం॥కి 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	స్టాండ్అలోన్ ముగిసిన అర్ధ సం॥కి 30.09.2022 (ఆడిట్‌చేయనివి)	స్టాండ్అలోన్ ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.06.2023 (ఆడిట్‌చేయనివి)	కన్సాలిడేటెడ్ ముగిసిన త్రైమాసికం 30.09.2022 (ఆడిట్‌చేయనివి)	కన్సాలిడేటెడ్ ముగిసిన అర్ధ సం॥కి 30.09.2023 (ఆడిట్‌చేయనివి)	కన్సాలిడేటెడ్ ముగిసిన అర్ధ సం॥కి 30.09.2022 (ఆడిట్‌చేయనివి)	కన్సాలిడేటెడ్ ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం	94,147.10	92,958.68	84,740.35	187,105.78	173,799.86	374,379.62	103,845.28	98,101.54	96,165.23	201,946.82	194,210.10	406,235.97
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటంలకు ముందు)	13,442.78	14,696.31	15,131.79	28,139.09	28,577.23	56,710.86	17,711.17	16,657.95	18,360.89	34,369.12	30,948.58	62,021.38
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	13,442.78	14,696.31	15,131.79	28,139.09	28,577.23	70,507.47	17,711.17	16,657.95	18,360.89	34,369.12	30,948.58	68,205.87
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	9,986.03	11,025.87	10,755.33	21,011.90	20,839.37	49,883.32	14,254.42	12,788.16	9,851.41	27,042.58	19,077.70	44,022.11
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	10,002.36	11,038.46	10,739.64	21,040.82	20,807.99	49,933.67	14,290.92	13,337.29	9,871.25	27,628.21	18,909.05	43,991.76
6	ఈక్విటీ వాటా మూలధనం	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70	5,624.70
7	ఇతర ఈక్విటీ			267,802.82						271,445.29			
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిపివేయిన ఆపరేషన్ల కొరకు)												
	1. బేసిక్: (రూ.)	3.55*	3.92*	3.82*	7.47*	7.41*	17.74	5.24*	4.88*	4.10*	10.12*	7.29*	16.29
	2. డైల్యూటెడ్: (రూ.)	3.55*	3.92*	3.82*	7.47*	7.41*	17.74	5.24*	4.88*	4.10*	10.12*	7.29*	16.29

గమనికలు:
1. పై పేర్కొన్న స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14 నవంబర్, 2023న నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2. గత సంవత్సరం /కాలవ్యవధి కొరకు అంకెలు ప్రస్తుత కాలవ్యవధి యొక్క అంకెలకు నిర్ధారణకు రీగ్రూప్/ రీ-క్లాసిఫైడ్ చేయబడినవి.
3. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన ముగిసిన త్రైమాసిక మరియు అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కుపై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసికం మరియు అర్ధ సంవత్సరానికి ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్లు అనగా (www.bseindia.com) మరియు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.knrcl.com పై అందుబాటులో ఉంటాయి.

For KNR Constructions Ltd.,
సం/-
కె. నరసింహా రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00382412

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-11-2023



ధూతగా నాగచైతన్య

విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో నార్త్‌స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రై.లి బ్యానర్‌పై శరత్ మరార్ నిర్మించిన సిరీస్ 'ధూత'. సూపర్ నేచురల్ సస్పెన్స్ థ్రిల్లర్‌లో నాగ చైతన్య ప్రధాన పాత్ర పోషించారు. పార్వతి తిరువోతు, ప్రియా భవాని శంకర్, ప్రాచీ దేశాయ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ప్రపంచవ్యాప్తంగా 240 దేశాల్లోని ప్రైమ్ మెంబర్స్‌కు డిసెంబర్ 1 నుంచి ప్రైమ్ వీడియోలో తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో సిరీస్‌లోని మొత్తం ఎనిమిది ఎపిసోడ్‌లు ప్రసారం కానున్నాయి. ఇందులో నాగచైతన్య సక్సెస్ ఫుల్ జర్నలిస్ట్ సాగర్ పాత్ర పోషించారు. తనకి కొన్ని ఊహించిన సంఘటనలు, మిస్టీరియస్ మరణాల, అతీంద్రియ సంఘటనలు ఎదురై, అతని కుటుంబంపై నీడలా వెంటాడుతాయి? అనేది ఈ సిరీస్.
నిర్మాత శరత్ మరార్ మాట్లాడుతూ, 'అత్యంత ప్రతిష్టాత్మకమైన తెలుగు సిరీస్‌లలో ఇదొకటి. ఇది నాగచైతన్యకు గొప్ప స్ట్రీమింగ్ అరంగేట్రం అవుతుంది. అనూహ్యమైన కథనంతో ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులకు అందిస్తున్న ప్రైమ్ వీడియోకు ధన్యవాదాలు' అని చెప్పారు.



ఆద్యంతం థ్రిల్ చేసే అన్వేషి

విజయ్ ధరణ్ దాట్ల, సిమ్రాన్ గుప్తా, అనన్య నాగళ్ల హీరో, హీరోయిన్లుగా రూపొందిన చిత్రం 'అన్వేషి'. అరుణ శ్రీ ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌పై వి.జె.ఖన్నా దర్శకత్వంలో టి.గణపతి రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీని ఈనెల 17న రిలీజ్ చేస్తున్నారు.
ఈ నేపథ్యంలో చిత్ర బృందం నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో డైరెక్టర్ వి.జె.ఖన్నా మాట్లాడుతూ, 'ఈ మూవీలో అనన్య నాగళ్ల చేసిన పాత్ర చుట్టూనే సినిమా అంతా తిరుగుతుంది. ప్రతి పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుంది. కచ్చితంగా ఈ సినిమా ప్రేక్షకుల్ని అలరిస్తుంది' అని తెలిపారు. 'మంచి కాన్సెప్ట్‌తో చేసిన సినిమా ఇది. సినిమా బాగోకపోతే నేను గుండు కొట్టించుకుంటాను' అని హీరో విజయ్ ధరణ్ దాట్ల చెప్పారు.
నిర్మాత టి.గణపతి రెడ్డి మాట్లాడుతూ 'మా డైరెక్టర్ వి.జె.ఖన్నా మేకింగ్ చూస్తే ఫస్ట్ టైమ్ డైరెక్టర్ అనరు. సినిమా చాలా బాగా వచ్చింది. ప్రతీ ఫ్యామిలీ చూసి ఎంజాయ్ చేయొచ్చు' అని అన్నారు.

ఇండియన్ స్క్రీన్ మీద

ఎవరూ చూడని కథ

'ఆర్‌ఎక్స్ 100' సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయమైన కథానాయిక పాయల్ రాజ్‌పుత్. తెలుగుకు తనను పరిచయం చేసిన అజయ్ భూపతి దర్శకత్వంలో మళ్ళీ ఆమె నటించిన సినిమా 'మంగళవారం'. ఆమెకు జోడీగా 'రంగం' ఫేమ్ అజ్మల్ అమీర్ నటించారు.
అజయ్ భూపతికి చెందిన 'ఏ' క్రియేటివ్ వర్క్స్ సంస్థతో కలిసి ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై ఎం. సురేష్ వర్మతో స్వాతి రెడ్డి గునుపాటి నిర్మించిన చిత్రమిది. ఈనెల 17న తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో సినిమా విడుదలవుతోంది.
ఈ సందర్భంగా పాయల్ మీడియాతో మాట్లాడుతూ,"ఆర్‌ఎక్స్ 100' తర్వాత అజయ్ భూపతి దర్శకత్వంలో నటించిన చిత్రమిది. ఈ సినిమా కోసం 'సార్... నాకు ఒక సినిమా ఇవ్వండి. ఒక అవకాశం కావాలి' అని అజయ్ భూపతి వెంట పడ్డాను. 'మంచి క్యారెక్టర్ వస్తే తప్పకుండా ఫోన్ చేస్తా' అని చెప్పారు. ఆయనకు నా పొటెన్షియల్, ట్యాలెంట్ తెలుసు. తెలుగు ఇండస్ట్రీలో ఇది నా టర్నింగ్ పాయింట్, కమ్ బ్యాక్ అవుతుందని ఆశిస్తున్నా. అవుటాఫ్ బాక్స్ సినిమా చేశాం. ఇండియాలో ఈ టైపు క్యారెక్టర్, కథతో ఎవరూ సినిమా చేయలేదు. ఇందులో నేను శైలు పాత్రలో నటించా. సినిమా చూశాక ఆ అమ్మాయి మీద మీకు సింపతీ వస్తుంది. సినిమాలో చాలా ఎమోషన్స్ ఉన్నాయి. చాలా సెన్సిటివ్ టాపిక్ డిస్కస్ చేశాం. నావరకు ఇది చాలా ఛాలెంజింగ్ రోల్. రియల్ లైఫ్‌లో నాకు, శైలు పాత్రకు 10 పర్సెంట్ కూడా సంబంధం లేదు(నవ్వుతూ). ఇందులో నందితా శ్వేతా పోలీస్ ఆఫీసర్ రోల్ చేశారు. ట్విస్టులలో ఆమెది కీలక పాత్ర ఉంటుంది. ఫిమేల్ ఓరియెంటెడ్ సినిమాను లేడీ ప్రొడ్యూసర్ చేయటం ఆనందంగా ఉంది. షూటింగ్ టైములో స్వాతి రెడ్డిని కలవలేదు. కానీ, ఫోనులో మాట్లాడాను. స్వాతి సురేష్ వర్మ ప్రతి విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నారు' అని తెలిపారు.

ప్రీ రిలీజ్ ఈవెంట్ స్టేజ మీద 'పాయల్... నిన్ను చూస్తే గర్వంగా ఉంది. ఇందులో నువ్వు ప్లే చేసిన క్యారెక్టర్ గురించి నాకు తెలుసు. ఆ రోల్ చేయడం అంత ఈజీ కాదు' అని అల్లు అర్జున్ చెప్పడంతో చాలా హ్యాపీగా ఫీల్ అయ్యా.


పాయల్ రాజ్‌పుత్

ఫ్రెష్‌గా ఫీల్ అవుతారు..

రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్‌లో శ్రీకాంత్, వరలక్ష్మి శరత్ కుమార్ కీలకపాత్రలు పోషించిన చిత్రం 'కోట బొమ్మాళి పీఎస్'. తేజ మార్ని దర్శకత్వంలో గీతా ఆర్ట్స్2 బ్యానర్‌పై బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. ఈనెల 24న సినిమా విడుదలవుతున్న సందర్భంగా శివాని రాజశేఖర్ మీడియాతో మాట్లాడుతూ, "ఆర్టికల్ 15' తమిళ్ రీమేక్‌లో నా నటన చూసి దర్శకుడు తేజ నాకు ఈ కథ చెప్పారు. 'నాయట్టు' చిత్రానికి రీమేక్ అయినా తెలుగు ప్రేక్షకులకు అర్థమయ్యేలా ఎన్నో మార్పులు చేశారు. విలేజ్‌లో కనిపించే లేడీ పోలీస్ కానిస్టేబుల్ పాత్ర నాది. ఈ పాత్ర కోసం శ్రీకాకుళం స్లాంగ్ కూడా నేర్చుకున్నా. 'లింగిడి లింగిడి..' సాంగ్ వైరల్ కావడం చాలా హ్యాపీగా ఉంది. అసలు ఈ పాట వల్లే ఈ సినిమాకు మంచి బజ్ వచ్చింది. ఇంతలా ఈ పాటను జనాల్లోకి తీసుకెళ్లిన మ్యూజిక్ డైరెక్టర్‌కి స్పెషల్ థ్యాంక్స్. ఒరిజినల్ చూసినవారు కూడా ఈ సినిమాను ఫ్రెష్‌గా ఫీల్ అవుతారు. అలా అని ఒరిజినల్ సోల్‌కు ఏ మాత్రం తక్కువ ఉండదు. శ్రీకాంత్, వరలక్ష్మి శరత్ కుమార్‌తో పని చేయటం చాలా ఆనందంగా అనిపించింది' అని చెప్పారు.


శివాని రాజశేఖర్



మెహరీన్

స్పార్క్ లైఫ్ రిలీజ్‌కి రెడీ

విక్రాంత్ ఈ సినిమాతో హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన సినిమా 'స్పార్క్ లైఫ్'. మెహరీన్, రుక్సర్ థిల్లాన్ హీరోయిన్స్. ఈ చిత్రానికి కథను అందిస్తూ స్క్రీన్ ప్లేను అందించారు విక్రాంత్. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై లీల ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈనెల 17న ఈ చిత్రం రిలీజ్ అవుతుంది. ఈ సందర్భంగా మేకర్స్ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. నిర్మాత లీల మాట్లాడుతూ, 'సినిమా చూశాను. చాలా బాగా వచ్చింది. సినిమా అందరికీ నచ్చుతుంది' అని అన్నారు. 'అమెరికాలో జరిగిన కొన్ని ఇన్సిడెంట్స్ చూసి కథను రాసుకున్నాను' అని హీరో విక్రాంత్ తెలిపారు. 'ఈ మూవీలో చేయటం చాలా హ్యాపీగా అనిపించింది. సుహాసినితో నాకు రెండో సినిమా. విక్రాంత్ యాక్టర్ కావాలనే కలను నేరవేర్చుకుంటున్నారు. ఇందులో ఓ మంచి పాత్ర చేశాను. నాకెరీర్‌కి ఉపయోగపడే పాత్ర ఇది. ఇలాంటి మంచి సినిమాలో నటించడం ఆనందంగా ఉంది' అని మెహరీన్ అన్నారు.

నవచిత్రం

ఆటలు



ప్రైజ్‌మనీ రూ.100 కోట్లు!

- బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్

కౌలాలంపూర్ : ప్రపంచ అత్యంత ధనిక బ్యాడ్మింటన్ టోర్నమెంట్ మరింత ధనికం కానుంది. ఏడాది చివర్లో జరిగే ప్రపంచ టూర్ ఫైనల్స్ నగదు బహుమతిని రానున్న నాలుగేండ్లలో రూ. 100 కోట్లు (11.5 మిలియన్ అమెరికన్ డాలర్లు)కు పెంచనున్నారు. ఈ మేరకు ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య బుధవారం నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది విజేతలకు రూ. 20 కోట్లు పంచనుండగా, వచ్చే ఏడాది ఆ మొత్తాన్ని రూ. 30 కోట్లకు పెంచను న్నారు. 2027 వరకు ఓవరాల్ ప్రైజ్‌మనీ మొత్తం సుమారు రూ. 100 కోట్లకు పెంచనున్నారు. ఈ ఏడాది వరల్డ్ టూర్ ఫైనల్స్ డిసెంబర్ 13-17న హాంగ్జౌలో జరుగనుంది.

ప్రపంచకప్‌లో నేడు
ఆస్ట్రేలియా x దక్షిణాఫ్రికా
వేదిక : కోల్‌కత
సమయం : మ. 2.00
స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రసారం..

ఫైనల్లో భారత్

- ఉత్కంఠ సెమీస్‌లో కివీస్‌పై గెలుపు
- కోహ్లి, శ్రేయస్ సెంచరీలు.. షమి జోరు
- భారత్ 397/4, న్యూజిలాండ్ 327/10

ప్రపంచకప్ నాకౌట్లో న్యూజిలాండ్ అడ్డు తొలగింది. పరుగుల వరద పారిన వాంఖడెలో కివీస్‌పై ఉత్కంఠ విజయం సాధించిన ఆతిథ్య భారత్ ప్రపంచకప్ ఫైనల్లోకి ప్రవేశించింది. కోహ్లి (117), శ్రేయస్ (105), గిల్ (80) మెరుపులతో తొలుత భారత్ 397 పరుగుల భారీ స్కోరు చేసింది. మహ్మద్ షమి (7/57) స్వింగ్ తుఫాన్‌తో ఛేదనలో కివీస్‌ను చావుదెబ్బ కొట్టాడు. 70 పరుగుల తేడాతో కివీస్‌పై గెలుపొందిన భారత్ ఆదివారం అహ్మదాబాద్‌లో టైటిల్ పోరుకు సిద్ధమైంది.

నవతెలంగాణ-ముంబయి



ప్రపంచకప్ ఫైనల్లో టీమ్ ఇండియా అడుగుపెట్టింది. ముంబయిలో బుధవారం జరిగిన తొలి సెమీఫైనల్లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసిన టీమ్ ఇండియా 70 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. 398 పరుగుల ఛేదనలో న్యూజిలాండ్ పోరాడినా ఫలితం లేకపోయింది. డార్లీ మిచెల్ (134, 119 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్సులు), కేన్ విలియమ్సన్ (69, 73 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) మూడో వికెట్‌కు 181 పరుగుల భాగస్వామ్యంతో కివీస్‌ను రేసులో నిలిపారు. కానీ మహ్మద్ షమి ఐదు వికెట్ల ప్రదర్శన కివీస్‌ను కోలుకోనివ్వలేదు. 48.5 ఓవర్లలో కివీస్ 327 పరుగులే చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 4 వికెట్లకు 397 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (117, 113 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులు), శ్రేయస్ అయ్యర్ (105, 70 బంతుల్లో 4 ఫోర్లు, 8 సిక్సులు) శతకాలతో చెలరేగగా.. శుభ్‌మన్ గిల్ (80, 66 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సులు), రోహిత్ శర్మ (47), కెఎల్ రాహుల్ (39) రాణించారు.



ధనాధన్ ధమాకా : టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 397 పరుగుల భారీ స్కోరు చేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ (47, 29 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సులు) పవర్‌ప్లేలో కివీస్ పేసర్లపై పంజా విసిరాడు. రోహిత్ దూకుడుతో భారత్ తొలి వికెట్‌కు 50 బంతుల్లోనే 71 పరుగులు చేసింది. రోహిత్ నిష్క్రమణతో గిల్ (80) జోరందుకోగా.. విరాట్ కోహ్లి (117) స్ట్రయిక్‌రొటేట్ చేశాడు. మిడిల్ ఓవర్లలో కివీస్ బౌలర్లతో ఆడుకున్న ఈ జోడీ86 బంతుల్లో 93 పరుగుల భాగస్వామ్యం నమోదు చేసింది. కండరాల నొప్పితో గిల్ క్రీజు వీడగా.. శ్రేయస్ అయ్యర్ (105) ధమాకా మొదలైంది. 35 బంతుల్లో అర్థ సెంచరీ బాదిన శ్రేయస్.. మూడు ఫోర్లు, 8 సిక్సర్లతో 67 బంతుల్లోనే శతకం సాధించాడు. కోహ్లితో కలిసి 128 బంతుల్లో 163 పరుగులు జతచేసిన అయ్యర్ భారత్‌కు భారీ స్కోరు ఖాయం చేశాడు. చారిత్రక శతకం అనంతరం కోహ్లి నిష్క్రమించినా.. కెఎల్ రాహుల్ (39 నాటౌట్, 20 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు) ధనాధన్ ముగింపు ఇచ్చాడు. ఆరంభంలో రోహిత్, చివర్లో శ్రేయస్, రాహుల్ దూకుడు భారత్‌ను ముందంజలో నిలిపింది. చివరి పది ఓవర్లలో 110 పరుగులు పిండుకున్న భారత్ 397 పరుగులు చేసింది.



స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్ : రోహిత్ (సి) కేన్ (బి) సౌథీ 47, గిల్ నాటౌట్ 80, కోహ్లి (సి) కాన్వే (బి) సౌథీ 117, శ్రేయస్ (సి) మిచెల్ (బి) బౌల్ట్ 105, రాహుల్ నాటౌట్ 39, సూర్య (సి) ఫిలిప్స్ (బి) సౌథీ 1, ఎక్స్‌ట్రాలు : 8, మొత్తం : (50 ఓవర్లలో 4 వికెట్లకు) 397.

బౌలింగ్ : బౌల్ట్ 10-0-86-1, సౌథీ 10-0-100-3, శాంట్నర్ 10-1-51-0, ఫెర్గుసన్ 8-0-65-0, రచిన్ 7-0-60-0, ఫిలిప్స్ 5-0-33-0.

న్యూజిలాండ్ ఇన్నింగ్స్ : కాన్వే (సి) రాహుల్ (బి) షమి 13, రచిన్ (సి) రాహుల్ (బి) షమి 13, విలియమ్సన్ (సి) సూర్య (బి) షమి 69, మిచెల్ (సి) జడేజా (బి) షమి 134 , లేథమ్ (ఎల్బీ) షమి 0, ఫిలిప్స్ (సి) జడేజా (బి) బుమ్రా 41, చాప్‌మాన్ (సి) జడేజా (బి) కుల్దీప్ 2, శాంట్నర్ (సి) రోహిత్ (బి) సిరాజ్ 8, సౌథీ (సి) రాహుల్ (బి) షమి 2, బౌల్ట్ నాటౌట్ 2, ఫెర్గుసన్ (సి) రాహుల్ (బి) షమి 6, ఎక్స్‌ట్రాలు : 30, మొత్తం : (48.5 ఓవర్లలో ఆలౌట్) 327.

బౌలింగ్ : బుమ్రా 10-1-64-1, సిరాజ్ 9-0-78-1, షమి 9.5-0-78-7, జడేజా 10-0-63-0, కుల్దీప్ 10-0-55-1.

50వ 100 ఒకే ఒక్కడు

- వన్డేల్లో 50వ శతకంతో ప్రపంచ రికార్డు
- సచిన్ రికార్డును తిరగరాసిన విరాట్ కోహ్లి



ప్రపంచకప్ సెమీస్‌లో రెండెంకల స్కోరు చేయలేదు. మూడు ప్రపంచకప్‌లు ఆడినా ఎప్పుడూ 500 ప్లస్ పరుగులు చేయలేదు. ప్రపంచకప్ నాకౌట్లో అర్థ సెంచరీ, శతకం పక్కనపెడితే.. కనీసం ఓ బౌండరీ కూడా బాదలేదు. ఇదీ విరాట్ కోహ్లి విమర్శకులు అతడిపై ఎక్కుపెట్టిన బాణం. 2023 ఐసీసీ ప్రపంచకప్‌లో విరాట్ కోహ్లి ఈ విమర్శలకు అన్నింటికి ఒకేసారి సమాధానం చెప్పాడు. ప్రపంచకప్ చరిత్రలోనే ఓ టోర్నీలో 700కు పైగా పరుగులు సాధించిన ఏకైక బ్యాటర్‌గా నిలిచిన విరాట్ కోహ్లి.. న్యూజిలాండ్‌తో సెమీఫైనల్లో శతకంతో చరిత్రే సృష్టించాడు. 113 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సులతో 117 పరుగులు చేసిన విరాట్ కోహ్లి వన్డేల్లో రికార్డు 50వ సెంచరీ సాధించాడు. వన్డే క్రికెట్ చరిత్రలో ఈ ఘనత సాధించిన తొలి ఆటగాడిగా కోహ్లి చరిత్ర సృష్టించాడు. కోల్‌కతలో దక్షిణాఫ్రికాపై శతకంతో సచిన్ టెండూల్కర్ 49 శతకాల రికార్డును సమం చేసిన కోహ్లి.. తాజాగా ముంబయిలో న్యూజిలాండ్‌తో వందతో సచిన్‌ను దాటేశాడు. 49 శతకాలకు సచిన్ టెండూల్కర్ 451 ఇన్నింగ్స్‌ల్లో బ్యాట్ పట్టగా.. విరాట్ కోహ్లి 277వ ఇన్నింగ్స్‌లోనే 49వ శతకం బాదేశాడు. 279వ వన్డే ఇన్నింగ్స్‌లో చారిత్రక 50వ శతకాన్ని సాధించాడు.

వాంఖడెలో ఇన్నింగ్స్ తొమ్మిదో ఓవర్లో భారత్ స్కోరు 71/1 వద్ద క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లి.. జట్టు ప్రణాళికల ప్రకారం ఆఖరు వరకు ఆడే ప్రయత్నం చేశాడు. తొలుత శుభ్‌మన్ గిల్‌తో 86 బంతుల్లో 93 పరుగులు జోడించిన కోహ్లి.. ఆ తర్వాత శ్రేయస్ అయ్యర్‌తో కలిసి 128 బంతుల్లోనే 163 పరుగులు జోడించాడు. ఈ రెండు కీలక భాగస్వామ్యాలతో భారత్ భారీ స్కోరుకు బాటలు వేశాడు. 59 బంతుల్లో అర్థ సెంచరీ సాధించిన కోహ్లి.. 100 మార్కును మరో 53 బంతుల్లోనే చేరుకున్నాడు. శతకానికి చేరువగా ఉండగా కండరాలు పట్టేసినా.. కోహ్లి తగ్గలేదు. చారిత్రక 50వ 100తో ముంబయి వాంఖడె స్టేడియంతో పాటు యావత్ దేశం ఊగేలా చేశాడు. తాజా ప్రపంచకప్‌లో 90.68 స్ట్రయిక్‌రేట్, 101.57 సగటుతో కోహ్లి ఏకంగా 711 పరుగులు చేశాడు. ఓ ప్రపంచకప్‌లో ఇదే అత్యధిక స్కోరు. సచిన్ టెండూల్కర్ 2003లో నెలకొల్పిన 673 పరుగుల రికార్డును కోహ్లి బద్దలు కొట్టాడు. ఇక 2011 సెమీస్‌లో 9, 2015, 2019 సెమీస్‌లో 1, 1 పరుగే చేసిన విరాట్ కోహ్లి ఈసారి మాత్రం లెక్క సరి చేశాడు. 117 పరుగుల రికార్డు శతకంతో ప్రపంచకప్‌లో నాకౌట్లో మేటి ఇన్నింగ్స్ నమోదు చేశాడు.

> వాంఖడె అభిమానుల నడుమ, నా భార్య అనుష్క శర్మ, నా ఆరాధ్య క్రికెటర్ సచిన్ టెండూల్కర్ చూస్తుండగా 50వ శతకం సాధించటం నిజంగా పర్‌ఫెక్ట్ పిక్చర్!. నేను ఈ సెంచరీ ఎలా సాధించాలని కోరుకున్నానో అలాగే అందుకున్నాను. ఈడెన్‌లో చెప్పినట్టు ఇక్కడి దాక వస్తానని ఊహించలేదు. ఇదంతా నాకో కలలా ఉంది. జట్టు ప్రణాళికల మేరకు ఓ ఎండ్‌లో క్రీజులో నిలబడుతూ.. మరో ఎండ్‌లో బ్యాటర్ స్వేచ్ఛగా ఆడేందుకు సహకారం అందిస్తున్నాను. జట్టు కోరితే బౌండరీలు కొట్టేందుకైనా, వికెట్ల మధ్య సింగిల్, డబుల్స్ తీసేందుకైనా సిద్ధమే. జట్టు విజయం కోసం ఎంతైనా చేస్తాను.
>
> - విరాట్ కోహ్లి

ఆసీస్, సఫారీ ఢీ

ఈడెన్‌లో నేడు రెండో సెమీస్ పోరు



కోల్‌కత : ఐసీసీ ప్రపంచకప్ సెమీఫైనల్ పోరు. ఎన్నో అంచనాలు, ఒత్తిడితో కూడిన ఇటువంటి మ్యాచ్‌కు రెండు విధాలుగా సన్నద్ధం కావచ్చు!. కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మక పోరుకు సిద్ధం కావటం లేదా ఇది కూడా మరో మ్యాచ్ అంతే.. అని సన్నద్ధం అవటం. ఇందులో ఏ మార్గం విజయానికి చేరువ అని ఎవరూ చెప్పలేరు. ఐదుసార్లు ప్రపంచకప్ విజేత ఆస్ట్రేలియా నాకౌట్‌లో ఎదురులేని రికార్డుతో ధీమాతో కనిపిస్తుండగా, ప్రపంచకప్ నాకౌట్‌లో అదృష్టం కలిసిరాని జట్టుగా చరిత్రలో నిలిచిన దక్షిణాఫ్రికా ఈసారి మునుపటి లెక్క ఉండదంటూ పట్టుదల ప్రదర్శిస్తోంది. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా నేడు ప్రపంచకప్ రెండో సెమీఫైనల్లో తలపడనున్నాయి. గ్రూప్ దశ మ్యాచ్ సహా ద్వైపాక్షిక సిరీస్‌లో ఆసీస్‌ను చిత్తు చేసిన దక్షిణాఫ్రికా నేడు సెమీస్‌లో అదే స్ఫూర్తితో బరిలోకి దిగుతోంది. గ్లెన్ మాక్స్‌వెల్, మిచెల్ మార్ష్‌లు భారీ శతకాలతో ఆసీస్ శిబిరంలో సరికొత్త ఉత్సాహం తీసుకొచ్చారు. ఇప్పుడు ఆసీస్ సైతం అత్యంత బలమైన జట్టుగా నిలిచింది. సఫారీలకు డికాక్, మార్క్‌రామ్, వాండర్ డసెన్, మార్కో జాన్సెన్, కగిసో రబాడ కీలకం కానుండగా.. ఆస్ట్రేలియాకు మాక్స్‌వెల్, వార్నర్, మార్ష్, కమిన్స్, జంపాలు కీలకం. దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా సెమీఫైనల్స్‌కు వర్షం ముప్పు పొంచి ఉంది. దీంతో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిని గమనంలో ఉంచుకుని టాస్ నెగ్గిన జట్టు ఛేదనకు మొగ్గుచూపనుంది!.

టీ20 సిరీస్‌కు పాండ్య దూరం



ముంబయి : భారత ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య చీలమండ గాయం నుంచి కోలుకునేందుకు మరింత సమయం పట్టనుంది. ప్రపంచకప్ నాకౌట్ మ్యాచులకు అందుబాటులో ఉంటాడని ఆశించినా.. ఫిట్‌నెస్ టెస్టు సమయంలో వాపు రావటంతో వరల్డ్‌కప్‌కు దూరమయ్యాడు. తాజాగా నవంబర్ 23 నుంచి ఆసీస్‌తో జరుగనున్న టీ20 సిరీస్‌లోనూ పాండ్య ఆడటం లేదు. ఈ మేరకు బీసీసీఐ వైద్య బృందం పాండ్యకు ఎనిమిది వారాల విశ్రాంతి సూచించింది. ప్రపంచకప్ జట్టులో మెజార్టీ ఆటగాళ్లు ఆసీస్‌తో పొట్టి పోరుకు దూరంగా ఉండనున్నారు. ఆసియా క్రీడలకు వెళ్లిన యువ జట్టును టీ20 సిరీస్‌కు ఎంపిక చేయనున్నారు. చీఫ్ కోచ్ ద్రవిడ్ కాంట్రాక్టు ప్రపంచకప్‌తో ముగియనుంది. దీంతో వీవీఎస్ లక్ష్మణ్ ఆసీస్ సిరీస్‌కు చీఫ్ కోచ్‌గా ఉండనున్నాడు.

అదిరిపోయే మసాలా రుచులు

చలికాలం వచ్చిందంటే చాలు వేడివేడిగా, కారం కారంగా తినాలని పిస్తుంది. రోజు ఒకే రకం కూరగాయలు తినీ తినీ బోరుకొట్టి వుంటుంది. కొంతమంది స్పెషల్ వంటకాల కోసం రెస్టా రెంట్ల చుట్టూ తిరుగు తుంటారు. ఎంత రుచిగా ఉన్నా, అందులో వాడే నూనెలు అనారోగ్యాలకు హేతువులే కదా... అలా కాకుండా ఇంట్లోనే కొత్త రుచుల కోసం ప్రయోగాలు చేయ వచ్చు. రాజ్మా మసాలా, దమ్ ఆలూ, జీరా ఆలూ, చోలే మసాలా వంటి రెస్టారెంట్ల రుచులను ఇంట్లోనే చేసుకో వచ్చు. అదెలాగో ఈరోజు తెలుసుకుందాం...

రాజ్మా మసాలా




కావాల్సిన పదార్థాలు : రాజ్మా – రెండు కప్పులు, నీరు – నాలుగు కప్పులు, ఉప్పు – చెంచా, వంట నూనె – మూడు చెంచాలు, టమాటాలు – నాలుగు (సన్నగా తరిగి పెట్టుకోవాలి), ఉల్లిపాయ – రెండు (సన్నగా తరిగినవి), సన్నగా తరిగిన పచ్చిమిర్చి – రెండు, అల్లం – వెల్లుల్లి పేస్ట్ – చెంచా, ధనియాల పొడి – చెంచా, కసూరి మేథి – చెంచా, జీలకర్ర – చెంచా, కారం – చెంచా, గరం మసాలా – చెంచా, పసుపు పొడి – చెంచా, తరిగిన కొత్తిమీర – రెండు చెంచా, నెయ్యి – చెంచా.

తయారు చేసే విధానం : రాజ్మాను ముందు రోజు రాత్రి నీటిలో నానబెట్టాలి. ఉదయం నీటిని వంపేసి కడగాలి. బీన్స్‌లో రెండు కప్పుల నీరు, టీస్పూన్ ఉప్పు వేసి కుక్కర్లో ఉడికించాలి. ఒక విజిల్ వచ్చిన తర్వాత సన్నని మంట మీద మరో 15 నిమిషాలు ఉడికించి దించుకోవాలి. రాజ్మా చల్లారిన తర్వాత ఓ పాన్‌లో నూనె పోసి వేడి చేసి జీలకర్ర, ఉల్లిపాయ వేసి సన్నని మంట మీద వేయించాలి. తర్వాత అల్లం–వెల్లుల్లి పేస్ట్, తరిగిన పచ్చిమిర్చి వేయాలి. ఈ తర్వాత టమాటా ముక్కలు వేసి సన్నని మంట మీద ఐదు నిమిషాలు ఉడికించాలి. ఇప్పుడు పసుపు, ధనియాల పొడి వేసి బాగా కలపాలి. తర్వాత గరం మసాలాతో పాటు కారం కూడా వేయ్యాలి. మసాలాను సరిగ్గా కలిపి, నూనె గిన్నె అంచుల వద్ద వేరు కావడం ప్రారంభమయ్యే వరకు సన్నని మంట మీద ఉడికించాలి. తర్వాత ఉడికించిన రాజ్మా బీన్స్ వేసి బాగా కలపాలి. గ్రేవీకి కోసం రెండు, మూడు కప్పుల నీరు పోయాలి. పాన్‌పై మూతపెట్టి 20–30 నిమిషాలు ఉడికించాలి. తర్వాత నెయ్యి వేసి బాగా కలపాలి. చివరగా పిండి చేసిన కసూరి మెథీ, కొత్తిమీరతో గార్నిష్ చేయాలి. దీన్ని అన్నంతో వేడివేడిగా తింటే రుచి అదిరిపోతుంది.

చోలే మసాలా

కావాల్సిన పదార్థాలు : తెల్ల శెనగలు – ఒక కప్పు, నీరు – ఆరు కప్పులు, ఉప్పు – రుచికి సరిపడా, టీ బ్యాగ్ – ఒకటి, ధనియాలు – చెంచా, సోంపు గింజలు – చెంచా, జీలకర్ర – చెంచా, బిర్యాని ఆకు – ఒకటి, కారం – చెంచా, ఏలకులు – ఒకటి, దాల్చిన చెక్క – అంగుళం, లవంగం – ఒకటి, నల్ల మిరియాలు – మూడు, పొడి దానిమ్మ గింజలు (అనార్ ధన) – చెంచా, టమాటా (సగానికి కట్ చేయాలి) – రెండు, అల్లం తురుము – చెంచా, వెల్లుల్లి – మూడు రెబ్బలు, నూనె – రెండు చెంచాలు, ఉల్లి పాయ (తరిగి) – ఒక కప్పు, వాము – అర చెంచా, పచ్చిమిర్చి ముక్కలు – 10, కొత్తిమీర – గార్నిష్ కోసం.

తయారు చేసే విధానం : శెనగలు బాగా కడిగి నాలుగు కప్పుల నీరు పోసి 10–12 గంటలు నానబెట్టాలి. నానని తర్వాత ప్రెషర్ కుక్కర్‌లో నీటితో పాటు నానబెట్టిన శెనగలు, రెండు చెంచాల ఉప్పు, టీబ్యాగ్ వేసి పెద్ద మంట మీద రెండు నిమిషాలు ఉడకబెట్టాలి. ఉడకబెట్టిన తర్వాత టీబ్యాగ్ తీసేయాలి. తర్వాత అదే కుక్కర్‌లో రెండు కప్పుల నీరు కలిపి 8–10 విజిల్స్ వచ్చే వరకు ఉడికించి, దించేయాలి. అది చల్లారే వరకు పక్కన పెట్టుకోవాలి. ఓ పాన్‌లో నూనె వేడి చేసి ధనియాలు, సోంపు, జీలకర్ర, బిర్యానీ ఆకు, కారం, ఏలకులు, దాల్చిన చెక్క, లవంగాలు, మిరియాలు, ఎండిన దానిమ్మ గింజలు వేసి కలపాలి. ఇవన్నీ పచ్చి వాసన పోయే వరకు వేయించు కోవాలి. బాగా వేగిన తర్వాత మిక్సీజార్‌లో వేసి మెత్తగా పొడి చేసి పక్కన పెట్టుకోవాలి. అలాగే టమాటాలు, వెల్లుల్లి, తురిమిన అల్లం, చిటికెడు ఉప్పు కూడా వేసి పేస్ట్ చేయాలి. ఓ పాన్‌లో నూనె వేడి చేసి అందులో జీరాను గోధుమ రంగు వచ్చే వరకు సన్న మంట మీద వేయించాలి. తర్వాత తరిగిన ఉల్లిపాయ, అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి రెండు నిమిషాలు ఉడికించాలి. తర్వాత టమాటా పేస్ట్ వేసి బాగా కలుపుతూ వేయించుకోవాలి. అందులోని నీరు అంతా ఆవిరైపోయి, నూనె మసాలా నుండి వేరు అయ్యేవరకు ఉడికించాలి. ఇప్పుడు ముందుగా పొడి చేసి పెట్టుకున్న మసాలా ఒక చెంచా, కారం, వాము, పచ్చిమిర్చి ముక్కలు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని రెండు మూడు నిమిషాలు ఉడికించాలి. తర్వాత కుక్కర్‌లో ఉడికించి పెట్టుకున్న శెనగలను మసాలాలో వేసి బాగా కలిపి కొద్దిగా చిక్కబడే వరకు ఉడికించి దించేయాలి. చివరిలో కొత్తిమీరతో అలంకరించి వేడిగా వడ్డించుకోవచ్చు.



జీరా ఆలూ



కావాల్సిన పదార్థాలు : నూనె – చెంచా, జీలకర్ర (జీరా) – రెండు చెంచాలు, ఉడికించి ఆలూ (ఒలిచి ముక్కలుగా కట్ చేసినవి) – రెండు పెద్దవి, ఉప్పు – రుచికి సరిపడా, కారం – చెంచా, పసుపు – కొద్దిగా, ధనియాల పొడి – రెండు చెంచాలు, మామిడి పొడి (అమ్చూర్) – చెంచా, గరం మసాలా – చెంచా, ఎండిన మెంతి ఆకులు (కసూరి మేథీ) – కొద్దిగా (అలంకరించడం కోసం).

తయారు చేసే విధానం : ఓ కడాయిలో నూనె పోసి వేడిచేసి జీలకర్ర వేయాలి. తర్వాత ఉడికించిన ఆలుగడ్డ ముక్కలు వేసి సుమారు రెండు నిమిషాలు బాగా కదిలించాలి. తర్వాత ఉప్పు, కారం, పసుపు వేసి కలపాలి. పచ్చివాసన పోయాక ధనియాల పొడి, అమ్చూర్ కూడా వేసి బాగా కలపాలి. చివరగా గరం మసాలా పొడి వేసి బాగా కలపాలి. దించే ముందు కసూరి మేథీతో అలంకరిస్తే జీరా ఆలూ రెడీ.



దమ్ ఆలూ

కావాల్సిన పదార్థాలు :

గ్రేవీ కోసం : లవంగాలు – మూడు, ఆవాలు – చెంచా, నూనె – రెండు చెంచాలు, తరిగిన పచ్చిమిర్చి – రెండు, దాల్చిన చెక్క – అంగుళం, బే ఆకు – ఒకటి, కొత్తిమీర – చెంచా, జీలకర్ర – చెంచా, సోంపు గింజలు – చెంచా, నల్ల మిరియాలు – చెంచా, ఏలకులు – మూడు, జీడిపప్పు – పది, తరిగిన టమోటా – ఒకటి, తరిగిన ఉల్లిగడ్డ – ఒకటి, అల్లం–వెల్లుల్లి పేస్ట్ – చెంచా.

ఆలు తయారీ కోసం : ఆలూ – పది, నీరు – రెండు కప్పులు, నూనె – రెండు లేదా మూడు చెంచాలు, కారం – చెంచా, పసుపు – చెంచా, ఉప్పు – రుచికి సరిపడా.

దమ్ ఆలూ కర్రీ కోసం : ఆవ నూనె – రెండు చెంచాలు, కసూరి మేతి (చూర్ణం చేసింది) – చెంచా, పెరుగు – కప్పు, కారం – చెంచా, పసుపు – కొద్దిగా, ధనియాల పొడి – చెంచా, జీలకర్ర – చెంచా, ఉప్పు – రుచికి సరిపడా.

తయారు చేసే విధానం : మొదట ఆలూను ప్రెజర్ కుక్కర్‌లో రెండు కప్పుల నీరు, కొద్దిగా ఉప్పు వేసి ఉడకబెట్టాలి. రెండవ సారి విజిల్ వచ్చిన తర్వాత దించేయాలి. ఆలూ తోలు తీసేసి కట్ చేసుకోవాలి. ఇప్పుడు దమ్ ఆలూ గ్రేవీ కోసం ఓ కడాయిలో నూనె పోసి నూనె వేడి చేయాలి. తర్వాత పచ్చిమిర్చి, దాల్చిన చెక్క, జీడిపప్పు, ఏలకులు, జీలకర్ర, సోపు, కొత్తిమీర, బిర్యానీ ఆకు, లవంగాలు, నల్ల మిరియాలు వేసి వేగించాలి. తరిగిన ఉల్లిగడ్డ వేసి రెండు నిమిషాలు వేయించాలి. తర్వాత అల్లం–వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించాలి. ఇప్పుడు టమాటాలు వేసి సన్నని మంట మీద మరో మూడు నిమిషాలు వేయించి పక్కన పెట్టుకోవాలి. చల్లారిన తర్వాత మిక్సీలో మెత్తగా పేస్ట్ చేయాలి. మరో కడాయిలో కొంచెం నూనె వేడి చేసి పసుపు, కారం వేసి ఉడికించి పెట్టుకున్న ఆలుగడ్డ వేసి 5–7 నిమిషాలు వేయించాలి. ఓ టిష్యూ పేపర్‌పై ఆలూ ముక్కలు తీసి పక్కన పెట్టుకోవాలి. అదే కడాయిలో నూనె పోసి కాస్త వేడెక్కాక జీలకర్ర వేయాలి. పక్కన పెట్టుకున్న టమాటా పేస్టును కూడా అందులో వేయాలి. 3–4 నిమిషాలు సన్న మంట మీద ఉడికించాలి. ఆ పేస్ట్‌లో కారం, పసుపు, కొత్తిమీర వేయాలి. పేస్ట్ నుండి నూనె వేరు అయ్యే వరకు కదిలించాలి. తర్వాత మంటను ఆపేసి అందులో పెరుగు వేసి తిప్పాలి. దాంతో గ్రేవీలో ముద్దలు ఉండవు. మళ్ళీ స్టౌ మీద పెట్టి ఒకటి రెండు నిమిషాలు వేడి చేస్తూ కదిలించాలి. గ్రేవి కాస్త ఎక్కువ కావాలనుకుంటే కొద్దిగా నీటిని పోసి ఒకసారి పొంగులా వచ్చే వరకు ఉడికించాలి. తర్వాత వేయించిన ఆలూ వేసి మూతపెట్టేయాలి. తక్కువ మంట మీద 15–20 నిమిషాలు ఉడికించాలి. చివరగా పిండి చేసిన కసూరి మేథీని వేసి దింపేయాలి. పుల్కా, పులావ్‌తో తింటే చాలా రుచిగా ఉంటుంది.

డార్క్ చాక్లెట్ తింటే...

చలికాలం వచ్చిందంటే చాలు అనేక సీజనల్ వ్యాధులు చుట్టుముడతాయి. అందువల్ల ఈ కాలంలో పోషకాలు ఎక్కువ ఉన్న ఆహారం తీసుకోవాలని డాక్టర్లు సలహాలిస్తుంటారు. అయితే చలికాలంలో చాక్లెట్లు తింటే జలుబు చేస్తుందని పిల్లలను చాక్లెట్ తినవద్దని తల్లిదండ్రులు చెబుతుంటారు. కానీ వాస్తవానికి డార్క్ చాక్లెట్ తింటే చాలా ప్రయోజనాలు కలుగుతాయి. ఎందుకంటే డార్క్ చాక్లెట్ తయారీలో వాడే కోకో పౌడర్లో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. అందువల్ల శరీరంలో రోగనిరోధక వ్యవస్థ బలపడి ఎటువంటి ఇన్ఫెక్షన్లు దరిచేరవు. శరీరంలో వేడిని పెంచి చలిని తట్టుకునే శక్తిని ఇస్తుంది. ఈ డార్క్ చాక్లెట్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో చూద్దాం.

రక్తపోటును తగ్గిస్తుంది : డార్క్ చాక్లెట్‌లో అధికంగా ఉండే మెగ్నీషియం రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. డార్క్ చాక్లెట్ తినడం వల్ల మీ శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ లెవల్ పెరుగుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. నైట్రిక్ ఆక్సైడ్ శరీరంలో సహజంగా సంభవించే పదార్థం. ఇది రక్త నాళాలలో చిన్న గ్రాహకాలపై పనిచేసి వాటిని విడదీయడానికి సహాయపడుతుంది, తద్వారా రక్తపోటు తగ్గుతుంది.

కొవ్వును తగ్గిస్తుంది : డార్క్ చాక్లెట్ తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ అయిన హెచ్‌డిఎల్‌ను పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇది హృదయ సంబంధ వ్యాధులు, హార్ట్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది.

మెరుగైన మెదడు పనితీరు : జ్ఞాపకశక్తిని పెంచడానికి, మెదడును ఉత్తేజం చేయడానికి డార్క్ చాక్లెట్ సహాయపడుతుంది. 2012లో నాటింగామ్ విశ్వవిద్యాలయ పరిశోధకులు డార్క్ చాక్లెట్ తినడం వల్ల మెదడులోని కొన్ని ముఖ్య ప్రాంతాలకు రక్త ప్రవాహం పెరుగుతుందని కనుగొన్నారు. ఇది మెదడు పనితీరును, అప్రమత్తతను మెరుగుపరుస్తుంది. 2013లో న్యూరాలజీ జర్నల్‌లో ప్రచురించబడిన మరో అధ్యయనంలో ప్రతిరోజూ డార్క్ చాక్లెట్ తినడం ద్వారా మీ జ్ఞాపకశక్తి దాదాపు 30 శాతం పెరుగుతుందని, మీ సమస్య పరిష్కార నైపుణ్యాలు కూడా మెరుగవుతాయని తేలింది.

గుండె ఆరోగ్యం : డార్క్ చాక్లెట్ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని 2015లో జరిగిన ఒక అధ్యయనంలో తేలింది. 2014లో అమెరికన్ కెమికల్ సొసైటీ (ఎసిఎస్) సమర్పించిన మరొక అధ్యయనంలో డార్క్ చాక్లెట్ తినేటప్పుడు కడుపులోని గట్ బ్యాక్టీరియాను బయటికి పంపిస్తుందని పేర్కొంది. దీంతో ప్రతిరోజూ చాక్లెట్ తినడం వల్ల గణనీయమైన మొత్తంలో హృదయ సంబంధ వ్యాధులు, హార్ట్ స్ట్రోక్ ప్రమాదాలు తగ్గుతాయని తేలింది.

బరువు అదుపులో : కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం 1000 మంది అమెరిన్లపై అధ్యయనం నిర్వహించింది. ఈ అధ్యయనంలో అప్పుడప్పుడు చాక్లెట్ తిన్న వారి కంటే ఎక్కువగా తిన్నవారే సన్నగా ఉన్నారని తేలింది. డార్క్ చాక్లెట్ కేలరీలతో నిండి ఉన్నప్పటికీ, బరువు తగ్గడానికి అనుకూలంగా ఉండే పదార్థాలు ఇందులో ఉన్నాయని పరిశోధకులు పేర్కొన్నారు. భోజనం చేసిన తర్వాత డార్క్ చాక్లెట్‌ను తింటే బరువు పెరగడాన్ని అరికట్టే అవకాశం ఉందని మరో అధ్యయనం తెలిపింది.



అమ్ముడుపోయే వారికి ఓట్లు వేయొద్దు

(మొదటిపేజీ తరువాయి)

ఎవరికి ఓటు వేస్తే భద్రంగా ఉంటుందో, ఓటు విలువ, గౌరవం పెరుగుతుందో వారికి ఓటు వేయాల్సిన బాధ్యత ప్రజల మీద ఉందని విజ్ఞతతో ఆలోచించాలన్నారు. అవినీతి, దోపిడీ చేసి సంపాదించిన డబ్బులు పెట్టి ఓట్లు కొనుక్కొని, ఎమ్మెల్యే పదవిని అమ్ముకునే వారికి ఓట్లు వేయొద్దని, బోడేపుడి వారసుడు భూక్య వీరభద్రంను గెలిపించాలని కోరారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ.. గతంలో వైరాలో గెలిచిన ఎమ్మెల్యేలు ఏ పార్టీ తరపున గెలిచారో, ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆలోచించి ఓట్లు వేయాలని, ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా గెలిపించిన ప్రజలను మోసం చేసి కారు ఎక్కి ప్రగతి భవనం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. భూక్యా వీరభద్రం పోడు రైతుల హక్కుల కోసం చర్లపల్లి జైలులో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించారని గుర్తుచేశారు. అభ్యర్థి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ.. ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తున్న తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో ప్రజా గొంతుక అవుతానని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, పారుపల్లి ఝూన్సీ, మండల నాయకులు బాజోజు రమణ, తూము సుధాకర్, కిలారు శ్రీనివాసరావు, బాణాల శ్రీనివాసరావు, గుడిమెట్ల మోహనరావు పాల్గొన్నారు.

మధిర నియోజకవర్గ సమగ్రాభివద్ధి సీపీఐ(ఎం)తోనే సాధ్యం : పాలడుగు భాస్కర్

మధిర నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సీపీఐ(ఎం)తోనే సాధ్యమని మధిర అసెంబ్లీ సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ తెలిపారు. బుధవారం మధిర పట్టణంలో పార్టీ పట్టణ కార్యదర్శి మండవ ఫణింద్ర కుమారి అధ్యక్షతన ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నుండి స్టేషన్ రోడ్, హరిజనవాడ, విజయవాడ రోడ్డు, ముస్లిం బజార్, యాదవ బజార్, మెయిన్ రోడ్, లడక బజార్‌లలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమం కోసం పాటుపడతానని, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు శీలం నరసింహారావు, ఒంగురి రాములు, తదితరులు పాల్గొన్నారు.

ముంపు బాధితులకు న్యాయం : మచ్చా వెంకటేశ్వర్లు

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు పార్టీ ఫిరాయింపుల మీద ఉన్న శ్రద్ధ.. గోదావరి వరద ముంపు బాధితుల సమస్యపై లేదని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య విమర్శించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సీపీఐ(ఎం) అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవడం ద్వారా వరద ముంపు బాధితులకు న్యాయం జరుగుతుందని వివరించారు. పార్టీలు మార్చే నాయకులను నమ్ముకుంటే వారు అమ్ముడుపోయిన విధంగానే ప్రజలను కూడా అమ్ముకుంటారని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయించడంలో విఫలమైన ఎమ్మెల్యే, కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు అడిగే నైతికత లేదన్నారు. డబ్బు, మద్యం తదితర ప్రలోభాలను ప్రజలు తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, మండల కార్యదర్శి కారం నరేష్, మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంలో యర్రా శ్రీకాంత్ ప్రచారం

ఖమ్మంలో నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం)కి ఓటేసి తనను అసెంబ్లీకి పంపాలని సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ఖమ్మం టూ టౌన్ లోని పెవిలియన్ గ్రౌండ్, మామిళ్ళగూడెం ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికల్లో డబ్బుతో గెలవాలని చూస్తున్నారని, వారు ఎప్పుడైనా ప్రజా సమస్యలపై పోరాడారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మారణహోమం వెనుక..!

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయి. ఇతర క్షేత్రాలతో పోలిస్తే గ్యాస్ నిల్వలు తక్కువగానే ఉన్నప్పటికీ చమురు నిల్వలు మాత్రం గణనీయంగానే ఉన్నాయి. టర్కీ దేశం ఏటా సగటున 58–60 టీసీఎంల గ్యాస్‌ను వినియోగిస్తుంది. గాజా చమురు క్షేత్రాల్లో కనుగొన్న గ్యాస్ నిల్వలు ఆరు నెలల పాటు టర్కీ అవసరాలు తీరుస్తాయి.

సవాళ్లు...విభేదాలు

సముద్ర పరిధి విషయంలో తూర్పు మధ్యధరా ప్రాంతంలోని దేశాల మధ్య తీవ్రమైన విభేదాలు ఉన్నాయి. ఎందుకంటే వాటి ఇంధన సామర్థ్యం ఎక్కువగానే ఉంది. ఈ నేపథ్యంలో టర్కీ–సైప్రస్ (టీఆర్ఎన్‌సీ), గ్రీస్–టర్కీ, ఇజ్రాయిల్–లెబనాన్, ఇజ్రాయిల్–పాలస్తీనా మధ్య విభేదాలు పొడసూపాయి. విభేదాలపై చర్చించి, వాటిని పరిష్కరించుకునేందుకు ఈ దేశాలు తమ పరిశీలకులతో కలిసి తూర్పు మధ్యధరా ఫోరంలో చర్చలు జరుపుతున్నాయి. టర్కీ ఆలస్యంగా వచ్చి సంప్రదింపుల్లో భాగస్వామి అయింది. లెబనాన్, టర్కీ దేశాలు ఫోరం చర్చల్లో సరిగా పాల్గొనకపోవడంతో సమస్య పరిష్కారానికి అవరోధం ఏర్పడింది. తూర్పు మధ్యధరా ప్రాంతంలో అనేక సవాళ్లు ఉన్నాయి. తరచుగా అక్కడ ఘర్షణలు జరుగుతుంటాయి. ఇలాంటి వాతావరణంలో గాజా తీరం నుండి గ్యాస్, చమురు నిక్షేపాలను వెలికితీయడం సాధ్యమేనా అన్న ప్రశ్న తలెత్తుతోంది.

అయితే ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో గాజా సముద్ర క్షేత్రాల నుండి గ్యాస్, చమురును వెలికితీయడం సాధ్యమేనని చెప్పవచ్చు. కాకుంటే అక్కడి భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ఘర్షణల కారణంగా వనరుల ఉత్పత్తిపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. ఫలితంగా ఇంధన ఉత్పత్తి సాధ్యం కావడం లేదు.

1948 నుండే ఘర్షణలు

ఇజ్రాయిల్, పాలస్తీనా మధ్య ఘర్షణలు ఈనాటివి కావు. 1948లో ఇజ్రాయిల్ ఏర్పడినప్పటి నుండే ఇవి కొనసాగుతున్నాయి. తరచుగా జరిగిన ఘర్షణలు చివరికి పూర్తి స్థాయి యుద్ధాలుగా రూపాంతరం చెందాయి. దీంతో ఈ ప్రాంతంలో భౌగోళిక రాజకీయ ముప్పు పెరిగింది. గాజా క్షేత్రంలో కార్యకలాపాలు సాగించాలని అనుకునే ఇంధన కంపెనీలు పరికరాలు, సిబ్బంది రక్షణ విషయంలో సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ముప్పు అధికంగా ఉన్న ప్రాంతాల్లో పని చేస్తున్న కంపెనీలు బీమా సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నాయి. అయితే గాజాలో బీమా ఖర్చు గ్యాస్ ఉత్పత్తి లాభాల కంటే రెట్టింపు, కొన్ని సందర్భాల్లో మూడు రెట్లు కూడా అవుతోంది. అయినా బీమా కంపెనీలు ఇజ్రాయిల్ దాడులపై ఎలాంటి హామీలు ఇవ్వడం లేదు. దీంతో ఏం చేయాలో తెలియక కంపెనీలు విలవిల్లాడుతున్నాయి. హమాస్ దాడుల తర్వాత తమర్ క్షేత్రంలో ఇజ్రాయిల్ ఉత్పత్తిని నిలిపివేసింది. ఘర్షణ ప్రమాదానికి ఇదో ఉదాహరణ.

ఒప్పందం అసాధ్యమే

పాలస్తీనా ఇంధన అవసరాలు తీరాలంటే గాజాలోని చమురు వనరులు ఎంతో కీలకం. అయితే వాటిని వెలికితీయాలంటే ఇజ్రాయిల్‌తో రాజీ పడక తప్పని పరిస్థితి. ఉత్పత్తి నిలిపివేతకు బ్రిటీష్ గ్యాస్ కంపెనీ 2000వ సంవత్సరంలో తీసుకున్న నిర్ణయాన్ని ఈ నేపథ్యంలోనే చూడాల్సి ఉంటుంది. గ్యాస్, చమురు తవ్వకాలపై ఇజ్రాయిల్, పాలస్తీనా తరచూ సంప్రదింపులు జరుపుతూనే ఉన్నాయి. అయితే ఇప్పటి వరకూ ఎలాంటి ఒప్పందం కుదరలేదు. సమీప భవిష్యత్తులో కుదిరే అవకాశాలూ కన్పించడం లేదు. ఈ నేపథ్యంలో అక్కడి వనరులు, ఉత్పత్తిపై పరిశీలన జరపాల్సిన అవసరం ఉంది.

నిల్వలు ఉన్నా...

1999 నుండి తూర్పు మధ్యధరా ప్రాంతంలో ఇజ్రాయిల్ గ్యాస్ నిక్షేపాలను అన్వేషిస్తూనే ఉంది. 1999లో ఆ ప్రక్రియ ఊపందుకుంది. ఆ ఏడాది అష్‌దాద్ ఓడరేవు సమీపంలో ఓ చిన్నపాటి సహజ వాయువు నిల్వ కన్పించింది. 2009లో హైఫా తీరంలో 260 బీసీఎంల గ్యాస్‌ను కనుగొన్నారు. ఓ సంవత్సరం తర్వాత లెవియాథన్ క్షేత్రంలో 600 బీసీఎంల గ్యాస్ (18 ట్రిలియన్ క్యూబిక్ అడుగులు) నిల్వలు కన్పించాయి. 2019లో ఎనర్జియన్ చమురు–గ్యాస్ కంపెనీ కరిష్, తనిన్ క్షేత్రాల్లో 68 బీసీఎంల గ్యాస్‌ను, 34 మిలియన్ బ్యారల్స్ తేలికపాటి చమురును కనుగొంది. ఇజ్రాయిల్ వద్ద 700 బీసీఎంల గ్యాస్ నిల్వలు ఉన్నాయని ఈఐఏ సమాచారం ధృవీకరించింది. ఇటీవలి కాలంలో కనుగొన్న నిక్షేపాలతో కలిపి ఇది 750 బీసీఎంలకు చేరిందని నిపుణులు చెబుతున్నారు. దీనితో పాటు ఆ దేశం వద్ద 50 మిలియన్ బ్యారల్స్ చమురు కూడా ఉంది.

2000వ సంవత్సరం నుండి ఈ క్షేత్రాల్లో ఇజ్రాయిల్ ఉత్పత్తిని కొనసాగిస్తోంది. తాజా సమాచారం ప్రకారం 2022లో ఇజ్రాయిల్ గ్యాస్ ఉత్పత్తి 21.9 బీసీఎంలు. దేశీయంగా 11.5 బీసీఎంల వినియోగం జరుగుతోంది. మిగిలిన నిల్వల్ని జోర్డాన్, ఈజిప్ట్ కొనుగోలు చేస్తున్నాయి. ఈజిప్ట్ కొనుగోళ్లు గత సంవత్సరం 48.5% పెరిగాయి. ఇజ్రాయిల్ వద్ద రష్యా, ఇరాన్, ఖతార్ వద్ద ఉన్నన్ని గ్యాస్ నిల్వలు లేనప్పటికీ పాలస్తీనాతో జరుగుతున్న ఘర్షణను పరిగణనలోకి తీసుకుంటే దాని వద్ద నిల్వలు గణనీయంగానే ఉన్నాయని చెప్పాలి.

ఇజ్రాయిల్ లక్ష్యం అదే

గ్యాస్ ఉత్పత్తిని పెంచుకోవాలన్న ఇజ్రాయిల్ లక్ష్యమే యుద్ధానికి దారితీసింది. లక్షలాది పాలస్తీనా ప్రజలు నిరాశ్రయులవ్వడానికి కారణమైంది. గ్యాస్, చమురు కోసం ఇజ్రాయిల్ జరుపుతున్న మారణహోమం పాలస్తీనా ప్రజల హక్కులను కాలరాస్తోంది. గాజా, వెస్ట్‌బ్యాంక్, తూర్పు జెరుసలేంపై పూర్తి ఆధిపత్యం చెలాయించాలన్నది ఇజ్రాయిల్ ఆకాంక్ష. ముందుగా గాజాపై పట్టు బిగించి, ఆ తర్వాత అక్కడి గ్యాస్ నిక్షేపాలను సొంతం చేసుకోవాలని ఇజ్రాయిల్ భావిస్తోంది.

టెన్త్ ఫీజు చెల్లింపు గడువు 2 వరకు పెంపు

నవతెలంగాణ బ్యూరో – హైదరాబాద్

పదోతరగతి పరీక్షలు–2024 మార్చిలో హాజరయ్యే విద్యార్థులు ఫీజు చెల్లింపు గడువును వచ్చేనెల రెండో తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆలస్య రుసుం రూ.50తో వచ్చేనెల 12 వరకు, రూ.200తో అదేనెల 21 వరకు, రూ.500తో వచ్చే ఏడాది జనవరి మూడో తేదీ వరకు ఫీజు చెల్లించేందుకు అవకాశముందని తెలిపారు. ఆయా తేదీల్లో సాధారణ సెలవులుంటే మరుసటి రోజు ఫీజు చెల్లించొచ్చని సూచించారు. విద్యార్థులు ఇతర సమాచారం కోసం www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు. వచ్చేఏడాది మార్చిలో పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఆదివాసీ, లంబాడాలు కాంగ్రెస్‌కు రెండు కండ్ల లాంటి వారని, ఈ ఎన్నికల్లో చెరో ఆరు టికెట్లు కేటాయించి సమన్యాయం చేశామని తెలిపారు. రాష్ట్రంలో ఓట్లు చీలిపోకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నీళ్ల, నిధులు, నియామకాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని చెప్పిన కేసీఆర్.. తెలంగాణ పాలనలో వాటిని ఎందుకు అమలు చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయనుకున్న నిరుద్యోగులకు ఈ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో మొండిచెయ్యి చూపించారని విమర్శించారు. కుప్టి ప్రాజెక్టు పదేండ్లయినా నిర్మాణం జరగడం లేదని, మళ్లీ అడుక్కునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తండాలు, గూడేలను పంచాయతీలను చేశామని గొప్పలు చెప్పిన కేసీఆర్.. వాటికి పక్కా భవనాలు ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. రూ.వేల కోట్ల బకాయిలు సర్పంచ్‌లకు ఇవ్వకపోవడంతో ఆత్మహత్యలు చేసుకున్నారని.. ఖాళీ మద్యం సీసాలు అమ్ముకొని డబ్బులు తీసుకోవాలని మంత్రి దయాకర్‌రావు చెప్పారని ఇలాంటి వారిని దేనితో కొట్టాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. 80వేల పుస్తకాలు చదివిన కేసీఆర్.. ఇసుక మీద బ్యారేజీ కడుతారా అని ప్రశ్నించారు. కేసీఆర్ అవినీతికి మేడిగడ్డ బలైపోయిందని, అన్నారం కుంగిపోయిందని.. సుందిళ్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. గతంలో మంత్రులను సైతం ప్రగతిభవన్‌కు రానీయని ముఖ్యమంత్రి ప్రస్తుతం బడి పిల్లలకు కూడా గులాబీ కండువాలు కప్పుతున్నారని ఎద్దేవా చేశారు. అచ్చంపేట అడవుల్లో పుట్టిన నాకు ఆదివాసుల జీవన పరిస్థితులు తెలుసన్నారు.

అధికారంలోకి రాగానే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకుంటామని.. నెల రోజుల్లోనే బోథ్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటుచేస్తామని హామీనిచ్చారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్, జడ్పీటీసీలు గోక గణేష్‌రెడ్డి, మల్లెపూల నర్సయ్య, ఎంపీపీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జనగామ గడ్డ నుంచే కేసీఆర్ పతనం మొదలు

జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పోరాటాలకు అడ్డా అయిన జనగామ గడ్డ నుంచే కేసీఆర్‌ను బొంద పెట్టాలన్నారు. పదేండ్లు అవినీతి పాలన సాగించిన కేసీఆర్ గడీల పాలనకు పాతర వేయాలన్నారు. తెలంగాణ తొలి, మలి దశలో పాల్గొన్న ఉద్యమకారులకు కేసీఆర్ ద్రోహం చేశాడన్నారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంతో నైజాం రజాకార్లను తరిమిన అనుభవం ఈ ప్రాంత ప్రజలకు ఉంద న్నారు. పౌరుషాల ప్రాంతం జనగామ గడ్డ నుంచి కేసీఆర్ కమిషన్ల కోసం పంపిన పల్లా రాజేశ్వర్ రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వారి కుటుంబాలను పరామర్శించడానికి టైం లేదు కానీ పార్టీ ఫిరాయింపులు చేసుకుంటున్న పొన్నాలను పార్టీలోకి పిలవడానికి వెళ్లేందుకు మాత్రం సమయం ఉందా అని ప్రశ్నించారు. 40 ఏండ్లుగా ఈ ప్రాంత ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పొన్నాల లక్ష్మయ్యను కంటికి రెప్పలా కాపాడుకుంటే.. కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తుందో లేదో చివరి వరకు చూడకుండానే పార్టీ మారారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన గ్యారెంటీలన్నీ అమలు చేస్తామని, చేర్యాలను డివిజన్ కేంద్రంగా ప్రకటిస్తామన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరు ప్రతాపరెడ్డికి ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, నాయకులు పరమేశ్వరులు, మేడ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

35 మందితో ఎన్సీఈఆర్టీ కమిటీ

(మొదటిపేజీ తరువాయి)

రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్సీఈఆర్టీ) ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. చరిత్ర, భూగోళశాస్త్రం, రాజకీయ శాస్త్రం, సామాజిక శాస్త్రం, మనస్తత్వశాస్త్రం సిలబస్, టీచింగ్–లెర్నింగ్ మెటీరియల్‌ను అభివృద్ధి చేయడానికి కమిటీని ఏర్పాటు చేశారు. సాంఘిక శాస్త్రం (చరిత్ర, భూగోళశాస్త్రం, రాజకీయ శాస్త్రం, సామాజిక శాస్త్రం, మనస్తత్వశాస్త్రంతో సహా)కు ఐఐటీ గాంధీనగర్ విజిటింగ్ ప్రొఫెసర్‌గా ఉన్న మిచెల్ దానినో అధ్యక్షతన మరొక 19 మంది సభ్యులతో కలిపి జాతీయ స్థాయి కమిటీకి కొనసాగింపుగా కరిక్యులర్ ఏరియా గ్రూప్ (సీఎజీ) ఏర్పడింది. ఈ తరగతులకు సంబంధించిన పాఠ్యాంశాలు, పాఠ్యపుస్తకాలు, అభ్యాస మెటీరియల్ ఖరారు చేయడానికి జులైలో సిలబస్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కమిటీ (ఎన్ఎస్‌టీసీ) నోటిఫై చేసిందని ఎన్సీఈఆర్టీ ఒక నోటిఫికేషన్‌లో తెలిపింది. ఎన్ఎస్‌టీసీ వివిధ సబ్జెక్ట్ డొమైన్‌లలో కనీసం 11 సీఏజీలను ఏర్పాటు చేయాలని భావించింది. ఇప్పటివరకు, ఇది వినూత్న బోధన, బోధనా అభ్యాస మెటీరియల్, ఐకెఎస్, సామాజిక శాస్త్రాల కోసం సీఏజీలను ఏర్పాటు చేసింది. "ఈ బృందం 3–5 గ్రేడ్‌లతో కొనసాగింపు, సబ్జెక్టుల మధ్య అంతర్ క్రమశిక్షణ, సాంఘిక శాస్త్రంలో క్రాస్–కటింగ్ థీమ్‌ల ఏకీకరణను నిర్ధారించడానికి ప్రిపరేటరీ స్టేజ్ సీఏజీ, అలాగే ఇతర సీఏజీలతో కూడా సమన్వయం చేసుకుంటుంది" అని ఎన్సీఈఆర్టీ నోటిఫికేషన్ పేర్కొంది. కమిటీలోని ఇతర సభ్యులలో భారత ప్రధాని ఆర్థిక సలహా మండలి సభ్యుడు సంజీవ్ సన్యాల్, అసోంలోని కోక్రాఝర్ ప్రభుత్వ కళాశాల చరిత్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ బనబీన బ్రహ్మ, చెన్నైలోని సెంటర్ ఫర్ పాలసీ స్టడీస్ చైర్మన్ ఎండి శ్రీనివాస్ ఉన్నారు. జేఎన్‌యూ సెంటర్ ఆఫ్ పర్షియన్ సెంట్రల్ ఏషియన్ స్టడీస్ ప్రొఫెసర్ మజర్ ఆసిఫ్, జెఎన్ యు సెంటర్ ఫర్ హిస్టారికల్ స్టడీస్ ఛైర్‌పర్సన్, ప్రొఫెసర్ హీరామన్ తివారీ, కాశ్మీర్ విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేట్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జావైద్ ఇక్బాల్ భట్, మారిటైమ్ హిస్టరీ సొసైటీ మాజీ డైరెక్టర్ కమోడోర్ ఒడక్కల్ జాన్సన్ (రిటైర్డ్) తదితరులు ఉన్నారు. "ఎన్ఎస్‌టీసీ, ఎన్సీఈఆర్టీకి ఉపాధ్యాయుల కోసం హ్యాండ్‌బుక్‌లను సమర్పించడానికి టైమ్‌లైన్ 2024 ఫిబ్రవరి 25" అని నోటిఫికేషన్ పేర్కొంది. ఎన్సీఈఆర్టీ ఇప్పటికే పాఠశాల విద్య కోసం నేషనల్ కరికులం ఫ్రేమ్‌వర్క్ (ఎన్సీఎఫ్)ని విడుదల చేసింది. దీని ఆధారంగా ఎన్ఎస్‌టీసీ ఇప్పుడు పాఠ్యపుస్తక కంటెంట్‌ను ఖరారు చేస్తుంది. ఎన్సీఈఆర్టీ జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020కనుగుణంగా పాఠశాల పాఠ్యాంశాలను సవరిస్తోంది.



కాంగ్రెస్‌కు ఓటేస్తే దరిద్రాన్ని నెత్తిన పెట్టుకున్నట్లే..

రుద్రంగి రోడ్ షోలో మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-రుద్రంగి

కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే పోయిన దరిద్రాన్ని మళ్లీ నెత్తిన పెట్టుకున్నట్టేనని మంత్రి కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహరావుకు మద్దతుగా రుద్రంగిలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో మూడోసారి అధికారంలోకి రాగానే కల్యాణలక్ష్మి మాదిరిగానే రాష్ట్రంలో ఉన్న 13.5 లక్షల మంది ఆడబిడ్డలకు సౌభాగ్యలక్ష్మి పథకం కింద 18 ఏండ్లు నిండిన అర్హులైన వారందరికీ నెలకు రూ.3 వేల చొప్పున పెన్షన్ ఇస్తామని తెలిపారు. దేశం, రాష్ట్రంలో 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధికి ఏమీ చేయలేదని విమర్శించారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. చల్మెడ లక్ష్మీనరసింహరావు మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే రుద్రంగిలో ప్రభుత్వ ఆస్పత్రి, డిగ్రీ కాలేజీని మంత్రి కేటీఆర్ సహాయంతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్‌కుమార్, మాజీ జడ్పీ చైర్మెన్ తుల ఉమ, ఎంపీపీ స్వరూప మహేష్, జడ్పీటీసీ గట్ల మినయ్య ఎంపీటీసీ మంచే లావణ్య రాజేశం, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో ఎన్నికల ప్రచారం సందర్భంగా హోటల్లో పూరీలు చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్

- నవతెలంగాణ- మధిర

పోరు గడ్డ పాలేరు..

ప్రగతి జాడ ఎర్రజెండా..



పాలేరు ప్రగతి జాడలు చూసింది కమ్యూనిస్టుల పాలనలోనే.. చట్టసభల్లో ప్రజల తరపున గొంతు విప్పింది కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు, ఎంపీలే.. తలాపున పాలేరు.. తడి ఆరిన గొంతులు.. నెర్రలు వారిన చెరువులు.. నోళ్లు తెరిచిన పంటచేలు.. 1962 నుంచి అనేక ఏండ్లపాటు పాలేరు నియోజకవర్గం వివిధ పార్టీల ఏలుబడిలో ఉంది. కానీ ఎర్రజెండా నీడలోనే ప్రగతి జాడలు చవి చూసింది. రైతుకూలీల పక్షాన చట్టసభల్లో గళం విప్పిన ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేలు అతికొద్దిమంది ఉంటే వారిలో కమ్యూనిస్టుల గొంతే బిగ్గరగా వినిపించింది.

- పాలేరు క'న్నీటి' కష్టాలపై చట్టసభల్లో కమ్యూనిస్టుల గళం
- భూపతిరాజు మొదలు బాజీ హన్మంతు వరకు..
- వెంకట వీరయ్య నుంచి ఎంపీగా తమ్మినేని వరకు..
- పాలేరు అభివృద్ధితో కమ్యూనిస్టుల విడదీయలేని బంధం

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే హాట్ సీటుగా ప్రాచుర్యంలోకి వచ్చిన పాలేరు నియోజకవర్గం 2009 సంవత్సరానికి పూర్వం ఎస్సీ రిజర్వుడ్ స్థానం. అప్పట్లో కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం, ముదిగొండ మండలాలతో కూడిన ఈ నియోజకవర్గం.. ఇప్పుడు ముదిగొండ మధిర సెగ్మెంట్లోకి పోగా.. ఒకప్పుడు ఖమ్మం అసెంబ్లీలో భాగంగా ఉన్న ఖమ్మం రూరల్ మండలం ఇప్పుడు పాలేరులోకి చేరింది. 1962 నుంచి ఇప్పటి వరకు నియోజకవర్గంలో 15సార్లు ఎన్నికలు జరగ్గా, మూడుసార్లు కమ్యూనిస్టు పార్టీలు విజయం సాధించాయి. దీనిలో రెండుసార్లు సీపీఐ(ఎం) గెలుపొందింది. నియోజకవర్గం నుంచి ఎక్కువసార్లు కాంగ్రెస్ గెలుపొందగా, 2016 ఉప ఎన్నికలో మాత్రమే బీఆర్ఎస్ గెలిచింది. ఇదీ ఈ నియోజకవర్గ రాజకీయ స్వరూపం.

కమ్యూనిస్టుల 12 ఏండ్ల పాలనలోనే..



1983లో సీపీఐ(ఎం) బలపరిచిన సీపీఐ అభ్యర్థి భీమపాక భూపతిరావు, 1985లో సీపీఐ(ఎం) నుంచి బాజీ హన్మంతు, 1994లో సీపీఐ(ఎం) ఎమ్మెల్యేగా సంద్ర వెంకటవీరయ్య హయాంలోనే నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనించింది. 1996లో తమ్మినేని వీరభద్రం ఎంపీగా ఉన్న సమయంలోనే ప్రజా సమస్యలపై పాలేరు గొంతు చట్టసభల్లో వినిపించింది.

క'న్నీటి' కష్టాలు తీర్చిన కమ్యూనిస్టులు..

కృష్ణానది ఎడమ కాలువ నీటిని నిల్వ చేసేందుకు నెలకొల్పిన పాలేరు రిజర్వాయర్ నియోజకవర్గంలోని కూసుమంచి మండలంలోనే ఉంది. కానీ చుట్టుపక్కల ప్రాంతాలు అనేక ఏండ్లపాటు క'న్నీటి' కష్టాలను చవిచూశాయి. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత పాలేరు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధన కోసం 2003–04లో 2,668 కి.మీటర్ల పాద యాత్ర నిర్వహించారు. తద్వారా కృష్ణా నది నీటితోనే కాకుండా గోదావరి జలాలను కూడా రప్పించి బీడు భూములకు నీరందించాలనే ప్రయత్నం సాగించారు. ఫలితంగానే నేడు పేరు మార్చుకొని సీతారామ ఎత్తిపోతల పథకంతో ఎన్నెస్పీ స్థిరీకరణకు బీజం పడింది. పాలేరు పాత కాల్వకు 12వ కి.మీటర్ దగ్గర సాగర్ ప్రధాన కాల్వ నుంచి పైపులైన్ వేయడం ద్వారా పాత కాల్వ చివరి భూములకు నీరందించొచ్చని సీపీఐ(ఎం) అనేక పోరాటాలు చేసింది. అసెంబ్లీలోనూ గళం వినిపించింది. అనేక లిఫ్టులు, చెక్‌డ్యాంలు కమ్యూనిస్టుల పాలన సమయంలోనే నిర్మాణమయ్యాయి.

ప్రజల పక్షాన పోరాటాలు

కమ్యూనిస్టులు చట్టసభల్లో లేనప్పటికీ ప్రజా పోరాటాల్లో నిరంతరం ముందున్నారు. నియోజకవర్గంలోని గ్రీన్‌ఫీల్డ్ హైవే, కొరవి- కోదాడ జాతీయ రహదారి, డోర్నకల్ - మిర్యాలగూడ, డోర్నకల్- సూర్యాపేట మీదుగా వెళ్లే రైల్వేలైన్ల అలైన్‌మెంట్ మార్పించడంలో కమ్యూనిస్టుల పోరాటం ఎడతెగనిది. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే భూ నిర్వాసితులకు అంతో ఇంతో మేలు జరిగింది. భూములు, ఆస్తుల నష్టం తక్కువగా ఉండేలా అలైన్‌మెంట్ మార్పించడంలో కమ్యూనిస్టుల పోరాటాలు కీలకంగా మారాయి. అలాంటి కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉంటే ఇంకా ఎంతో మేలు జరుగుతుందనే విశ్వాసం ప్రజల్లో ఉంది.



గ్రీన్‌ఫీల్డ్ హైవే నిరసనలో నేతలు (ఫైల్)

రైతుకూలీలకు బాసటగా..

కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉన్న కాలంతోపాటు లేని సమయంలోనూ రైతు, కూలీల కోసం పోరాటాలు సాగాయి. ప్రజావాణి వినిపించారు. కూసుమంచి మండలంలో పదివేల ఎకరాలు, నేలకొండపల్లిలో 15వేల ఎకరాలకు సాగు నీరందక చెరకు, వరి పంటలు ఎండిపోతున్న సమయంలో కమ్యూనిస్టులు రైతుల పక్షాన పోరాడారు. నీరందక పంటలు ఎండిపోవడంతో అటు రైతులు ఎకరానికి రూ.20వేల నుంచి రూ.లక్ష వరకు నష్టపోగా.. ఇటు కూలీలు రోజుకు రూ.300 నుంచి రూ.500 కూలి నష్టపోయిన విషయాన్ని చట్టసభల దృష్టికి తీసుకొచ్చారు. సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ప్రభుత్వరంగంలో ఉన్న రాజేశ్వరపురం చక్కెర కర్మాగారాన్ని ప్రయివేటు వ్యక్తుల చేతుల్లోకి పోకుండా విశ్వప్రయత్నం చేశారు. ఇలా రైతు, కూలీల తరపున ఎన్నో పోరాటాలు చేయడమే కాకుండా చట్టసభల్లో ఎర్రజెండాలు గళం వినిపించాయి.





ఎన్నికల ప్రచారంలో సీపీఐ(ఎం) అభ్యర్థులు జూలకంటి రంగారెడ్డి, కొండమడుగు నర్సింహా, దోనూరు నర్సిరెడ్డి

ప్రజల గొంతుకలను అసెంబ్లీకి పంపండి

ధన బలం.. ప్రజాబలం మధ్యనే పోటీ • మిర్యాలగూడలో జూలకంటి ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- మిర్యాలగూడ/ చిట్యాల/ భువనగిరి/ చౌటుప్పల్ రూరల్/ మంచాల

ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజల గొంతుకలను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని సీపీఐ(ఎం) మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో లేని అధికార పార్టీ ఎమ్మెల్యే వల్ల నియోజకవర్గంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. తాను మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివద్ధి పనులే కనిపిస్తున్నాయి తప్ప కొత్తగా ఏమీ లేదనేది ప్రజలు గుర్తించాలన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు దందాలు చేసి మిర్యాలగూడను దోచుకోవడానికే ఓట్ల కోసం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గెలవడానికి ప్రయత్నిస్తున్న విషయాన్ని ప్రజలందరూ గుర్తించాలని కోరారు. పార్టీలకతీతంగా చట్టసభల్లో ప్రజా గొంతుక వినిపించే అందరివానిగా ప్రజలు తనను గెలిపించి అసెంబ్లీకి పంపాలన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో భువనగిరి 'కొండమడుగు' ప్రచారంలో పైళ్ల ఆశయ్య

భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని. సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పైళ్ల ఆశయ్య అన్నారు. భువనగిరి పట్టణ కేంద్రంలో అభ్యర్థి కొండమడుగు నర్సింహతో కలిసి ఆశయ్య ప్రచారంలో పాల్గొన్నారు. భువనగిరి మున్సిపాలిటీ ఏర్పడి ఏండ్లు గడుస్తున్నా అభివృద్ధి జరగలేదన్నారు.

కమ్యూనిస్టులు లేని అసెంబ్లీ.. పూజారి లేని దేవాలయం.. మునుగోడులో ఎండి. జహంగీర్

కమ్యూనిస్టులు లేని అసెంబ్లీ, పూజారి లేని దేవాలయం రెండూ ఒక్కటేననిసీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరు నర్సిరెడ్డి ఎన్నికల ప్రచారం చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ.. మునుగోడు ఉప ఎన్నికల్లో సీపీఐ, సీపీఐ(ఎం)ను నమ్మించి ఓట్లు వేయించుకున్న బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి దోనూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో కందాల రంగారెడ్డి, జక్కిడి ప్రతాపరెడ్డి, దేప జనార్ధన్ రెడ్డి వారసత్వాన్ని పునికిపుచ్చుకొని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక ప్రజా ఉద్యమాలు చేశానని తెలిపారు.

పార్టీలు మారే అభ్యర్థులకు ఓట్లు వేయకండి.. : చిట్యాల పరిధిలో సీపీఐ(ఎం) సభలో చెరుపల్లి

పార్టీలు మారే అభ్యర్థులకు ఓటు వేసే కంటే నిజాయితీగా పనిచేసే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించడం ద్వారా చట్టసభల్లో ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడానికి దోహద పడుతుందని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. నకిరేకల్ సీపీఐ(ఎం) అభ్యర్థి బొజ్జ చిన్న వెంకులు చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపురంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. పేదల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) చట్టసభల్లో ప్రజల పక్షాన తమ వాణిని వినిపించాలనే ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నామని తెలిపారు.





కమ్యూనిస్టులతోనే ప్రజాసమస్యల పరిష్కారం

మంచాలలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ

"ప్రజా సమస్యల పరిష్కారం కమ్యూనిస్టులతోనే సాధ్యం.. ఓటర్లు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి సీపీఐ(ఎం) అభ్యర్థి పగడాల యాదయ్యను అసెంబ్లీకి పంపాలి.." అని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్‌వెస్లీ అన్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలంలో పగడాల యాదయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గతంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే ఉన్నప్పుడే ఇబ్రహీంపట్నం అభివృద్ధి చెందిందని జాన్‌వెస్లీ చెప్పారు. భవిష్యత్‌లో కూడా నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలన్నా సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థుల మాయమాటలను నమ్మి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు.

హైదరాబాద్ నగరంలో ప్రత్యేక తనిఖీలు

ఇప్పటి వరకు 49,50,20,372 నగదు సీజ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల ప్రక్రియ మొదలైనప్పటి నుంచి అటు పోలీసులు, ఇటు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. బుధవారం ఒక్కరోజే హైదరాబాద్ నగరంలో రూ.1,15,000 సీజ్ చేశారు. ఇప్పటి వరకు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు 3,58,47,450 నగదును సీజ్ చేయగా, పోలీసుల ద్వారా రూ.3,67,183 సీజ్ చేశారు. మొత్తం కలిసి ఇప్పటివరకు 49,50,20,372 నగదును సీజ్ చేశారు. బుధవారం ఒక్కరోజే 16 ఎఫ్.ఐ.ఆర్‌లు నమోదు కాగా, ఇప్పటి వరకు 727 కేసులు నమోదు చేశారు. 3064 బైండోవర్ చేశారు.

2262 నాన్ బెయిలబుల్ వారెంట్లు నమోదు చేశారు. 6,020 వాల్ రైటింగ్‌లు, 86,929 పోస్టర్లు, 30112 బ్యానర్ తొలిగించారు. 53 అనుమతి లేకుండా సమావేశాలు నిర్వహించడంతో కేసులు నమోదు చేశారు. మద్యం 184 లీటర్స్ సీజ్ చేశారు.

పైకి జైజై.. లోపల నైనై..


30 దాకా క్యాడర్‌ను కాపాడుకోవడమే వారికి పెద్ద తలనొప్పి

- గల్లీ లీడర్ల రాజకీయం
- రోజుకో పార్టీ మార్పుతో అభ్యర్థుల్లో ఆందోళన

నవతెలంగాణ-సిటీబ్యూరో

సొంత పార్టీ నాయకులు, కార్యకర్తలే ఎమ్మెల్యే అభ్యర్థులకు చుక్కలు చూపిస్తున్నారు. ప్రత్యర్థి పార్టీ నాయకులతో టచ్‌లో ఉంటూ ఎప్పుడు జంప్ అంటారో చెప్పలేని పరిస్థితి ఉంది. అభ్యర్థుల ఎదుట పైకి జై కొడుతూనే సమయం చూసి 'రాజకీయం' చేస్తున్నారు. గల్లీ లీడర్ల నుంచి జిల్లా స్థాయి వరకు ప్రధాన పార్టీల్లో చేరికలు సాగుతున్నాయి. దీంతో అలాంటి నాయకులను ఎమ్మెల్యే అభ్యర్థులు తమ వెంటే ప్రచారంలో అట్టిపెట్టుకుని తిరుగుతున్నారు. స్థానికంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు, కౌన్సిలర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మెన్లు, కార్పొరేషన్ మేయర్లు ఇలా పార్టీకి బలంగా ఉన్న నాయకత్వాన్ని వదులుకోలేక ఆపసోపాలు పడుతున్నారు.

కుల సంఘాలు, ఆయా ప్రాంతాల్లో పట్టున్న నాయకులు జారిపోతే ఇబ్బంది పడాల్సి వస్తుందని ఎప్పటికప్పుడూ నిఘా పెడుతున్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే పోలింగ్ వరకు నాయకులు జారిపోకుండా చూసుకోవడమే అభ్యర్థులకు పెద్ద సవాల్‌గా మారింది. ప్రతి రోజూ ఏ నాయకుడు ఏ పార్టీ వైపు చూస్తున్నాడు.. ఎక్కడ అసంతృప్తి ఉందనేది ఆరా తీస్తున్నారు.



గోడ దూకేస్తున్నారు

ఎమ్మెల్యేలు, అభ్యర్థులు పార్టీలో తాము కోరిన పనులు చేయకపోవడం, ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రధాన పార్టీల్లో ఉన్న క్యాడర్ అదును చూసి గోడ దూకేస్తున్నారు. ఎన్నికల గాలి, ప్రలోభాలకు గురవుతూ తమకు నచ్చిన పార్టీలోకి వెళ్లిపోతున్నారు. వారిని నిలువరించేందుకు అభ్యర్థులు రాయబారాలు, మంతనాలు సాగిస్తున్నారు. బుజ్జగింపులతో చల్లబడితే సరే.. లేదంటే చివరికి తగిన విధంగా చూసుకుంటామని హామీలు ఇస్తున్నారు. పార్టీ మారే వారి సంఖ్య పెరిగితే రాజకీయంగా బలహీన పడతామేమోనని ఎమ్మెల్యే అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలనే కోణంలోనూ కొందరు నాయకులు బెట్టు చేస్తున్నారని తెలిసింది.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అన్ని పార్టీల్లోనూ ద్వితీయ శ్రేణి నాయకులకే డిమాండ్ ఉంది. మరో 14 రోజుల వరకు ఇలాంటి కింది స్థాయి నాయకత్వాన్ని కాపాడుకుంటేనే గట్టెక్కుతామని ఎమ్మెల్యే అభ్యర్థులు భావిస్తున్నారు.

పంచ్ తంత్రం!



ఇంటింటికో సీస ఇంటికో పదివేలు
ఇచ్చిరా వలెనోయి నచ్చజెప్పి
పడతులందరికినీ పట్టు చీరల బాక్సు
గుట్టుగా ఇవ్వాలి గుర్తు చూపి
వెండిదేవునిబిళ్ళ దండిప్రేమనటించి
ఎవరున్ లేనప్పుడివ్వవలెను
బలహీనతలుగాంచి బలపరిచివాటిని
పోలింగుకదదాక మేలెయనుము

అంటు పార్టీలు నేర్పేను పాఠములను
కార్యకర్తలనుసిగొల్పి కదనమునకు
పార్టీ ఏదైనా పరమార్థపదములివియె
గెలుచుటేగాని జనమునుతలచరింక

- ఏనుగు నరసింహారెడ్డి

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.